


గురువారం
02-10-2025
సంపుటి : 22 సంచిక : 12
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## 15 నెలల్లో 4,71,574 మందికి
# ఉద్యోగాలిచ్చాం



### ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం

- ప్రతి నెలా ఓ గ్రామంలో పెన్షన్ల పంపిణీతో పర్యవేక్షణ
- సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం
- దత్తి గ్రామంలో పెన్షన్లు పంపిణీ సభలో సిఎం చంద్రబాబు


*మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానన్నారు. అందులో భాగంగా ఈ రోజు దత్తి గ్రామానికి వచ్చానన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామన్నారు.*

**విజయనగరం, (నినాదం):** ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని, ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని ఎపి సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామన్నారు. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టలేదు అనీ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం అని, అన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. ఆడబిడ్డలు కష్టపడకూడదని ?ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఈనాడు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చునని, పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు అని చెప్పారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వం అని చెప్పారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారని, పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టలేదు గానీ.. ఆడబిడ్డలు మాత్రం తిరిగి చెల్లిస్తున్నారు అని చంద్రబాబు వివరించారు. ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు ఆదాయం పెరగాలి అని చెప్పారు. ఒకప్పుడు రైతును పట్టించుకునే పరిస్థితి లేదు అని అన్నారు. ఆహారపు అలవాట్లు మారాలన్నారు. విజయ నగరం జిల్లా పేదరికంలో ఉందని, తగినంత సాగునీరు లేదు? కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే రైతు భరోసా తో ఒక్కో రైతుకు రూ.6 వేలు వేశామన్నారు. ఇంకా రూ.14 వేలు వేస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించాం అని చెప్పారు. యువతకు అండగా ఉంటానన్నారు. ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, తద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని సిఎం చంద్రబాబు వివరించారు.



## అక్టోబర్‌లో చంద్రబాబు
# విదేశీ పర్యటన

### విదేశీ పర్యటన షెడ్యూల్ ఖరారు
### పెట్టుబడులు లక్ష్యంగా పర్యటన



**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనకు ముహూర్తం ఖరారు అయింది. అక్టోబర్ 22 నుంచి 24వ తేదీ వరకు దుబాయ్, అబుదాబి, యూఏఈలలో సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా పార్టనర్ షిప్ సమ్మిట్ -2025 జరగనుంది. ఈ సమ్మిట్‌కు విదేశీ పెట్టుబడుదారులను ఆహ్వానించేందుకు ఆయా దేశాల్లో సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. రియల్ ఎస్టేట్స్, భవన నిర్మాణం, ➤2వ పేజిలో..

## 3న ఎపి కేబినేట్ భేటీ
### మోడీ పర్యటన, అమరావతిపైచర్చ



**అమరావతి (నినాదం):** ఏపీ కేబినెట్ అక్టోబర్ 3వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల కు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమవ్వ నుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఏపీ పర్యటన, జీఎస్టీ సహా పలు కీలక అంశాలపై మంత్రి వర్గం చర్చించ నుంది. ➤2వ పేజిలో..

## యూపిలో ఘోర
# రోడ్డు ప్రమాదం


### చితాభస్మం కలిపేందుకు వెళుతున్న వారు దుర్మరణం



2

## బంగాళాఖాతంలో
# అల్పపీడనం

### ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన



2

# ఆర్‌బిఐ ద్రవ్యపరపతి విధానం ప్రకటన



- గతానికి బిన్నంగా యధాతథంగా రెపోరేటు
- జిఎస్టీ సవరణలతో ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు
- ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా వెల్లడి

**ముంబయి:** ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ప్రకటించింది. రెపోరేట్‌ను మరోసారి యథాతథంగా ఉంచింది. విశ్లేషకుల అంచనాలకు భిన్నం గా వరుసగా రెండోసారి రెపోరేట్‌ను 5.5 శాతం వద్దే కొనసాగించింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేట్ 1శాతం తగ్గింది. ట్రంప్ టారిఫ్ ప్రకటనలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టులో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. కాగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల ఆధారిత సూచీ ఆధారిత ద్రవ్యో ల్బణం 4 శాతం లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉండవచ్చని ఎస్‌బీఐ నివేదిక అంచనా వేసింది. జీఎస్టీ హేతుబద్దీకరణ తో అక్టోబర్‌లో అది మరింత తక్కువ ఉండే అవకాశముందని తెలిపింది. దాంతో కీలక వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించేందుకు హేతుబద్ధత ➤2వ పేజిలో..

## నేషన్ ఫస్ట్ ఆర్‌ఎస్‌ఎస్
# నినాదం

- దేశ సేవలో ఎప్పుడూ ముందే
- ఆర్‌ఎస్‌ఎస్ ఒక సంస్థ కాదు... ఒక నిర్మాణాత్మక శక్తి
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, (నినాదం):** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబా టుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతో పాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. 2వ పేజిలో..

## మానవత్వం చాటుకున్న...
# మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి, (నినాదం):** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అపత్కాలంలో గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తికి సకాలంలో వైద్యం అందేలా చొరవ తీసుకుని నిండు ప్రాణాన్ని కాపాడారు. బుధవారం రాత్రి సుమారు 9 గంటలకు మంత్రి శ్రీధర్ బాబు మంథనిలో అధికారిక కార్యకలాపాలు ముగించుకుని కరీంనగర్‌కు తిరుగు పయనమయ్యారు. మార్గమధ్యలో పెద్దపల్లి శివారుల్లో ఓ ద్విచక్రవాహనదారుడు తీవ్ర రోడ్డు ప్రమాదానికి గురై, గాయా లతో పడి ఉండడాన్ని గమనించి వెంటనే స్పందించారు. వాహనాన్ని సమకూర్చి గాయ పడిన వ్యక్తిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి, క్షతగాత్రుడికి సకాలంలో అత్యవసర వైద్యం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

## బిసి హక్కుల కోసం బిఆర్‌ఎస్
# ఉద్యమించాలి

### వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా
### స్థానిక ఎన్నికలపై గందరగోళం తొగించాలి: కవిత



**హైదరాబాద్, (నినాదం):** బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ➤ మిగతా 2వ పేజిలో..

## నేడు మద్యం, మాంసం
# దుకాణాల బంద్

### ఒకరోజు ముందే మద్యం దుకాణాల ముందు క్యూ



2

## గాజాపై కొనసాగిన
# ఇజ్రాయిల్ దాడులు

### తాజాగా 30మంది పాలస్తీనియన్ల దుర్మరణం

2

# ఆర్‌బిఐ ద్రవ్యపరపతి విధానం ప్రకటన

ఉందని పేర్కొన్న సంగతి తెలిసిందే. కానీ అంచనాలకు భిన్నంగా ఈసారి రేట్‌ను యథాతథంగా కొనసాగించింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ, ఇతర సంస్కరణలు దేశ ఆర్థికవృద్ధిపై అమెరికా సుంకాల ప్రభావాన్ని కొంతమేర భర్తీ చేస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలో సుంకాలకు సంబంధించిన పరిణామాలు తగ్గే అవకాశం ఉందన్నారు. 2026 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాలను 6.5 నుంచి 6.8 శాతానికి ఆర్బీఐ సవరించిందన్నారు. దీంతో అనుకూల పరిస్థితులు, తక్కువ ద్రవ్యోల్బణం, ద్రవ్య సడలింపుల ద్వారా ఆర్థిక వృద్ధి అంచనా స్థిరంగా ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో దేశీయ ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం ప్రకటించిన వృద్ధిని ప్రేరేపించే విధాన సంస్కరణలు అమెరికా సుం కాల ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవడానికి సహకరిస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్, సేవల ఎగుమతి బలంగా ఉందన్నారు. దేశం లోని 700.2 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు నిల్వలు 11 నెలల దిగుమతులను సరిచేయడానికి సరిపోతాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బలమైన చెల్లింపులు అవసరమన్నారు.

ద్రవ్యోల్బణం గురించి మాట్లాడుతూ.. భారత ఆర్థికవ్యవస్థ అధిక వృద్ధిని నమోదు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రూపాయి ఆధారిత లావాదేవీలను పెంచే లక్ష్యంతో నేపాల్, భూటాన్, శ్రీలంకలోని ప్రవాసులకు భారత రూపాయిలలో రుణాలు ఇవ్వడానికి బ్యాంకులను అనుమతించాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి భారతదేశ ప్రధాన వాణిజ్య భాగస్వాముల కరెన్సీలకు పారదర్శక సూచన రేటును ఏర్పాటు చేయాలని సూచించింది..అదనంగా, కార్పొరేట్ బాండ్లు, వాణిజ్య పత్రాలలో పెట్టుబడులను అనుమతించడం, ప్రాంతీయ వాణిజ్యం లో రూపాయి ఏకీకరణను ప్రోత్సహించడం ద్వారా స్పెషల్ రూపీ వోస్ట్రో ఖాతా బ్యాలెన్స్‌ల వినియోగాన్ని విస్తరించాలని సూచించింది.

# నేషన్ ఫస్ట్ ఆర్‌ఎస్‌ఎస్ నినాదం

అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపా టు స్వాతంత్య్ర పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్య్రం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపు కొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలి పారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అస త్యంపై సత్యం, అన్యాయం పై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు.

అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్య్ర దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

# యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

**లక్నో:**పండుగ వేళ విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ఉత్తరప్రదేశ్ ముజఫర్ నగర్‌లో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మృతులను హర్యానాకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడగా హాస్పిటల్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం మేరకు.. ముజఫర్‌నగర్‌లోని టిటావి ప్రాంతంలోని పానిపట్-ఖాతిమా రహదారిపై ఉన్న ధాబా వద్ద ఆగి ఉన్న ట్రక్కును కారు ఢీకొట్టింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ఈ ప్రమాదంలో మరణించారు. ఆ కుటుంబం కర్నాల్ నుంచి హరిద్వార్‌కు వెళుతోంది. చితాభస్మ నిమజ్జనం కోసం హరిద్వార్‌కు వెళుతున్న హర్యానా కర్నాల్ జిల్లాలోని ఫరీద్‌పూర్‌కు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ముజఫర్‌నగర్‌లోని పానిపట్-ఖాతిమా హైవేలోని బాగ్రా బైపాస్‌లోని ధాబా వద్ద ఆపి ఉంచిన ట్రక్కును కారు వెనుకకు ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబ పెద్ద ఇటీవల మరణించడంతో.. అతని కొడుకుతో పాటు ఇతర కుటుంబీకులు చితాభస్మాన్ని హరిద్వార్‌లోని గంగానదిలో నిమజ్జనం చేసేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో కారు ప్రమాదానికి గురైంది. గాయాలతో ఓ వ్యక్తి ప్రమాదం నుంచి బయటపడగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## కెసిఆర్ పాలనపై నోరుపారేసుకునే వారికి జాతీయ నేరగణాంక నివేదిక చెంపపెట్టు

### ఎక్స్ వేదికగా హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్ :కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి జాతీయ నేర గణాంక విభాగం నివేదిక చెంపపెట్టు సమాధాన మని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14వ స్థానానికి పరిమితమైందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు ఉస్థాయిలో 95.84 శాతం తగ్గాయని చెప్పారు. రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితమని చెప్పారు. కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమేనని విమర్శించారు. '2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం. 2023లో దేశవ్యాప్తంగా 10,786 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో తెలంగాణ వాటా కేవలం 0.51 శాతం. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు స్థాయిలో 95.84 శాతం తగ్గుదల. ఇవి మాటలు కాదు, కేసీఆర్ తిరగరాసిన రికార్డులు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవాలు అన్నారు. రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, వారు చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం అన్నారు. స్వరాష్ట్రంలో ఒక్కో పథకంతో వ్యవసాయరంగానికి జీవం పోశారు. సాగును బాగు చేశారు. రుణమాఫీతో రైతన్నకు ధీమా దొరికింది. రైతు బంధు బంధువు అయ్యింది. రైతు బీమా కొండంత భరోసా ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెలుగులు నింపింది. పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం అందింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి గోస తీరింది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగింది. భూగర్భ జలాలు ఉబికి బీడు భూములను పంట పొలాలుగా మార్చింది. ఉమ్మడి పాలనలో నిత్య దుర్భిక్షం, సాగు విధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం..తెలంగాణ. స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామ లమై.. కేసీఆర్ పాలనలో విరాజిల్లింది తెలంగాణ. తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆర్. ఆత్మహత్యల తెలంగాణను, అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి ఇది చెంపపెట్టు సమాధానం. కేసీఆర్ కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్ కు ఉన్నది కేవలం ఓటు బంధం.' అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.




# బంగాళాఖాతంలో అల్పపీడనం

**విశాఖపట్టణం, (నినాదం):** ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వరుణుడు ఏమాత్రం వదిలిపెట్టడం లేదు. మొన్నటి వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గక ముందే.. మరో అల్పపీడనం కదలికలు ప్రారంభించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశముందని, వచ్చే నాలుగు రోజులపాటు రెండు రాష్ట్రాల్లోనూ వర్షాలు తప్పవని వాతావరణ శాఖ హెచ్చరించింది. గత కొన్ని నెలలుగా ఏపీ, తెలంగాణలో వర్షాలే ప్రధాన సమస్యగా మారాయి. కాలం మారినా వానలు మాత్రం ఆగడం లేదు. కొన్నిచోట్ల కుండపోతగా కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలోని వాయుగుండం కారణంగా రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. విపత్తుల నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుం డంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్ని పోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

## రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి

తిరుమల : శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందానామస్మరణతో వీధులు మార్మోగాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు.బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి.అనాదికాలం నుండి రాజులకు రథసంచారం ప్రసిద్ధం. యుద్ధాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధ దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్ర సిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది.తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైంది. 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే ' అన్న



ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పన తో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. భక్తులు రథాన్ని లాగుతారు, కానీ, అన్నమయ్య సకలజీవులలో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తనరథాన్ని తానే లాగుతున్నాడని అనడం సముచితం.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## నేడు మద్యం, మాంసం దుకాణాల బంద్

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. పండగ నిర్వహించుకునేందుకు నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగగాంధీ జయంతి రోజే వచ్చింది. గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేస్తుంది. దీంతో పండగ వేళ మద్యం ప్రియులకు షాక్ తగిలినట్లు అయ్యింది. అయితే ఈ సమస్యకు ముందే మేల్కొన్న జనం బుధవారమే మద్యం షాపుల ముందు బారులు తీరారు. 2న హైదరాబాద్ నగరవ్యా ప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ కావడంతో.. సిటీలోని వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. నగరంలో ఎక్కడ చూసినా మాంసం, మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసి పోయాయి. గాంధీ జయంతి ఎఫెక్ట్‌తో.. మంగళవారం ఒక్కరోజే రూ.270 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచారం. బుధవారం రూ.300 కోట్ల సేల్స్ పెరగవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మద్యం వ్యాపారులు భారీ స్టాక్‌తో సేల్స్‌కు రెడీ అయ్యారు. దీంతో వైన్ షాపులు, లిక్కర్ మార్టుల వద్ద మందుబాబుల కోలాహలం నెలకొంది. ఈ నేపథ్యంలో మద్యం దుకాణాల ముందు క్యూలైన్లలో మందు బాబులు హల్ చల్ చేస్తున్నారు.

## అక్టోబర్‌లో చంద్రబాబు విదేశీ పర్యటన

లాజిస్టిక్స్ తదితర రంగాల్లో పెట్టుబడులను సీఎం చంద్రబాబు ఆహ్వానించనున్నారు. అలాగే రవాణా, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్నోవేషన్స్ రంగాల్లో సైతం పెట్టుబడుదారులకు ఆయన స్వాగతం పలకనున్నారు. ఈ విదేశీ పర్యటనకు సీఎం చంద్రబాబు వెంట మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డిలతోపాటు పరిశ్రమలు, పెట్టుబడులు, ఏపీఐఐసీ విభాగాలకు చెంది న పలువురు ఉన్నతాధికారులు వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు చేస్తున్న ఈ విదేశీ పర్యటనకు జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా బుధవారం అనుమ తులు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాజధాని అమరావతితోపాటు.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధి కోసం సర్కార్ కీలకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా సీఎం చంద్రబాబు విదేశాల్లో పర్యటిస్తూ.. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే సింగపూర్, దావోస్‌లో సైతం ఆయన పర్యటించారు. విశాఖపట్నం వేదికగా నవంబర్‌లో జరగనున్న ఈ సమ్మిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను ఇప్పటికే ఆహ్వానించారు. మరోవైపు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణపాటు పలువురు ఉన్నతాధికారులు ప్రస్తుతం దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆ దేశ ప్రభుత్వాధికారులతోపాటు పారిశ్రామికవేత్తలతో ఈ ప్రతినిధి బృందం వరుస భేటీలు నిర్వహిస్తోంది.

## 3న ఎపి కేబినేట్ భేటీ

ఈ నెల 16వ తేదీన ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. అనంతరం జీఎస్టీపై కర్నూలులో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా కార్యక్రమాలకు సంబంధించి మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఏపీలో నిర్వహించ నున్న జీఎస్టీ కార్యక్రమాలకు సంబంధించి కేబినెట్ సమావేశంలో మంత్రులకు దిశానిర్దేశం చేయనున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పలు సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి కేబినెట్ చర్చించనుంది. కొత్త జిల్లాల ఏర్పాటుపై కూడా ఈ సమావేశంలో చర్చిస్తారని సమాచారం. ఇటీవల పలువురు ఎమ్మెల్యేల వ్యాఖ్యలు దుమారం రేపిన నేపథ్యంలో వాటిపై, అలాగే సోషల్ మీడియా ప్రచారంపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేసే అవకాశం ఉందని సమాచారం.

## బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

## గాజాపై కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు

గాజా : గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానవీయ దాడులకు ఇప్పటికే వేలాది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. తాజాగా ఇజ్రాయిల్ చేసిన దాడుల్లో 30 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే? బుధవారం ఉదయం గాజా నగరానికి తూర్పున ఉన్న జీ టౌన్‌లో అల్ ఫలు?? స్కూల్‌పై క్షిపణి దాడికి పాల్పడింది. ఈ స్కూల్లోనే వందలాది మంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారు. ఈ క్షిపణి దాడిలో 34 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. అలాగే గాజా నగరానికి తూర్పున ఉన్న దరాజ్ పరిసరాల్లోని ఒక ఇంటిపై ఇజ్రాయిల్ సైన్యం బాంబు దాడికి పాల్పడంతో ఏడుగురు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, అక్టోబర్ 7 2023న ప్రారంభమైన ఇజ్రాయిల్ దాడుల వల్ల ఇప్పటివరకూ ఎన్నో భవనాలు, పాఠశాలలు బాంబుల దాడికి కూలిపోయాయి.

## నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

**పుష్కరిణిలో చక్రస్నాన తీర్థం – ఏర్పాట్లను పరిశీలించిన ఇవో తదితరులు**

తిరుమల : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన అక్టోబర్ 2వ తేదీ గురువారం జరుగనున్న చక్రస్నానం సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తనిఖీలు నిర్వహించారు. పుష్కరిణి ప్రాంతంలోని నలువైపులా జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, భక్తులు పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలికి వెళ్లేందుకు వీలుగా గేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీసులు సమిష్టిగా సమన్వయం చేసుకుని భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఉదయం 6 గంటల నుండి 9 గంటల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులకు, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తామని తెలిపారు.చక్రస్నానం రోజున రోజంతా పవిత్ర ఘడియలు ఉంటాయని భక్తులు ఎప్పుడైనా పుష్కరిణిలో పవిత్ర స్నానం ఆచరించవచ్చని ఈవో విజ్ఞప్తి చేశారు. పుష్కరిణి ప్రాంతంలో నిర్దేశిరచిన గేట్ల ద్వారా ప్రవేశించాలని, భక్తులు సంయమనం పాటించి టిటిడికి సహకరించాలన్నారు. టిటిడి సూచించిన నిబంధనల మేరకు గ్యాలరీలలోని భక్తులు దశలవారీగా పుష్కరిణిలోకి ప్రవేశించేలని కోరారు. చక్రస్నానం సందర్భంగా 1,000 మంది పోలీసులు, 1300 మంది టిటిడి విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్.డి.ఆర్.ఎఫ్,్గ ÷ర్, తదితర విభాగాల నుండి 140 మందితో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పుష్కరిణిలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పుష్కరిణిలో ఈతగాళ్లను, బోటును అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చక్రస్నానాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ఆలయ పరిసరాల్లో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో టిటిడి సిఈ టి.వి. సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**జమ్మికుంట, అక్టోబర్1 (నినాదం) :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ ఇల్లందకుంట మండలం శాఖ ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులకు ఘన సన్మానం చేసినట్లు వాసవి క్లబ్ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు వంగల ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు గతంలో వాసవి క్లబ్ లో సేవలు అందించిన పూర్వ అధ్యక్షులకు సన్మానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు దొడ్డ వెంకటేశ్వర్లు గుండా కేదార్ గారు ప్రస్తుత డిసి పూర్వ అధ్యక్షులు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాడిశెట్టి రాంబాబు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు అధ్యక్షులు వంగల ప్రవీణ్ కుమార్ కార్యదర్శి గుండా శ్రీనివాస్ ట్రెజరర్ కండెం వేణు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



**సిద్దిపేట (నినాదం):** పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదు అని మ్యానిఫెస్టో చెప్పినట్లుగా ఏదో కూడా అమలు చేయకుండా చాలా పథకాలలో ప్రజలకు మీరే బాకీ పడ్డారు అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ పది సంవత్సరాలు కెసిఆర్ కు అధికారం ఇస్తే తెలంగాణ రాష్ట్రం సంపదను దోచుకు తిన్నారని అందుకే మీకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పి ప్రతిపక్ష హోదాలో కూర్చో బెట్టారు అని అన్నారు. ధనిక రాష్ట్రం అని చెప్పి ప్రజలను మోసం చేసి లక్షల కోట్ల రూపాయలను కెసిఆర్ కుటుంబం మొత్తం దోచుకున్నారూ అని అన్నారు. దోచుకున్న లక్షల కోట్ల సొమ్ము లో వాటాల మంది తేడా వచ్చినందుకు కవిత ప్రశ్నించినం దుకే ఆమెను బయటకు పంపారు అని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేసి చూపిస్తారు అని అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారం టీలు అమలు చేసినాం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నిక లలో రాజకీయ ఉనికి కాపాడుకునేందుకే బి ఆర్ఎస్ నాయ కులు కావాలని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి అని స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు ఏమీ చేసినా గెలవలేరు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పులు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తున్నారు అని అప్పులు కడుతూనే తెలంగాణాను సంక్షేమం వైపు ముందుకు తీసుకెళ్తున్నారు అని అన్నారు. అమరుల త్యాగాలను తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు ప్రత్యేక రాష్ట్రాన్ని అందించిన సోనియా గాంధీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత అప్పుడు సోనియా గాంధీ కుటుం బం కాళ్ళు మొక్కి ఇప్పుడు గాంధీ కుటుంబాన్ని విమర్శిస్తారా అని అన్నారు. స్థానిక సంస్థల కోసం ప్రజల ముందుకు వచ్చి బి ఆర్ఎస్ నాయకులు మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారు అని బి ఆర్ఎస్ నాయ కుల మాటలు నమ్మి ప్రజలు మళ్లీ మోసపో వద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాదరి మధు గయాజుద్దీన్ అర్షద్ హుస్సేన్ బాబా ఫరీద్ బబ్బునజ్జు ఫయాజ్ పాల్గొన్నారు

## జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పకడ్బం ఏర్పాట్లు



**మిర్యాలగూడ అక్టోబర్1 (నినాదం) :** రానున్నజడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పక్కడ్బంది ఏర్పాట్లు చేస్తున్నామన్ని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తెలిపారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టరేట్ ఛాంబర్ లో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి మండలంలో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ అమలు చేసేందుకు మండల వారీగా ఎంసీసీ టీంలను అధికారులతో ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీ టీసీ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే పార్టీలు, అభ్యర్థులపై నిఘా ఉంటుందన్నారు. చెక్ పోస్టుల వద్ద, వాహనాలు తనిఖీ ఫ్లైయింగ్ స్క్వాడ్ నిర్వహిస్తుందని రూ. 50వేలకు మించి తీసుకు వెళితే ఆధా రాలు చూపాలని లేకుంటే స్వాధీనం చేసుకుంటామని ఆయన తెలిపారు. మం డల పరిధి కాకుండా పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇలాం టి రాజకీయ, ఎన్నికల సమావేశాలు నిర్వహించరాదనీ ఆయన తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో కూడ అభ్యర్థులపై ఇదే తరహాలో నిఘా ఉంటుందని ఆయన అన్నారు. ఎన్నికల నియమనిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయాన్నారు. ఎన్నికల్లో నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. ఎన్నికల అధికారులకు మొదటి విడత శిక్షణ పూర్తి చేశామన్నారు. ఆయన వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్ లున్నారు.

## ఉద్యోగుల ఏకతా, సంఘీ భావమే విజయాలకు పునాది

### రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోలు రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్



**కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం) :** తెలంగాణ ఎన్జీవో సంఘం జిల్లా సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగుల సంబరాలు వేడుకలు,కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఉద్యోగులు, సంఘ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మల్కా రాజేశ్వర రావు పదవీ విరమణ సందర్భంగా ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రసంగకులు శ్లాఘించారు. అగ్రికల్చర్ శాఖలో ఏవోలు అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ ఆఫీసర్స్ గా పదోన్నతి పొందిన అధికారులకు సన్మానాలు నిర్వహిం చారు. ఈ వేడుకలకు కరీంనగర్ టి ఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోలు రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,ఉద్యోగుల ఏకతా, సంఘీ భావమే విజయాల పునాది. ఉద్యోగులు ప్రతి సందర్భాన్నీ ఉత్సవంలా చేసుకోవడం విశేషం అని అభినందించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టీఎన్జీవోలు జిల్లా అధ్య క్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి సంగేం లక్ష్మణరావు,గేజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి, నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మిందర్ సింగ్, హరికృష్ణ, బల్వీర్ సింగ్, మారుపాక రాజేష్ భరద్వాజ్, ఒంటెల రవీందర్ రెడ్డి, ఏవి రాజేశ్వ రరావు, ఇరుమల్ల శారద, సునిత, కొండయ్య, వెంకట్ రెడ్డి, అజ్గర్ అలి, కరుణాకర్, లవకుమార్, నారాయణ, గిరిధర్ రావు, బోనాల రవి, పుర్ణచం దర్ రెడ్డి, సత్యం, తిరుపతి,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
మిర్యాలగూడ బ్రాంచ్-1 (SOL ID: 56690) - మహబూబ్‌నగర్ రీజియన్,
మొబైల్ నెం. 9885020290,
ఇ-మెయిల్ ఐడి: ubin0556696@unionbankofindia.Bank

56690/SARFAESIA/Possession Notice/210532183/2025-26 Date: 30.09.2025

**స్వాధీనతా ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిర్యాలగూడ-1 బ్రాంచ్ (SOL ID: 56690)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 22.07.2025** ప్రకారము రుణగ్రహీత/లు, **రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీ జంపుల లక్ష్మణ్ తండ్రి ఎస్. సత్యనారాయణ, చిరునామా-1:** ఇంటి నెం. 18-1675, హనుమాన్‌పేట, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508207, **చిరునామా-2:** ఇంటి నెం. 18-1917/4/1, వార్డు నెం. 20, బ్లాక్ నెం. 18, హనుమాన్‌పేట, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508207, **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి జంపుల నీలవేణి భర్త శ్రీ జంపుల లక్ష్మణ్, చిరునామా:** ఇంటి నెం. 18-1675, హనుమాన్‌పేట, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508207, ఇంటి నెం. 18-1917/4/1, వార్డు నెం. 20, బ్లాక్ నెం. 18, హనుమాన్‌పేట, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508207 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 8,20,830/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై వేల ఎనిమిది వందల ముప్పై మాత్రమే)** + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **30 సెప్టెంబర్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిర్యాలగూడ-1 బ్రాంచ్ (SOL ID: 56690)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 8,20,830/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై వేల ఎనిమిది వందల ముప్పై మాత్రమే)** + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును.
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

**శ్రీమతి జంపుల నీలవేణి** కి చెంది ఉండి తెలంగాణ - 508207, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ టౌన్, హనుమాన్‌పేట, బ్లాక్ నెం. 18, వార్డు నెం. 20లో 121.00 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస గృహము ఇంటి నెం. 18-1917/4/1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 33' వెడల్పు రోడ్డు, **పడమర:** ఇతరుల భూమి, **ఉత్తరం:** ఎం. రజిత కు చెందిన ఇల్లు, **దక్షిణం:** ఎం. సీతారామయ్య ఇల్లు.
**గమనిక: ఈ ఆస్తి ఇప్పటికే జంపుల నీలవేణి HL006566906650000199కు తనఖా పెట్టబడినది.**

తేది: 30.09.2025 — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: మిర్యాలగూడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మిర్యాలగూడ-1 బ్రాంచ్ (SOL ID: 56690)


## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

### కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన ప్రణవ్



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల వేళ హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది.కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పలపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్,బీజేపీ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని,స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ తనదైన నాయకత్వ లక్షణాలతో పార్టీని,అభివృద్ధిలో సమన్యాయం పాటిస్తూ ముందుకు తీసుకెళున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 అభ్యర్థిని సన్మానించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం) :** వనపర్తి పట్టణంలోని పీర్లగుంటకు చెందిన నవీన్ కుమార్ గ్రూప్-2 పరీక్షల్లో 627 వ ర్యాంకు సాధించి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి తిరుమల హిల్స్ లోని తన నివాసంలో నవీన్ కుమార్ ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ ఎంవీఐగా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరణ



**మిర్యాలగూడ అక్టోబర్ 1 (నినాదం ):** మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా వి చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పని చేసిన ఎల్ వీరస్వామి సెప్టెంబర్ 30న ఉద్యోగ విరమణ చేయగా ఏర్పడిన ఖాళీలో నాగార్జున సాగర్ చెక్ పోస్టులో ఏంవిఐగా పనిచేస్తున్న చంద్ర శేఖర్ ను ఫుల్ అడిషనల్ ఛార్జి తొ మిర్యాలగూడకు బదిలీ చేశారు. చంద్రశేఖర్ 2008 బ్యాచ్ కు చెందిన ఆయన 2012లో తొలుత హైదరాబాదు, కోదాడ, నారాయణపేట, నిజామాబాద్, ఉప్పల్ ప్రాంతాలలో ఎంవిఐ గా పనిచేశారు. సంవత్సరన్నరకాలం నుండి నాగార్జునసాగర్ లో చెక్ పోస్టులో పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు బస్సుల, వాహనాల ఫిట్నెస్ విషయంలో అన్ని తనిఖీలు చేపడుతున్నామనీ తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.


Canara Bank — A Government of India Undertaking — Syndicate
ఎఆర్ఎం బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026, ఇ మెయిల్: cb2752@canarabank.com, ఫోన్: 040-27725260, 27725259

**అమ్మకపు ప్రకటన**

Ref: 2752/ARMB//SN/JSLVINFRA/26092025 CERSAI ID: 4200067745768 తేది: 26.09.2025

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) & 9లోని నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టగా వాటిని కెనరా బ్యాంక్ యొక్క అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మకముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని అనంతరం బకాయిల వసూలు కెనరా బ్యాంక్, అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ బ్రాంచ్ వారికి చెందిన బకాయి ఉన్న మొత్తం మెస్సర్స్ శ్రీ జెఎస్ఎల్వి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా దాని డైరెక్టర్లు శ్రీ మొహమ్మద్ షుజావుద్దీన్ (డైరెక్టర్ & తనఖాదారు) మరియు శ్రీమతి కాకర్ల షమీ (డైరెక్టర్) వారి నుండి బకాయి మొత్తం రూ. 1,40,48,602.80 (రూపాయలు ఒక కోటి నలభై లక్షల నలభై ఎనిమిది వేల ఆరు వందల రెండు మరియు పైసలు ఎనభై మాత్రమే)ను వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో, ఏదైతే ఎలా ఉందో అది అలానే ప్రాతిపదికన తేది: 24.10.2025న అమ్మబడును.

**వేలం తేది & సమయం: 24.10.2025న ఉ. 11.30 గం॥ల నుండి మ. 12.30 గం॥ల వరకు**
(అమ్మకం ముగిసేంత వరకు ప్రతి 5 నిమిషాల వ్యవధి గల అపరిమిత పొడిగింపులతో)

**ఆస్తి వివరాలు మరియు పూర్తి వివరణ:** తెలంగాణ-500004, హైదరాబాద్, రెడ్ హిల్స్, మున్సిపల్ నెం. 11-5-334 ఆవరణలోని "సన చాయిస్ ఆర్కేడ్" నందు 50 చ॥గ॥లు లేదా 41.8 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 1490 చ॥అ॥ల విస్తీర్ణముతో ఒక కార్ పార్కింగ్‌తో పాటు 4వ అంతస్తులోని మున్సిపల్ నెం. 11-5 334/సి7డి/301 (పిటిఐ నెం. 1071102766) గల నివాస ఫ్లాట్ నెం. 301 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కారిడార్, తూర్పు: ఫ్లాట్ నెం. 302, పడమర: రెడ్‌హిల్ వాటర్ ట్యాంకు. శ్రీ మొహమ్మద్ షుజావుద్దీన్ పేరున ఉన్న ఆస్తి.

రిజర్వు ధర రూ. 74,17,600/- — బయానా: రూ. 7,41,760/-

బయానా డిపాజిట్‌కు ఆఖరు తేది: 23.10.2025న సా. 05.00 గం॥లకు లేదా ఆలోగా

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో అందించిన "ఇ-వేలం" లింకును చూడండి లేదా ఏదైనా పని దినములలో కార్యాలయ వేళల్లో అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్ హైదరాబాద్, ఫోన్ నెం. 040-27725259/60 మరియు ఇ-మెయిల్: cb2752@canarabank.com ని సంప్రదించవచ్చును.

వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరాలు: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (BAANKNET)
సంప్రదించు మొబైల్ నెం. 8291220220, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com
వెబ్‌సైట్: www.baanknet.com

1) వేలం విధానం: ఇ-వేలం, వేలం ప్రదేశం: ఆన్‌లైన్ (www.baanknet.com), 2) సదరు వేలము రిజర్వు ధరకు మించి ప్రారంభమగును. బిడ్డర్లు వారి ఆఫర్లను రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే)లతో "ఇంక్రిమెంట్ కాంబో" కాలము క్రింద తెలిపినట్లు వారి ఆఫర్లను పెంచుకొనవచ్చును (కనీసం 1 ఎంపిక). బిడ్డర్లు (రిజర్వు ధరకు మించి) అత్యధిక బిడ్డు దాఖలు చేసిన వారినే ఆన్‌లైన్ వేలము ముగింపు సమయములో విజేత బిడ్డరుగా ప్రకటించబడును. ఒకవేళ ప్రత్యేకంగా ఆస్తికి సంబంధించి ఒకే ఒక బిడ్డరు దాఖలు చేసినప్పటికీ సదరు బిడ్డర్లు హెచ్-1 బిడ్డరుగా గుర్తించి రిజర్వు ధరకు మించి కనీసం ఒక పెంపుదలతో బిడ్డు దాఖలు చేయవచ్చును. ఇ-వేలం ప్రాసెస్ ముగింపు సమయములో అత్యధిక బిడ్డు దాఖలు చేసిన వారిని విజేత బిడ్డరుగా ప్రకటించబడును మరియు అట్టి సమాచారము అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ఆమోదమునకు లోబడి జారీ చేయబడును. 3) సదరు ఆస్తిని తనిఖీ చేసుకొను తేది & సమయం: 23.10.2025న ఉ. 10.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు. 4) ఒక వేళ పెంపుదల మొత్తం/ధరను రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) పొడిగించు సమయములో మరియు ఆఖరి నిమిషములలో వ్యాలిడ్ బిడ్ అందుకున్నచో మరో 5 నిమిషాలు పొడిగించబడును. 5) అమ్మకము ధరలో పైన తెలిపిన బ్యాలెన్స్ మొత్తమును (ధరావత్తు కాకుండా) విజేత బిడ్డరు RTGS/NEFT ద్వారా కెనరా బ్యాంక్, అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, IFSC కోడ్: CNRB0002752 యొక్క ఖాతా నెం. 209272434కు జమ చేయవలెను. 6) ఔత్సాహిక బిడ్డర్లు వెబ్‌సైట్ https://baanknet.comను సందర్శించి మరియు ఇ-వేలం ప్లాట్‌ఫారంపై మీరంతట మీరే నమోదై మరియు వ్యాలిడ్ కెవైసి పత్రములు అనగా పాన్ కార్డ్ & ఆధార్ మరియు ఆధార్ అనుసంధానించిన మొబైల్ నెం. మరియు తప్పనిసరిగా డిజి లాకర్‌తో నమోదు కావలెను. బిడ్డింగ్ కొరకు పైన తెలిపిన ఇ-వేలం Baanknet.com పోర్టల్ (మెస్సర్స్ పిఎస్‌బి అల్లయన్స్ ప్రైవేట్ లిమిటెడ్) వారిని సంప్రదించవచ్చును మరిఅయు హెల్ప్‌డెస్క్ సపోర్ట్ బ్యాంక్‌నెట్ (సంప్రదించు వివరములు 7046612345/6354910172/8291220220/9892219848/8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com కు కూడా సంప్రదించవచ్చును.

తేది: 26.09.2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## వైద్య విద్యలో సీటు సాధించిన కోల వేద



**సిద్దిపేట (నంగునూరు):** నినాదం నంగునూరు మండల కేంద్రానికి చెందిన కోల రీనా, రాంచంద్రం గౌడ్ కూతురు కోల వేద వైద్య విద్యలో సీటు సాధించించింది. సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందింది. వేద ఎస్ ఎస్ సి లో 9.7 జీపీఏ ను, ఇంటర్లో 987 మార్కులు సాధించింది. నీట్ పరీక్షలో 464 స్కోర్ తో 95.4285419 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో 99781 ర్యాంకు పొందింది. బీసీ-బీ కేటగిరిలో సూర్యాపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు పొందింది. వైద్య విద్య సీటు సాధించిన కోల వేద,ను గ్రామస్తులు అభినందించారు.

## నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా పూజలు

### మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి



**కీసర, అక్టోబర్ 01, (నినాదం) :** నాగారం మున్సి పాలిటీ పరిధి మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి చర్లపల్లి ఇండస్ట్రియల్ కంపెనీలో ప్రత్యేక పూ జలు పాల్గొని, కంపెనీ యాజమాన్యానికి, సిబ్బం దికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, వైవివి రంగారావు, అరుణ, తదితర నాయకులు, కంపెనీ సిబ్బంది, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలను గోస పెడుతున్న కాంగ్రెస్

**ఈ దసరా పండుగకి కూడా బతుకమ్మ చీరలు ఇవ్వరా..?**
**రంజాన్ పండుగలకు రంజాన్ తోఫా ఎటు పోయింది... క్రిస్టమస్ కిట్లు ఎటుపోయాయి**
**పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్01(కెరటం) :** కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రావడానికి 6 గ్యారంటీలు 420 హామీల పేరుతో మాయ మాటలు చెప్పి, 22 నెలలు గడిచినా ఇంతవరకు ఒక హామీ కూడా సజావుగా అమలు చేయట్లేదని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం దసరా పండుగకు బతుకమ్మ చీరలు, ముస్లిం సోదర, సోదరీమణుల కోసం రంజాన్ పండుగకు రంజాన్ తోఫా, క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్టమస్ పండుగకు క్రిస్టమస్ కిట్లు పంపిణీ చేసి పేద ప్రజల సంతోషంలో పాలుపంచుకున్నారని, కానీ 22 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రెండు దసరా పండుగలు, రెండు క్రిస్టమస్ పండుగలు, రెండు రంజాన్ పండు గలు వచ్చాయి కానీ ఏ పండుగకు కూడా పేద ప్రజల కోసం రేవంత్ సర్కారు ఏమి చేయడం లేదని, దసరా పండుగకు బతుకమ్మ చీరలు, క్రిస్టమస్ పండుగకు క్రిస్టమస్ కిట్లు, రంజాన్ పండుగకు రంజాన్ తోఫాలు అందించడం ఆపేసి పేద ప్రజల ఉసురు పోసుకుంటున్నారని అన్నారు. ఈ దసరా పండుగకు పాల్వంచ మున్సిపాలిటీకి 1026 డ్వాక్రా గ్రూపులకు గాను 10131, పాల్వంచ మండలానికి 853 డ్వాక్రా గ్రూపులకు గాను 8495 బతుకమ్మ చీరలు వచ్చి పాల్వంచ మున్సిపల్ డివిజన్ కార్యాలయంలో ఉన్నాయని, ఈ బతుకమ్మ చీరలను డ్వాక్రా గ్రూపు సంఘాల్లో ఉన్నటువంటి మహిళలకు మాత్రమే పంపించారని, పాల్వంచ పట్టణ, మండలంలో ఉన్నటువంటి డ్వాక్రా గ్రూపులలో సభ్యులుగా లేనటువంటి పేద మహిళలకు ఎవరికి బతుకమ్మ చీరలు ప్రభుత్వం నుండి రాలేదని, వచ్చిన ఈ బతుకమ్మ చీరలను కూడా ఈరోజు వరకు ఎవరికీ పంపిణీ చేయకుండా పాల్వంచ మున్సిపల్ డివిజన్ కార్యాలయంలోనే ఉంచారని, గత సంవత్సరం దసరా పండుగకు కూడా ఇలాగే చేశారని, రేపు దసరా పండగ వస్తున్న ఈరోజు వరకు ఈ చీరలు పంపిణీ పోవడానికి కారణం ఏంటని దసరా పండుగ అయిపోయిన తర్వాత ఈ చీరలను ఏం చేస్తారో చెప్పాలని ఈ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రశ్నిస్తున్నామని తక్షణమే పాల్వంచలో ఉన్నటువంటి బతుకమ్మ చీరలను మహిళలకు అందజేయాలని డిమాండ్ చేస్తున్నామన, అలాగే డిసెంబర్ నెలలో రాబోయే క్రిస్టమస్ పండుగకు క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్టమస్ కిట్లు అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం వేడుకలు



**మహేశ్వరం, అక్టోబర్ 1 (నినాదం) :** ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఫెయిత్ ఫౌండేషన్ లెక్చరర్ కాలనీ లో హోమ్ కోఆర్డినేటర్ వి జవహర్ లాల్ నాయక్ అన్నారు. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ పరిధిలోని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత సమాజసేవలో ముందుండాలని వృద్ధుల సేవలు, అనుభవాలను గౌరవించడం, వారి హక్కులు, సంక్షేమంపై దృష్టి పెట్టడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. వృద్ధులు సమాజ అభివృద్ధి సమాజానికి విశిష్ట సేవలు అందించిన వృద్ధులను ఆయన మారుతున్న సమాజంలో వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేస్తున్న సందర్భాలు పెరగడం పట్ల మనోవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్యం ఆశ్రమానికి ఆర్థిక సాయం సహకారాలు అందించాలని కోరారు. అనే జాతీయ ప్రచారాన్ని ప్రారంభించింది. వృద్ధుల నైపుణ్యాలు సేవలు అందిస్తున్న వారికి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధుల జ్ఞానం, అనుభవం సమాజానికి అమూల్యమైన సంపద అని, వారికి గౌరవం, రక్షణ కల్పించడం మనందరి బాధ్యత అని ఈ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మహిషాసుర మర్దిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

### కొలను శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దసరా సంబరాలు



**కుత్బుల్లాపూర్, అక్టోబరు 1 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియో జక వర్గం నిజాం పేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లోని పురాతన దుర్గామాత ఆలయంలో దసరా వేడుకలు కులను శ్రీనివాసరెడ్డి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విశేష అలంకరణ మహిషాసురమర్దినిగా బుధవారం భక్తులకు దర్శనమిచ్చింది. మహిషాసుర మర్దిని అమ్మవారు సకల కార్యసిద్ధి ఎన్నికలలో విజయాన్ని చేకూరు స్తుందన్నారు. ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆయన ధర్మపత్ని కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి, కుమారుడు తరుణ్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి, ఆయన ధర్మపత్ని పద్మ నిజాంపేట్ లో వెలసిన టువంటి పురాతన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు ఆలయ ప్రథమ అర్చ కులు అయినవోలు వెంకట సత్యనారా యణ చార్యులు, అయిన వోలు శాండిల్య వారి వేద ఆధ్వ ర్యంలో మహా పూర్ణాహుతి, అమ్మవా రికి వేదోత్వంగా జరిపిం చారు. ఈ సందర్భంగా ఆల యంలో భజన కార్యక్రమాన్ని శ్రీమాన్ పీవీ సుబ్బారావు దివ్య గానామృతంతో అమ్మవారి భజన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మేకల వెంకటేష్, కొలన్ భద్రారెడ్డిరెడ్డి, బొర్రా అశోక్, కడియాల ఇందిరా, యాదిలాల్, పంగా శ్రీనివాసరావు, విష్ణువర్ధన్ రెడ్డి, బొర్రా చందు, జగన్ యాదవ్, వరగాని వాసు,కొలన్ లక్ష్మా రెడ్డి, సురేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్ కుమార్, మౌలేశ్వరరావు, నాగరాజు యాదవ్, శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, మీసాల శ్రీనివాసరాజు, వెంకట్ మరియు భక్తులు వేలాదిగా పాల్గొని అమ్మవారి ఆరాధనలో నిమగ్నులయ్యారు.

## నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట, అక్టోబర్ 1(నినాదం):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి పర్వదినాన్ని ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్, రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్ త్రీ లో నిర్వహించిన దేవీ నవరాత్రుల సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అమ్మవారి మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రావి నారాయణరెడ్డి నగర్ జగదీష్ బృందము కాలనీ అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా నవరాత్రుల్లో భాగంగా బుధవారం మహిషాసుర మర్దిని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో రావుల శేషగిరి పాల్గొని స్వయంగా అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి చందు, చిన్న గౌడ్, రమేష్, నరేందర్ రెడ్డి, మనోజ్, సన్నీ, ప్రవీణ్, జిల్లా మోర్చా ఓ బి సి ఉపాధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ, అధ్యక్షులు భాస్కర్, శంకర్ నాయుడు, నవీన్, కృష్ణ, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం



**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 1 (నినాదం):** గత ఏదాది మాదారం నుండి ఖమ్మం విధులకు వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో ఖమ్మం యూనిట్‌కు చెందిన హోంగార్డు చందర్ (హెచ్‌జి 915) మృతిచెందారు ఈ నేపథ్యంలో యాక్సిస్ బ్యాంక్ సాలరీ అకౌంట్‌తో వచ్చే ప్రమాద భీమా కింద లభించిన రూ.34 లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా హోంగార్డు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, హోంగార్డు ఆర్ఐ సురేష్, ఎం. సురేష్ కుమార్ (క్లస్టర్ హెడ్), అరుణాభ (బ్రాంచ్ మేనేజర్), బి.మన్నింగ్ (బ్రాంచ్ సేల్స్ మేనేజర్), జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షుడు బంకా శ్రీను, మాజీ అధ్యక్షుడు మోహమ్మద్ రఫీ, జాతీయ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు,వెంకన్న, రమేష్,నాగరాజు, కోశాధికారి నీరజ,రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత

**ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం**



**కల్వకుర్తి, అక్టోబర్ 01 (నినాదం) :** భక్తి భావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కల్వకుర్తి ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం అన్నారు. బుధవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో దుర్గమ్మ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి ఆస్పత్రిలోని సామాగ్రికి ఆయుధ పూజలు నిర్వహించి, సిబ్బంది అందరితో బతుకమ్మ పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటపాటలతో పని ఒత్తిడి నుంచి విముక్తి కలిగే విధంగా ఈ కార్యక్రమాలు తోడ్పడుతున్నాయని శివరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విష్ణు, యశోద, ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విజయ దశమి శుభాకాంక్షలు

**శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపిటీసీ కొల్లు పద్మ**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్01(నినాదం):** విజయదశమి పర్వదినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపిటీసీ కొల్లు పద్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయదశమి పండుగ ధర్మం పై అధర్మం, సత్యంపై అసత్యం, శాంతిపై అశాంతి సాధించిన విజయానికి ప్రతీక అన్నారు. ఈ పవిత్ర పర్వదినం ప్రజలందరికీ ధైర్యం, ఐక్యత, సత్యనిష్ఠతో జీవించే ప్రేరణనిస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబంలో సౌభాగ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, ఆనందం నిండాలని కోరారు. అలాగే ఈ పండుగ సందర్భంగా సామాజిక సమైక్యత,సత్సంబంధాలు మరింత బలపడాలని కోరుకుంటున్నట్లు కొల్లు పద్మ తెలిపారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 1 (నినాదం ):** తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 8, 9 తేదీలలో భద్రాచలం పట్టణంలో జరగనున్నాయని, ఈ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామంలో యూనియన్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గండి నాగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశం లో ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నిధుల నుండి 346 కోట్లు ఒక ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లించిందని, ఆ డబ్బులను వెంటనే వెనక్కి తీసు కొని ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి లో జమ చేయాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డులో దళాల వ్యవస్థ కొనసాగుతోందని, దీన్ని అరికట్టకపోతే పెద్దఎత్తున కార్మిక ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరు మాళ్లపల్లి మోహన్ రావు, జిల్లా అధ్యక్షులు దోనోజు లక్ష్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మేడికొండ నాగేశ్వర రావు, మండల అధ్యక్ష కార్యదర్శులు పూరెళ్ళి రాములు, గూడా రామ బ్రహ్మం, గౌడ్, సారిక లింగయ్య,ఉండేటి చిరంజీవి,రాంబాబు, కృష్ణ, పుల్లయ్య, వీరయ్య, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.అనంతరం 23 మందితో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా పల్లలాలయ, కార్యదర్శిగా చెరుకుపల్లి కృష్ణ ఎన్నికయ్యారు.

## అధర్మంపై ధర్మం గెలుపే దసరా..

**జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు**
**పాల్వంచ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్1(నినాదం):** అధర్మంపై ధర్మం గెలుపే దసరా పండుగ అని, విజయదశమి పర్వదినం సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి పండుగ అనేది శుభంపై అశుభం, ధర్మంపై అధర్మం సాధించిన విజయానికి ప్రతీక అన్నారు. ఈ పర్వదినం మనకు ధైర్యం, నిజాయితీ, సమైక్యత అనే విలువలను గుర్తు చేస్తుందన్నారు. సమా జంలో న్యాయం నిలవడానికి, పేదల హక్కులు కాపాడటానికి మనం కలసి ముందుకు సాగాలి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటిలాగే సాధారణ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తోందని, రైతులకు తగిన మద్దతు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు ఆర్థిక సబలీకరణ వంటివన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. ఈ దసరా సందర్భంగా ప్రజలందరికీ సుఖశాంతులు, ఐశ్వర్యం కలగాలని కోరుకుంటున్నానని నూకల రంగారావు పేర్కొన్నారు. దసరా పర్వదినం మనకు స్ఫూర్తి నిచ్చే పండుగ. ధైర్యంగా, సత్యనిష్ఠతో, సమైక్యంగా ముందుకు సాగితేనే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని, అదే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని నూకల రంగారావు అన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన





**దమ్మపేట, సెప్టెంబర్ 30(నినాదం):** మండల కేంద్రంలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కమిటీ ఆహ్వానం మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖలో లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న కుందెన రామ్ కుమార్ నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్ధిని అలంకరణలో అమ్మవారు దర్శనం

**అమ్మవారిని దర్శించుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**కల్వకుర్తి, అక్టోబర్ 01 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత పది రోజులుగా వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. బుధవారం శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు, దంపతలచే కుంకుమార్చన, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, చండీ మహా హోమం నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవిలు తెలిపారు. అమ్మవారిని జిల్లా పౌరసరఫరాల అధికారులు డిఎస్ఓ నర్సింగ్‌రావు, డిఎం రాజేందర్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేంద్రర్ రెడ్డిలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సభ్యులు వారినీ శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి అశీస్సులతో ప్రజలందరు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అన్నారు.చెడు పై విజయం సాదించిన సందర్భంగా దసరా ఉత్సవాలు జరుపు కుంటారని తెలిపారు. అలాగే ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హిందూ ఐక్య వేదిక సంఘం సభ్యులు దసర పండుగ గురించి, హిందూ సంస్కృతి సంప్రదాయాల గురించి అవగాహన కల్పించారు. అలాగే సంప్రదాయ బద్ధంగా దుస్తులు అలంకారంతో దేవాలయానికి వచ్చిన మహిళలకు బహుమతులు దాత రాచూరు రాంమోహన్ సహకారంతో అందజేశారు. ఆదే విధంగా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి బంగారు కిరీటం కోసం దొంతు రాంమోహన్ తులం బంగారం, గుండ మధుసుధన్ అర్థ తులం బంగారం అందచేశారు, వారిని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆనంతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం కోలాటాలు దాండియా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ లు ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 20 రోజుల్లో పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

**పెండింగ్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం**





**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్1(నినాదం):** నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం పెండింగ్ రా రైస్ డెలివరీ పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లానుంచి గత ఖరీఫ్ సీజన్ పెండింగ్ ఉన్న 11వేల 500 మెట్రిక్ టన్నులు రా రైస్, బాయిల్డ్ రైస్ 3500 మెట్రిక్‌టన్నులు రాబోయే 20రోజులలో ఎఫ్.సి.ఐకు రైస్ మిల్లర్లు సరఫరా చేయాలన్నారు. రైస్ మిల్లర్లు రైస్ సరఫరా చేసేందుకు వీలుగా ఎఫ్.సి.ఐ.అధికారులుగోదాముల్లో స్పేస్ అందుబాటులో పెట్టాలని,గోదాములకు కనీస అప్రోచ రోడ్డు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఖమ్మం జిల్లానుంచి గత రబీసీజన్‌కు సంబంధించిపెండింగ్ ఉన్న 42వేల మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీకు రోజుకు 600 మెట్రిక్ టన్నుల సరఫరా దాటడం లేదని, దీనికి కారణాలను అదనపు కలెక్టర్ ఆరా తీశారు. రవాణా చార్జీలకు సంబంధించిన బిల్లులు రైస్ మిల్లర్లు శనివారం నాటికి అందిస్తే ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని అన్నారు.రైస్ మిల్లర్లు తమ పూర్తి సామర్థ్యం మేరకు మిల్లింగ్ నిర్వహించి నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. మిల్లర్ల దగ్గర ఉన్న నాణ్యమైన గన్ని బ్యాగులను తీసుకునేలా చర్యలుచేపడతామని అన్నారు. పిడిఎస్ బియ్యాన్ని ఎవరు ఎట్టిపరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని, ఎవరైనా కొనుగోలు చేసనట్లు తెలిస్తే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. సన్న వడ్ల మిల్లింగ్ సామర్థ్యం,అందులో ఉన్న సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాయాలన్నారు. అక్రమ రేషన్ బియ్యం గుర్తింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖరీఫ్ ధాన్యం కేటాయింపుల కోసం రైస్ మిల్లర్లు తప్పనిసరిగా 10 శాతం బ్యాంకు గ్యారెంటీ సమర్పించాలని అన్నారు. అనంతరం రైస్ మిల్లర్ల సమస్యలను తెలుసుకున్న అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఎఫ్.సి.ఐ. అధికారులు, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్‌రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మెచ్చా





**దమ్మపేట, సెప్టెంబర్ 30(నినాదం):** మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద దేవీ శరన్నవరాత్రుల వేడుకలలో కమిటీ ఆహ్వానం మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈసందర్భంగా దసరా ఉత్సవ కమిటీ సభ్యులు మెచ్చాను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్య క్రమంలో వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షులు దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు, దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, పాశం ప్రసాద్, శేషాద్రి, కందవల్లి రాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్**



**దమ్మపేట, అక్టోబర్ 1(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు పార్కలగండిలోని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కొబ్బరి తోటలో మండలస్థాయి నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల సన్నాహక సమావేశం జరుగుతుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలియజేసినారు. ఈ సమావేశానికి అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. ఈ క్రమంలో మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొని సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలనీ ఆయన కోరారు.

## దుష్ట శక్తులపై విజయానికి సంకేతం విజయదశమి

**జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సీపీ సాయిచైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్1 (నినాదం):** దుష్ట శక్తులపై విజయానికి సంకేత ముగా జరుపుకునే విజయ దశమి పండుగను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరు ఐక్యత, సమగ్రతల కోసం కృషి చేయా లని నిజామాబాద్ ప్రజలంద రికి అక్టోబర్ 2న విజయ దశమిపండుగ పోలీసు కమిష నర్ సాయిచైతన్య శుభాకాం క్షలు తెలిపారు. ఈసంవత్సర కాలంలో వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో కాలం గడుపాలన్నారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు ,మత విధ్వంసాలకు తావు ఇవ్వకుండా అందరు సహకరించాలన్నారు.ఎల్లప్పుడు ప్రజలు, పోలీస్ సిబ్బంది స్నేహపూర్వకంగా సోదర స్వభావంతో మెలగాలన్నారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్టు



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం):** నగరంలోని రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో జరిగిన హత్య కేసులో నిందితుడిని బుధవారం అరెస్ట్ చేసినట్లు ఒకటో టౌన్ ఎస్ హెచ్ఓ బి.రఘుపతి తెలిపారు. పోలీసుల కథనం ప్రకా రం.. గత నెల 6న నిజామాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో గల శ్రీనివాస కిరాణా షాప్ ముందు ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు ఫిర్యాదు అందింది. దీంతో 1వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు.దర్యాప్తులో భాగంగా, అనుమానితులను పట్టుకొని విచారించారు. విచారణలో భాగంగా కోటగిరి మండలం జల్లపల్లి ఫారం గ్రామానికి చెందిన షేక్ అహ్మద్ తను చేసిన నేరాన్ని అంగికరించాడు. అతను కేటరింగ్, రోజువారీ కూలీ పనులు చేస్తూ రైల్వే స్టేషన్ దగ్గర ఉంటూ, మద్యం అలవాటు కారణంగా డబ్బుల కోసం రైల్వే స్టేషన్ వద్ద ఒంటరిగా కనిపించే వ్యక్తులను బెదిరించి, కొట్టి డబ్బులు దోచుకునే వాడు. గత నెల 6న అర్ధరాత్రి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న లక్ష్మీ లాడ్జ్ పక్కన శ్రీనివాస కిరాణా షాప్ ముందు ఒక పెద్దాయన డబ్బులు లెక్కబెడుతూ కని పించాడు.దాంతో అతనిని చంపివేసైన డబ్బులు దోచుకో వాలనే ఉద్దేశ్యంతో అతని దగ్గరకు వెళ్ళి, డబ్బుల కోసం అతన్ని బెదిరించి కొట్టాడు.కానీ ఆపెద్దాయన డబ్బులు ఇవ్వకపోవడంతో, నిందితుడు ఒక బట్టతో అతని మెడకు ఉరిబిగించి హత్యచేసి, అతనివద్ద నుండి రూ.2వేల నగదు, ఫోన్ దోచుకున్నాడు.బుధవారం నిందితున్ని అరెస్ట్‌చేసి కోర్ట్‌ఎదుటహాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.

## జిల్లా ప్రజలకు పువ్వాడ దసరా శుభాకాంక్షలు



**ఖమ్మం, అక్టోబర్ (నినాదం):** ఓటమి నుంచి ప్రజల జీవితాలు విజయం సాధించాలని కోరుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దసరా పండుగ విశిష్టతను గౌర విస్తూ.. జమ్మిచెట్టును రాష్ట్ర వృక్షంగా, పాలపి ట్టను రాష్ట్ర పక్షిగా, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని ఈసంద ర్భంగా మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. తాము ఎంచు కున్న లక్ష్యాలను చేరుకుని, నిత్యశుభాలతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నిండేలా దీవించాలని దుర్గామాతను అజయ్‌కుమార్ ప్రార్ధించారు.

## అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**దమ్మపేట, అక్టోబర్ 1(నినాదం):** విజయదశమి పర్వదినం పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నియోజకవర్గ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ విజయ దశమి పండుగ అనేది ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పర్వదినమని, ఇది ధర్మం చెడుపై గెలిచిన శుభసూచకమని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గాదేవి 9 రూపాలను ఆరాధిం చడం విశేషమని, విజయదశమి పర్వదినం సమాజంలో ధర్మం, న్యాయం మరియు సత్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాగే అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలం దరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని అదేవిధంగా జిల్లా అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షిం చారు. ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, సిరిసం పదలు నిండాలని, దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే జారె తెలిపారు.

## తండాలలో రిజర్వేషన్ లంబాడీలకే కేటాయించాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ ,మండల కార్యదర్శి లక్ష్మణ్ డిమాండ్**



**ఖమ్మం,అక్టోబర్1(నినాదం):** గిరిజన తండాల్లో లంబాడీలకు రిజర్వేషన్ కల్పించకుండా ఇతర కులస్తులకు ఏ విధంగా స్వీట్లు కేటాయించారు అర్థం కావటం లేదని, వీటిని పరిశీలించి అధికారులు తప్పులను సరిదిద్దుకోవాలని సిపిఐ ఎంఎల్ పార్టీ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు. బుధవారం కంభం నియోజకవర్గం పరిధిలోని రఘునాథ పాలెం మండలం రాం క్యా తండాలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినటువంటి రిజర్వేషన్లు అనేక అర్థాలకు దారి తీస్తా ఉంది రిజర్వేషన్లు 99 శాతం ఎస్టీలు ఉన్న గ్రామాలను బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం వలన బీసీలు ఉన్నచోట ఎస్టిలకు కేటాయిం చడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చినటువంటి మాట నిలబెట్టడం కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రకారం కేటాయించింది కానీ 42 శాతం రిజర్వేషన్ కోసం గవర్నర్ దగ్గర పెండింగ్ ఉన్న పట్టించుకోకుండా రిజర్వే షన్ కేటాయించడంలో అర్థం ఏమిటని ఆమె ప్రశ్నించింది సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి కేలోత్ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినటువంటి రిజర్వేషన్లు 99. 9 శాతం ఉన్న గ్రామాల్లో బీసీ రిజర్వేషన్ల కేటాయించడం అంటే లంబాడీల ఆత్మగౌరవం మీద దెబ్బ తీయ డమే లంబాడీల మేజర్‌గా రఘునాథపాలెం మండలంలో 40 వేల ఓట్లు ఉన్న అందులో 25 నుంచి 30 వేల ఓట్లు లంబాడీలు ఉన్నారు అయినా సూర్య తండా పుటాని తండా పరికలు బోడుతండా మంగ య్య తండా ఎన్ వి బంజారా లాంటి తండాలలో బీసీ రిజర్వేషన్ ఇవ్వడం ఏంటని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా సమయం ఉన్నందున ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు మరోసారి ఆలోచించి సమగ్రమైన రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు మేక రామనాథం జరపలదేవుల ధరావత్ లక్ష్మణ్ కే లోతు పాపారావు మండలా నాయకులు కూరాకుల నరసయ్య కే వెంకన్న జాటోత్ ప్రేమ్ సింగ్ పుప్పాల రామారావు గోనగంటి వీరబాబు షేక్ మదర్ సాహెబ్ ఆడెపు సత్యం లింగన్న బోయిన నాగేశ్వరరావు పి ఓ డబ్ల్యు డివిజన్ నాయ కురాలు ఇస్లావత్ స్వాతి బలం తుల లాలయ్య తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు





**దమ్మపేట, అక్టోబర్1(నినాదం) :** మండల పరిధిలోని చిన్నగొల్ల గూడెం, గోపాలపురం గ్రామాలలో జరుగుతున్న బతుకమ్మ వేడుకల్లో కాంగ్రెస్ మండల నాయకులు గుర్రం మల్లయ్య స్థానిక నాయకులతో కలిసి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఆడపడుచులతో కలిసి కాసేపు నృత్యం చేస్తూ అందరిని అలరించారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ఆడపడుచుల సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగని అన్నారు. దసరా పండగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా పూచి గోపి, వాసం సాయి, రావుల మంగస్వామి, గుర్రం నాగరాజు,చిన్ని సాయి, మారుతీ ప్రభు, సంఘం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం

**ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం**

**ప్రతి నెలా ఓ గ్రామంలో పెన్షన్ల పంపిణీతో పర్యవేక్షణ**

**సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం**

**దత్తి గ్రామంలో పెన్షన్ల పంపిణీ సభలో**

**సీఎం చంద్రబాబు**






**విజయనగరం, అక్టోబర్1(నినాదం):** ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని, ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని ఏపి సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నా మన్నారు. ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నా నన్నారు. అందులో భాగంగా ఈ రోజు దత్తి గ్రామానికి వచ్చానన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామన్నారు. అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామన్నారు. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టలేదు అనీ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం అని, అన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. ఆడబిడ్డలు కష్టపడకూడదని ?ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఈనాడు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చునని, పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు అని చెప్పారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వం అని చెప్పారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారని, పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టలేదు గానీ.. ఆడబిడ్డలు మాత్రం తిరిగి చెల్లిస్తున్నారు అని చంద్రబాబు వివరించారు. ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు ఆదాయం పెరగాలి అని చెప్పారు. ఒకప్పుడు రైతును పట్టించుకునే పరిస్థితి లేదు అని అన్నారు. ఆహారపు అలవాట్లు మారాలన్నారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని, తగినంత సాగునీరు లేదు? కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే రైతు భరోసా తో ఒక్కో రైతుకు రూ.6 వేలు వేశామన్నారు. ఇంకా రూ.14 వేలు వేస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించాం అని చెప్పారు. యువతకు అండగా ఉంటానన్నారు. ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, తద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని సిఎం చంద్రబాబు వివరించారు.

## నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

**పుష్కరిణిలో చక్రస్నాన తీర్థం**

**ఏర్పాట్లను పరిశీలించిన ఇవో తదితరులు**



**తిరుమల, అక్టోబర్1(నినాదం):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన అక్టోబర్ 2వ తేదీ గురువారం జరుగనున్న చక్రస్నానం సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తనిఖీలు నిర్వహించారు. పుష్కరిణి ప్రాంతంలోని నలువైపులా జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, భక్తులు పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలికి వెళ్లేందుకు వీలుగా గేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీసులు సమిష్టిగా సమన్వయం చేసుకుని భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఉదయం 6 గంటల నుండి 9 గంటల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులకు, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తామని తెలిపారు. చక్రస్నానం రోజున రోజంతా పవిత్ర ఘడియలు ఉంటాయని భక్తులు ఎప్పుడైనా పుష్కరిణిలో పవిత్ర స్నానం ఆచరించవచ్చని ఈవో విజ్ఞప్తి చేశారు. పుష్కరిణి ప్రాంతంలో నిర్దేశిరచిన గేట్ల ద్వారా ప్రవేశించాలని, భక్తులు సంయమనం పాటించి టిటిడికి సహకరించాలన్నారు. టిటిడి సూచించిన నిబంధనల మేరకు గ్యాలరీలలోని భక్తులు దశలవారీగా పుష్కరిణిలోకి ప్రవేశించేలని కోరారు. చక్రస్నానం సందర్భంగా 1,000 మంది పోలీసులు, 1300 మంది టిటిడి విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్.డి.ఆర్.ఎఫ్, ÷ర్, తదితర విభాగాల నుండి 140 మందితో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పుష్కరిణిలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పుష్కరిణిలో ఈతగాళ్లను, బోటును అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చక్రస్నానాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ఆలయ పరిసరాల్లో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో టిటిడి సిఈ టి.వి. సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనుచరుల దాడి

**గుంటూరు ఎస్పీ కార్యాలయం ముందు మహిళల ధర్నా**

**గుంటూరు, అక్టోబర్1(నినాదం):** గుంటూరు ఎస్పీ కార్యాలయం ముందు మహిళల ధర్నాకు దిగారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అనుచరులు తమపై దాడి చేసి ఇబ్బంది పెట్టారంటూ కోటేశ్వరమ్మ అనే మహిళ ఆమె కూతురుతో కలిసి ఎస్పీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. తమపై దాడి జరిగిందని మేడికొండూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే, సీఐ దురుసుగా వ్యవహరిస్తున్నారు అని బాధిత మహిళలు పేర్కొంటున్నారు. గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు గాని నిందితుల్ని అరెస్టు చేయలేదంటున్నారు. మైనర్ బాలిక దాడి కేసులో నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. రోశయ్యతో పాటు మరి కొంత మంది మా మామయ్యపై నాపై నడి రోడ్డులో దాడి చేశారు అని బాధిత మహిళ బంక కొటేశ్వరమ్మ తెలిపింది. మాపై కేసు పెడితే మీకు పథకాలు రాకుండా చేస్తామని బెదిరిస్తున్నారు.. సెప్టెంబర్ 14వ తేదీన మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేసింది. మేము కేసు పెడితే మా పైనే తిరిగి అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అనుచరులమని తమను బెదిరిస్తున్నారు.. మమ్మల్ని కొట్టిన వారిని సాక్ష్యం చెప్పకుండా పోలీసులు భయపెడుతున్నారు.. కొట్టిన వారిని అరెస్ట్ చేయకుండా మమ్మల్ని విచారణ పేరుతో పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారు అని బాధిత మహిళ ఆరోపించింది.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు

**మహిషాసురమర్ధిని అలంకారంలో దుర్గమ్మ**



**విజయవాడ, అక్టోబర్1 (నినాదం):** ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ఎనిమిదో రోజైన ఆశ్వీయుజ శుద్ధ నవమి రోజున దుర్గమ్మ మహిషాసురమర్ధినీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు, భవానీలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. తెల్లవారుజాము నుంచి క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. అష్టభుజాలతో దుష్టుడైన మహిషాసురుడిని సంహరించింది ఈ రూపంలోనే. నవదుర్గల్లో అత్యుగ్రరూపమని పండితులు చెప్పారు. జగన్మాత లేతరంగు దుస్తుల్లో సింహ వాహనాన్ని అధిష్టించి, ఆయుధాలను ధరించి మహాశక్తిగా భక్తులను అనుగ్రహిస్తుంది. దేవీ నవరాత్రుల్లో ఆశ్వయుజ శుద్ధనవమి తిథిని మహర్నవమిగా పిలుస్తుంటారు. ఎనిమిది రోజుల యుద్ధం అనంతరం దుర్గమ్మ నవమి రోజున మహిషాసురుడిని సంహకరించి.. లోకాలకు ఆనందాన్ని చేకూర్చింది. అమ్మవారి అవతారాలన్నింటిలోనూ దుష్టశిక్షణ చేసినా మహిషాసురమిర్ధిని అత్యంత ఉగ్రంగా ఉంటుంది. దేవతలు చేసిన చిద్యాగకుండం నుంచి వెలుగుముద్దగా ఆవిర్భవించి.. సకల దేవతల అంశలను గ్రహించి, వారిచ్చిన ఆయుధాలతో దున్నపోతు మనస్తత్వం మూర్తీభవించిన మహిషాసుడిని సంహరించింది. సింహవాహనంపై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకుశం, త్రిశూలం తదితర ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదు భక్తుల నమ్మకం. మహిషాసురమర్ధిని అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు బారులు తీరారు.

## డ్వాక్రా మహిళల పొదుపు సొమ్ముపై చంద్రబాబు కన్ను

**రాయన భాగ్యలక్ష్మి**



**తాడేపల్లి, అక్టోబర్1(నినాదం):** డ్వాక్రా మహిళల పొదుపు నిధులపై కూడా చంద్రబాబు సర్కార్ కన్నేయడం దారుణమని విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ ఉచితంగా కళ్యాణమస్తు, షాదీ తోఫా కింద ఇచ్చిన లబ్ధిని నేడు కూటమి ప్రభుత్వం వడ్డీతో కూడిన రుణంగా ఇస్తామనడం దుర్మార్గం కాదా అంటూ మండిపడ్డారు. మహిళల పొదుపు సొమ్మును పథకాల పేరుతో మళ్ళించి, తమ ఘనతగా ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు. ఒక వైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా, వడ్డీతో కూడిన విద్యాలక్ష్మి రుణాలను ఇస్తామనడం ఈ ప్రభుత్వ దివాలాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. వీటిని పథకాలు అని చెప్పుకోవడానికి సీఎం చంద్రబాబు సిగ్గపడాలని, ఇవి మహిళలకు చేస్తున్న ధోకా కాదా అని నిలదీశారు. ఇంకా ఆమె ఏమన్నారంటే.. డ్వాక్రా మహిళలు తాము పొదుపు చేసుకున్న సొమ్మును 'స్త్రీనిధి' సంస్థ ద్వారా దాచుకుంటారు. ఈ స్త్రీనిధి సంస్థ కూడా ఇతర బ్యాంకుల నుంచి ఏడు శాతం కింద డబ్బును వడ్డీకి తీసుకువచ్చి, వాటిని డ్వాక్రా సంఘాలకు రుణంగా ఇస్తుంది. ఇలా డ్వాక్రా సంఘాలకు ఆర్థిక చేయూతను అందించేందుకు, వాటి ఆర్థిక అవసరాలను స్త్రీనిధి సంస్థ సమకూరుస్తుంటుంది. మహిళల పొదుపుసొమ్ము కూడా ఈ స్త్రీనిధి లోనే జమ అవుతూ ఉంటుంది. ఇటువంటి సంస్థ నుంచి కూటమి ప్రభుత్వం త్వరలో అమలు చేస్తామని చెబుతున్న ఎన్టీఆర్ కళ్యాణలక్ష్మి, విద్యాలక్ష్మి పథకాల పేరుతో ఏకంగా రూ.1000 కోట్లు సేకరిస్తోంది. ఈ సేకరించిన డబ్బును కూడా ఆయా పథకాల లబ్ధిదారులకు నాలుగు శాతం వడ్డీతో కూడిన రుణాలుగా ఇస్తామని చెబుతోంది. గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వం షాదీ తోఫా, కళ్యాణమస్తు పథకాల కోసం అయిదేళ్ల కాలంలో రూ.427 కోట్లు ఖర్చు చేసింది. ఈ సొమ్మును కూడా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయడం ద్వారా వారికి అండగా నిలిచింది. నేడు చంద్రబాబు ఈ పథకాలకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని వడ్డీతో కూడిన రుణంగా మార్చేయడం అత్యంత దుర్మార్గం. ఇదేనా మహిళలకు ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి? పైగా డ్వాక్రా పొదుపు నిధులతో ఆర్థికంగా పరిపుష్టం అయిన స్త్రీనిధి నుంచి సొమ్మును తీసుకోవడం వల్ల రానున్న రోజుల్లో ఆ సంస్థ పరిస్థితి ప్రమాదంలో పడే అవకాశం ఉంది. చివరికి స్త్రీనిధి మనుగడే ప్రశ్నార్థకం కూడా అవుతుంది. మహిళలకు మంచి చేయాల్సింది పోయి, వారి పొదుపు సొమ్మును కూడా గల్లంతు చేసే పనిలో చంద్రబాబు సర్కార్ తలమునకలు అవుతోంది.

### గత ప్రభుత్వంలో సున్నా వడ్డీ కింద రూ.4969 కోట్లు లబ్ధి

2014-19 మధ్య అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు రూ.25,571 కోట్లు రుణమాఫీ చేస్తానని చెప్పి, దారుణంగా మోసం చేసింది. వైఎస్ జగన్ అధికారం లోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో 3,86,82,882 మంది డ్వాక్రా గ్రూప్ లబ్ధిదారులకు దాదాపు రూ.4,969 కోట్లు సున్నావడ్డీ పథకం కింద లబ్ధి చేకూర్చారు. గత ఏడాది ఏప్రిల్ నెలలో సున్నావడ్డీ కింద వేయాల్సిన సొమ్మును జమ చేసేందుకు సిద్ధమైనా, ఎన్నికల కోడ్ వల్ల నిలిచిపోయింది. ఎన్నికలు అయిపోయిన తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ మొత్తాన్ని డ్వాక్రా గ్రూపులకు జమ చేయాల్సి ఉన్నా, నేటికీ దానిని పట్టించుకున్న పాపాన పోలేదు. ఐదేళ్ల వైఎస్ జగన్ పాలనలో చేయూత, ఆసరా, భరోసా, తోడు ఇలా అనేక పథకాలను మహిళల కోసం అమలు చేశారు. రేషన్ కార్డుల్లోనూ ఇంటి యజమానిగా మహిళల పేరు, పేదలకు ఇచ్చిన ఇళ్ళస్థలాలు కూడా మహిళల పేరు మీదే ఇచ్చారు. నేడు కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు మహిళలను నమ్మించి మోసం చేస్తున్నారు. సున్నావడ్డీ, కళ్యాణమస్తు వంటి పథకాలను ఎగ్గొట్టారు.

# జీఎస్టీ సేవింగ్స్‌పై ప్రచారం

**అచంటలో ట్రాక్టర్స్‌తో ర్యాలీ**


**భీమవరం, అక్టోబర్1(నినాదం):** పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలంలోని ఆచంట గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో బుధవారం ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకొల్లు ఏడిఏ పి మురళీకృష్ణ, ఆచంట ఎమ్మెల్యే పితాని తనయుడు పితాని వెంకట్ లు ముఖ్య అతిథిగా పాల్గొని ట్రాక్టర్ ర్యాలీ ప్రారంభించారు. ఆచంట గ్రామంలోని ప్రధాన రహదారులు వెంబడి ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించి అనంతరం ఇరువురు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో భాగంగా గతంలో 12 శాతం జీఎస్టీ ఉన్న వ్యవసాయ యంత్రాలు వ్యవసాయ పనిముట్లు 7 శాతం జీఎస్టీ తగ్గి 5 శాతం జీఎస్టీ తో రైతులుకి అందుబాటులోకి వస్తున్నట్లు తెలిపినారు. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు పనిముట్లపై ఇప్పుడు కేవలం ఐదు శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుందని రైతులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి



అధ్యక్షులు చిలుకూరి సీతారాం మరియు జనసేన అధ్యక్షులు జవాది బాలాజీ, ఎంపీడీవో బి ఎస్ ఎస్ కృష్ణమోహన్, ఏవో బి నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ప్రజాప్రతినిధులు రైతు సంఘం అధ్యక్షులు కూటమి నాయకులు రైతు సేవా కేంద్రం ఇన్చార్జులు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం


**ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన**



**విశాఖపట్టణం, అక్టోబర్1(నినాదం):** ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వరుణుడు ఏమాత్రం వదిలిపెట్టడం లేదు. మొన్నటి వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గక ముందే.. మరో అల్పపీడనం కదలికలు ప్రారంభించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశముందని, వచ్చే నాలుగు రోజులపాటు రెండు రాష్ట్రాల్లోనూ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. గత కొన్ని నెలలుగా ఏపీ, తెలంగాణలో వర్షాలే ప్రధాన సమస్యగా మారాయి. కాలం మారినా వానలు మాత్రం ఆగడంలేదు. కొన్నిచోట్ల కుండపోతగా కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలోని వాయుగుండం కారణంగా రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. విపత్తుల నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

# దసరారోజు రావణ దహనం

**ఉత్తరాదిలో ఏటాసందడి**



**విజయవాడ, అక్టోబర్1(నినాదం):** దసరా పండుగ హిందువులకు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఇది చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడు రావణుడిని ఓడించిన విజయాన్ని, అలాగే దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించిన విజయాన్ని గుర్తుచేస్తుంది. దసరా రోజున రావణ దహనం చేయడం, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం వంటి సంప్రదాయాలు ఉంటాయి. ఇకపోతే ప్రతి సంవత్సరం దసరా వచ్చినప్పుడు, దేశవ్యాప్తంగా రావణుడి దిష్టిబొమ్మలను దహనం చేస్తారు. ముఖ్యంగా ఉత్తరాదిలో ఢిల్లీ సహా అనేకరాష్ట్రాల్లో రావణదహనం చేస్తారు. మత విశ్వాసాల ప్రకారం, రావణుడికి పది తలలు బ్రహ్మ ఇచ్చిన వరంగా వచ్చాయి. అతను బ్రహ్మను ప్రసన్నం చేసుకోవడానికి తీవ్రమైన తపస్సు చేసి, తనను తాను పదిసార్లు శిరచ్ఛేదం చేసుకున్నప్పుడు, అతని అంకితభావానికి మెచ్చిన బ్రహ్మ అతని అపారమైన జ్ఞానం, శక్తికి చిహ్నంగా పది తలల వరం ఇచ్చారని పురాణాలు చెబుతున్నాయి. అయితే, రావణాసురుడి పది తలలు అతని 10 ముఖ్య లక్షణాలను కూడా సూచిస్తాయి. రావణుడికి ఎంత జ్ఞానం ఉన్నా.. సకల సంపదలు కలిగి ఉన్నా.. మితిమీరిన కోరికల వల్ల అతడు ఏదీ అనుభవించలేకపోయాడు. రావణుడు తన జ్ఞానం, శక్తి పట్ల గర్వపడ్డాడు, చివరికి అది అతని పతనానికి దారితీసింది. రావణుడిని దహించే సంప్రదాయం, దుష్టత్వాన్ని శిక్షించి, ధర్మాన్ని నిలబెట్టడానికి జరుగుతుంది. రావణుడు రాముడి భార్య అయిన సీతను అపహరించి, తన సొంత రాజ్యమైన లంకలో బంధించాడు. సీతను విడిపించు కోవడానికి, రావణుడిని ఓడించి, ధర్మాన్ని స్థాపించడానికి రాముడు రావణుడితో యుద్ధం చేసి అతన్ని సంహరించాడు.


# గూగుల్ డేటా సెంటర్‌ను అడ్డుకునే యత్నం

**• భూ కేసులపై సీఎం చంద్రబాబు ఆరా**

**విశాఖపట్నం, అక్టోబర్1(నినాదం):** గూగుల్ డేటా సెంటర్ కోసం భూ సేకరణలో రైతులకు తెలీకుండా కోర్టులో తప్పుడు కేసులు ఫైల్ చేసిన ఉదంతంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విశాఖ ఎయిర్ పోర్టులో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ సీఎంకు స్వాగతం పలికిన అనంతరం డేటా సెంటర్ భూసేకరణ ప్రగతిని.. ఆ ప్రాంత రైతుల అభిప్రాయాలను సీఎంకు వివరించారు. ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుకు ఆటంకాలు సృష్టించే ఆలోచనతో వైకాపా పెద్దల తరపున పని చేస్తున్న బినామీ విషయంలో గట్టి చర్యలకు సీఎం ఆదేశించారు. రైతులకు తెలీకుండా వారి పేర్లతో కోర్టులో కేసు వేయడం.. ఆ పేర్లలో మృతి చెందిన రైతు పేరు ఉండడం పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. భూములిచ్చిన రైతులకు ఉద్యోగావకాశాలు, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్, ఇళ్ల నిర్మాణానికి 3 సెంట్ల స్థలం గురించి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. భూసేకరణ ప్రాంతాల్లో ఒకసారి పరిహారం ప్రకటించిన తర్వాత దాన్ని పెంచడమనేది ఎక్కడా లేదని.. కేవలం ఇక్కడి రైతుల అభ్యర్థన దృష్టిలో ఉంచుకుని ధర పెంచామనే విషయాన్ని గ్రహించాలని సీఎం పేర్కొన్నారు. త్వరితగతిన భూ సేకరణ పూర్తి చేయాలని సూచించారు.

## 3న ఎపి కేబినేట్ భేటీ

**మోడీ పర్యటన, అమరావతిపై చర్చ**



**అమరావతి, అక్టోబర్1 (నినాదం):** ఏపీ కేబినెట్అక్టోబర్ 3వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమవ్వనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఏపీ పర్యటన, జీఎస్టీ సహా పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. ఈ నెల 16వ తేదీన ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. అనంతరం జీఎస్టీపై కర్నూలులో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా కార్యక్రమాలకు సంబంధించి మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఏపీలో నిర్వహించ నున్న జీఎస్టీ కార్యక్రమాలకు సంబంధించి కేబినెట్ సమావేశంలో మంత్రులకు దిశానిర్దేశం చేయనున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పలు సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి కేబినెట్ చర్చించనుంది. కొత్త జిల్లాల ఏర్పాటుపై కూడా ఈ సమావేశంలో చర్చిస్తారని సమాచారం. ఇటీవల పలువురు ఎమ్మెల్యేల వ్యాఖ్యలు దుమారం రేపిన నేపథ్యంలో వాటిపై, అలాగే సోషల్ మీడియా ప్రచారంపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేసే అవకాశం ఉందని సమాచారం.

## మత్స్యకారుల మెరుపు ధర్నా

**బాపట్ల, అక్టోబర్1(నినాదం):** బాపట్లలో 8 గ్రామాల మత్స్యకారులు బుధవారం మెరుపు ధర్నాకు దిగారు. బాపట్ల జిల్లా ఓడరేవులో ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ ను యథాస్థితికి తీసుకురావాలంటూ ? మత్స్యకారుల డిమాండ్ చేశారు. నిలిచిపోయిన పనులు పూర్తి చేయాలంటూ ఛలో కలెక్టరేట్ కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఛలో కలెక్టరేట్ కు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు.

## కృష్ణానదికి పెరుగుతున్న వరద

**దసరా రోజు నిర్వహించే**

**అమ్మవారి తెప్పోత్సవం రద్దు**

**విజయవాడ, అక్టోబర్1(నినాదం):** విజయవాడ ఇంద్రకీలాద్రీపై దేవీ శరన్నవరాత్రోవాలు అట్టహాసంగా కొసాగుతున్నాయి. 10వ రోజు ఇవాళ మహా నవమి పర్వదినాన మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు యాత్రికులకు దర్శనమిస్తున్నారు. కాగా దసరా ఉత్సవాల ముగింపులో భాగంగా విజయదశమి రోజున నిర్వహించే హంస వాహన తెప్పోత్సవం ఈ ఏడాది అనూహ్యంగా రద్దు చేశారు. కృష్ణా నదికి ఎగువ నుంచి భారీగా వరద వస్తున్న నేపథ్యంలో అమ్మవారి తెప్పోత్సవం నిర్వహణ అసాధ్యమని నీటి పారుదల శాఖ ఆలయ కమిటీకి సూచించింది. ప్రస్తుతం కృష్ణా నదిలోకి వరద ప్రవాహం 6.5 లక్షల క్యూసెక్కులకు మించి ఉందని.. ఇది ఇంకా పెరిగే చాన్స్ ఉందని నీటీ పారదుల శాఖ అధికారులు స్పష్టం చేశారు. రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న క్రమంలో హంస వాహన తెప్పోత్సవాన్ని ఆలయ అధికారులు రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించారు. ఇంద్రకీల్రాదిపై దసరా ఉత్సవాల ముగింపులో భాగంగా విజయదశమి రోజున నిర్వహించే హంసవాహన తెప్పోత్సవం ఈ ఏడాది రద్దు అయింది. కృష్ణా నదికి భారీగా వరద వస్తున్న తరుణంలో ఆనవాయితీగా వస్తున్న అమ్మవారి తెప్పోత్సవం నిర్వహణ అసాధ్యమని నీటిపారుదలశాఖ అభిప్రాయపడింది. తెప్పోత్సవానికి ఎన్‌వోసీ ఇచ్చేందుకు నిరాకరించింది. 2022, 2023లో కూడా దశమి రోజు వర్షం కురవడంతో తెప్పోత్సవాన్ని రద్దు చేశారు. మహా మండపంలో ఉత్సవ మూర్తులను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. గతేడాది వరద ఉద్ధృతి ఎక్కువగా ఉన్న కారణంగా నది ఒడ్డున దుర్గాఘాట్‌పై సిద్ధం చేసిన హంస వాహనంపై పూజ కార్యక్రమం మాత్రమే నిర్వహించారు. ఈ ఏడాది వరద ప్రవాహం ఆరున్నర లక్షల క్యూసెక్కులకు మించి ఉంది. ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న నేపథ్యంలో తెప్పోత్సవ నిర్వహణను అధికారులు రద్దు చేశారు.



# పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం!

ఎడిటోరియల్

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషాసురుని తరపున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఎలా పూజించినా అమ్మవారితో పాటు, ప్రకృతిని ఆరాధించడం శరన్నవరాత్రులు, దసరా విష్టతగా చెప్పుకోవాలి.

# ఆయుధ పూజకు ప్రాధాన్యం.. వాహన పూజలకూ ప్రత్యేకత

దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్థం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్థం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్ర్యం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ధి కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు. దసరా నవరాత్రులలో చివరి రోజు విజయ దశమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ దశమికి శ్రవణా నక్షత్రంతో కలిస్తే విజయా అనే సంకేతం అని అర్థం. అందుకనే దీనికి 'విజయదశమి అనే పేరు వచ్చింది. ఇలా నవరాత్రులు భక్తీ శ్రద్దలతో అమ్మవారిని పూజించి అమ్మ దయకు పాత్రులవుతారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే భావిస్తారు అమ్మవారు భక్తులు .



# శమయతే పాపం... శమీ వృక్ష ప్రత్యేకత

***శమీ శమయతే పాపం, శమీ శత్ర వినాశినీ, అర్జునస్య ధనుర్ధారీ, రామస్య ప్రియదర్శినీ, ' ...భారత, రామాయణాది పౌరాణిక గాధలలో శమీ వృక్షానికి విశేష ప్రాధాన్యత కల్పించ బడింది. శమీకే "అపరాజిత " అనిపేరు. అంటే ఓటమి నెరుగని మాతయని అర్థం. అమెయే విజయ, నామాంకితయైన జగజ్జనని, అపరాజితా దేవి. విజయానికి అధిదేవత.***



శరన్నవరా త్రి వేడుకలలో భాగంగా, దుర్గా మాతను తొ మ్మిది రోజులుగా కొలిచి నట్లయితే సర్వ శక్తులు సమకూరి, విజయ దశమినాడు విజయం చేకూర గలదని భక్తుల, ఆధ్యాత్మిక కార్యానురక్తుల ప్రగాఢ విశ్వాసం. అందులకై దసరా నవరాత్రి ఉత్సవాలలో ముగింపుగా విజయ దశమి పర్వ దినాన శమీ (జమ్మి) వృక్షాన్ని పూజించి, సర్వాభీష్ట సిద్ధికై ప్రార్ధించడం ప్రాచీన కాలంనుండి అనుసరిస్తున్న సత్సాంప్రదాయం. పూర్వకాలంలో రాజులు తమ విజయ యాత్ర సన్నాహక కార్యక్రమాలుగా ' ' అగ్నిపూజ, గుర్రాలు , ఏనుగులు ' ' మొదలైన వాటికి కొన్ని ఆర్చనలు చేయడాన్ని ఆచరించారు. దానిలో భాగంగానే శమీవృక్ష పూజ చేసి, యుద్దానికి వెళ్ళేవారు. సంబంధిత కొన్ని విశేషాలను కాళిదాసు రఘువంశ మహా కావ్యమందు నాలుగవ సర్గలో సూచించారు. యజ్ఞ యాగాదులలో ఉపయుక్త శ్రౌతాగ్నిని మధించుటకై , జమ్మి కొమ్మ అవసరమైంది. అరనులలో ఆడుగు కర్ర జమ్మికర్ర. పై కర్ర రావి కర్ర వాడతారు. జమ్మిని స్త్రీ లింగంగా, రావిని పుం లింగంగా ( శమింతా, అశ్వత్థ:) అని ఆర్యులు పేర్కొన్నారు. అగ్ని శమీ గర్భాన కలదని ( శమీ గర్భా దగ్నిం మంధతి) అని శ్రుతి వచనం, కనుకనే శమీ పూజకు ప్రాధాన్యత ఏర్పడింది. విజయ దశమి నాడు శమీవృక్షాన్ని పూజించే క్రమంలో రామార్జున గాధలను స్మరించే సంప్రదాయం ఉంది. రాముడు , రావణునిపై విజయం సాధించిన దినంగా , పాండవులు వనవాసం వెళుతూ, శమీవృక్షం పైనుండి తమ ఆయుధాలను తిరిగి పొంది కౌరవులను జయించిన దినంగా విజయ దశమికి ప్రత్యేకత ఉంది. అర్జునినితో కూడిన పాండవులు అజ్ఞాత వాసం వెళ్ళే సమయాన తమ అస్త్ర శస్త్రాలను శమీ వృక్షంపై నిక్షేపించినట్లు భారత కథనం. శమీవృక్షం లేదా జమ్మి చెట్టు లను మాగ్నోలియో పైటా తరగతికి, ప్రోసో పిస్ జాతికి , ఫాబేసి కుటుంబానికి చెందినది. దీని శా స్త్రీయ నామం ప్రోసోపిస్ సైసిజెరా. వైదిక భాషలో "ఆరణి" అని పిలుస్తారు. అగ్నిని ఉద్భవిం చేందుకు కాష్టాంతరంచే మధింప యోగ్యమైన దారువు అని "ఆరణి" ' అర్థం. జమ్మి ఆకుల పసరు తీసి, పుళ్లకు రాస్తే కుష్టు వ్యాధి నశిస్తుందని, జమ్మి పూలను చక్కెరతో కలిపి సేవించడం వల్ల గర్భ స్రావం కాకుండా నిరోధించ బడుతుందని , జమ్మి చెట్టు బెరడు దగ్గు ఆస్తమా వ్యాధులకు ఔషధంగా పని చేస్తుందని ఆయుర్వేద వైద్యులు చెపుతారు. విజయ దశమి సాయంత్రం శమీవృక్షం వద్ద ఆపరా జితను పూజించి "శమీ శమయతే పాపం శమీ లోహిత కంటకా, ధారిణ్య అర్జున బాణానాం రామస్య ప్రియ వాదినీ , కరిష్యమాణ యాత్రాయాం యథా కాలం సుఖం మయా , తత్ర నిర్విఘ్న కర్తీత్వం భవ శ్రీరామ పూజితే," అని చిట్టీలపై రాని జమ్మి చెట్టు కొమ్మలకు తగిలిస్తే, దీని వల్ల అమ్మవారి కృపతో పాటు శని దోష నివారణ కాగలదని విశ్వాసం. మహారాష్ట్రులు శమీ వృక్షానికి తోడు పలాశ (మోదుగ) పత్ర పూజా చేస్తారు. హిందువుల శుభాశుభ కర్మలలో మోదుగ ప్రమేయం అధికం. ఉపనయనాలో వటువులు భిక్షా సమయాన ధరించేది పలాశ దండం, కాశీకి వెళ్ళి వచ్చిన నైష్టీకులు మోదుగ ఆకుల విస్తళ్ళలో నే భోజనం చేసే వారు. పలా శప త్రాలను పోలిన బంగారు చిన్నచిన్న ఆకులను చేయించి , దేవు ళ్ళకు , స్నేహితులకు , బంధువులకు ఇవ్వడం విజయ దశమినాటి మహా రాష్ట్ర ప్రజల ఆచారం.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు



**నేటితో ముగియనున్న శరన్నవరాత్రులు**

అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింప జేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పలు రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, శక్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి.శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.

# మహాత్ముడి మార్గం... సత్యం, అహింసలతో మలిచిన విప్లవం



**విప్లవాత్మక ఉద్యమ నాయకత్వానికి పునాది**

**గాంధీ సత్యాగ్రహ స్ఫూర్తి**

మోహన్ దాస్ కరంచంద్ గాంధీ భారత స్వాతంత్ర్య పోరాటంలో కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా నైతిక, ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు. 1869 అక్టోబరు 2న గుజరాత్ రాష్ట్రంలోని పోర్ బందర్ పట్టణంలో జన్మించిన గాంధీ బాల్యం నుండే సత్యం, నియమ శీలత, త్యాగం వంటి విలువలతో పెరిగాడు. తల్లి పుత్లీబాయి భక్తి శ్రద్ధలతో నిండిన స్త్రీ కాగా తండ్రి కరంచంద్ కఠిన నైతిక విలువలతో కూడిన పరిపాలకుడు. ఈ ఇద్దరి ప్రభావం గాంధీ జీవనంలో లోతైన ముద్ర వేసింది. చిన్ననాటి నుంచి ఉపవాసం, నియమాలు, నిజాయితీ పట్ల అతనికి ఉన్న ఆకర్షణ తరువాతి కాలంలో ఒక విప్లవాత్మక ఉద్యమ నాయకత్వానికి పునాదిగా నిలిచింది. విద్యాభ్యాసం పూర్తి చేసిన తరువాత 1888లో గాంధీ లండన్ వెళ్లి న్యాయ విద్యాభ్యాసం చేశాడు. అక్కడ పాశ్చాత్య సంస్కృతి ఆకర్షించినప్పటికీ త్వరగానే తన భారతీయ మూలాలను గుర్తించి సాదాసీదా జీవనం, ఆచరణాత్మక ధర్మం వైపు మొగ్గు చూపాడు. 1891లో న్యాయవాది పట్టా పొంది స్వదేశానికి వచ్చినా, వృత్తిలో స్థిరపడలేక 1893లో దక్షిణాఫ్రికాకు వెళ్ళాడు. అక్కడే అతని జీవితం కొత్త మలుపు తిరిగింది.

పీటర్ మారిట్జ్ బర్గ్ రైల్వే స్టేషనులో వర్ణ వివక్ష కారణంగా ట్రైన్ లోంచి బయటికి తోసేయ బడిన అవమానం గాంధీ మనసును కలచివేసింది. ఆ అవమానం ఆయనను ఒక న్యాయవాది నుంచి సామాజిక పోరాట యోధుడిగా మలిచింది. 1894లో నటాల్ ఇండియన్ కాంగ్రెస్ స్థాపించి భారతీయుల హక్కుల కోసం పోరాడాడు. ఇరవై సంవత్సరాల పాటు దక్షిణాఫ్రికాలో అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను ప్రయోగించి వర్ణ వివక్ష వ్యతిరేకంగా సమూహాలను ఏకం చేశాడు. ఈ అనుభవమే భారత స్వాతంత్ర్య పోరాటంలో తరువాత ఆయన ఆయుధంగా మారింది. 1915లో స్వదేశానికి తిరిగి వచ్చిన గాంధీ గోపాలకృష్ణ గోఖలే సూచనల మేరకు ముందుగా భారతీయ సమాజ స్థితిగతులను సమీక్షించాడు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించడానికి స్థానిక సమస్యలతో ప్రారంభించాడు. 1917లో బీహార్ చంపారన్‌లో రైతుల సమస్యలు పరిష్కరించడానికి మొదటి సత్యాగ్రహాన్ని చేపట్టాడు. అదే తరువాత అహ్మదాబాద్ మిల్లు కార్మికుల సమ్మె, ఖేదా రైతుల సత్యాగ్రహంతో కొనసాగింది. ఈ చిన్నచిన్న ఉద్యమాల ద్వారా ప్రజలు గాంధీ అహింసా మార్గం పట్ల నమ్మకం పెంచుకున్నారు. 1919లో రౌలట్ చట్టాల వ్యతిరేకంగా ఉద్యమం దేశ వ్యాప్తంగా ఉద్ధృతమైందీ, అదే సమయంలో అమృత్‌సర్‌లో జలియన్ వాలా బాగ్ నరమేధం చోటు చేసుకుంది. జనరల్ డయర్ ఆదేశాలతో వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఈ ఘటన గాంధీ మనసును కుదిపేసి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ఆయన పోరాటాన్ని మరింత దృఢం చేసింది. 1920లో సహకార నిరాకరణ ఉద్యమం ప్రారంభమైంది. లక్షలాది మంది ప్రజలు ప్రభుత్వ ఉద్యోగాలను, పాఠశాలలను, కోర్టులను వదిలి ఉద్యమంలో చేరారు. విదేశీ వస్తువులను దహనం చేసి స్వదేశీ వస్తువులకు ప్రాధాన్యం ఇచ్చారు. సుమారు రెండు కోట్ల మంది ప్రత్యక్షంగా ఇందులో పాల్గొన్నారు. అయితే 1922లో చౌరి చౌరా ఘటనలో హింస చెలరేగడంతో గాంధీ ఉద్యమాన్ని నిలిపి వేయడం ఆయన అహింస పట్ల నిబద్ధతకు నిదర్శనం. 1930లో ఉప్పు సత్యాగ్రహం గాంధీ జీవితంలో ఒక ముఖ్య ఘట్టం. సబర్మతి ఆశ్రమం నుంచి 78 మంది అనుచరులతో కలిసి 240 మైళ్ళ దూరం నడిచి డాండీ తీరంలో ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించాడు. ఈ సంఘటన అంతర్జాతీయంగా విస్తృతంగా చర్చకు దారితీసింది. అరవై వేల మందికి పైగా జైలుకు వెళ్ళారు. గాంధీ ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. 1931లో లండన్ రౌండ్ టేబుల్ సమావేశానికి వెళ్లి భారత స్వాతంత్ర్య సమస్యను ప్రపంచ వేదికపై ఉంచాడు.రెండో ప్రపంచ యుద్ధ కాలంలో 1940లో వ్యక్తిగత సత్యాగ్రహాన్ని చేపట్టి బ్రిటిష్ పాలనను సవాలు చేశాడు. 1942లో బాంబేలో భారత్ విడిచిపో ఉద్యమానికి పిలుపు నిచ్చాడు. ఈ ఉద్యమంలో లక్షలాది మంది జైలు పాలై వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. చరిత్రకారుల అంచనా ప్రకారం దాదాపు పదివేల మంది ఈ ఉద్యమంలో మరణించగా, లక్షన్నర మందికి పైగా జైలు శిక్షలు అనుభవించారు. ఈ సంఘటనలు స్వాతంత్ర్యానికి దారితీసే మార్గాన్ని వేగవంతం చేశాయి. 1947లో భారత్ స్వాతంత్ర్యం పొందినప్పటికీ దేశ విభజన గాంధీని తీవ్రంగా కలచి వేసింది. మత హింస ఆగిపోవాలని ఆయన నిరంతరం ఉపవాసాలు చేశాడు. చివరి వరకు ప్రజలను శాంతి, సామరస్య మార్గంలో నడిపించడానికి కృషి చేశాడు. కానీ 1948 జనవరి 30న నాథూరామ్ గోడ్సే కాల్పులకు బలై ప్రాణాలు కోల్పోయాడు. ఆయన మరణం కేవలం భారత దేశానికే కాకుండా మానవ జాతికే ఒక దారుణ నష్టమైంది.

గాంధీ ఆలోచనలు కేవలం రాజకీయాలకే పరిమితం కాలేదు. స్వదేశీ, ఖాదీ ప్రోత్సాహం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాడు. స్వావలంబన, స్వచ్ఛత, క్రమశిక్షణ ఆయన ఆర్థిక ఆలోచనల కేంద్రము. ఆయన ఆశ్రమాలుసబర్మతి, వర్ధాసామాజిక సమానత్వానికి ప్రతీకలు. దళితుల హక్కుల విషయంలో అంబేద్కర్‌తో విభేదాలు ఉన్నప్పటికీ, చివరికి పూణే ఒప్పందం ద్వారా ఒక పరిష్కారం సాధించాడు. గాంధీ, రవీంద్రనాథ్ టాగోర్ మధ్య లేఖల మార్పిడి ఆయన మేధో గంభీరతను చూపిస్తుంది. టాగోర్ గాంధీని "మహాత్మా" అని మొదటగా సంబోధించగా, గాంధీ టాగోరును "గురుదేవ్" అని గౌరవించాడు. ఈ ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నా పరస్పర గౌరవం కొనసాగింది.


**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**
**9440595494**

# కోడి గుడ్డుతో ప్రయోజనం



మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరో గ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్-ఎ, కాల్షియం, ఐరన్, విటమిన్-డి, విటమిన్ బి6, విటమిన్ బి 12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.
2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.
4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.
5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-ఎ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.
6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.
7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది.



## సహజసిద్ధమైన...
# అందమే మేలు

**ఒకటికి రెండుసార్లు ఆలోచించి.. పిజ్జాబర్గర్లు తెప్పించుకుంటాం. బయటి నీళ్లు తాగుతున్నప్పుడు సకల జాగ్రత్తలు తీసుకుంటాం. కాలుష్యాన్ని అధిగమించడానికి.. మాస్క్ వేసుకుంటాం. కాయగూరలు కొంటున్నప్పుడు సేంద్రియ పద్ధతిలో పండించారా, రసాయన ఎరువులు వాడారా అన్నదీ గమనిస్తాం. కానీ, శరీరంలో అతిపెద్ద అవయవమూ, అత్యంత కీలకమూ అయిన చర్మాన్ని మాత్రం దాని ఖర్మకే వదిలేస్తాం. విష పదార్థాలు, హానికర రసాయనాలు కలగలిసిన కాస్మోటిక్స్‌ను ముఖానికి అద్దుకుంటాం, ఒళ్లంతా పూసుకుంటాం. ఈ అవగాహన రాహిత్యానికి మూల్యం చెల్లించాల్సిందే అంటున్నారు వైద్య నిపుణులు.**

అందానికి ప్రాధాన్యం పెరిగిపోతున్నది. ఎవరికివారు ఆకర్షణీయంగా కనిపించే ప్రయత్నం చేస్తున్నారు. మరింత నిగారింపు కోసం తహతహలాడుతున్నారు. మచ్చలు, గాయాల తాలూకు గుర్తులు మేకప్ చాటున దాచిపెట్టేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. అంత వరకూ ఫర్వాలేదు. ఆ పరుగులో.. హానికర రసాయనాలను ఆశ్రయిస్తున్నారు. సున్నితమైన చర్మాన్ని సమస్యల్లో పడేస్తున్నారు. ఈ ధోరణి ప్రమాదకరం అంటున్నారు వైద్య నిపుణులు. కొన్నిరకాల సౌందర్య ఉత్పత్తులు ప్రాణాంతకంగా మారుతున్నాయని గుర్తుచేస్తున్నారు. ఓ నలభై యాభై ఏండ్ల క్రితం.. మనకు అందుబాటులో ఉన్న సౌందర్య ఉత్పత్తులే తక్కువ. ఉన్నా, అందులో రసాయనాల మోతాదు మరీ తక్కువ. ఇంట్లోనే.. పసుపు, చందనం, తులసి, వేప, తేనె తదితర సహజసిద్ధ దినుసులతో సిద్ధం చేసుకునేవారు.

**పారాబెన్స్...** వీటి లక్ష్యం కూడా వివిధ ఉత్పత్తుల జీవితకాలాన్ని పెంచడమే. పారాహైడ్రాక్సిబెంజోయిక్ యాసిడ్.. సంక్షిప్త నామమే పారాబెన్స్. ఇందులో బ్యుటైల్‌పారాబెన్, మెథైల్‌పారాబెన్, ప్రొపైల్‌పారాబెన్.. తదితర రకాలున్నాయి. వీటి అవలక్షణాలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయి. ఓ బ్రిటిష్ బృందం ఇరవైమంది మహిళలపై అధ్యయనం చేసినప్పుడు.. పందొమ్మిది మంది ఛాతీ కణజాలంలో పారాబెన్స్ ఆనవాళ్లను గుర్తించారు. కాస్మోటిక్స్‌ను శరీరానికి పూసుకున్నప్పుడు.. అవి నేరుగా చర్మ రంధ్రాల్లోకి వెళ్లి తిష్ఠ వేస్తాయి. ఇలా పేరుకుపోయి ఏదో ఒక దశలో క్యాన్సర్‌కు దారితీస్తాయని నిపుణుల అంచనా. అక్కడితో ఆగకుండా ఈస్ట్రోజెన్ హార్మోన్లను ప్రభావితం చేసి.. సంతాన సాఫల్యతనూ దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నారు. క్రమంగా చర్మ రోగ నిరోధక శక్తిని నిర్వీర్యం చేసినా ఆశ్చర్యపోవాల్సిన పన్లేదు. ఒవేరియన్ క్యాన్సర్ ముప్పునకు కారణమైన రసాయనాల్లో ఇదీ ఒకటి. క్రీమ్స్, మాయిశ్చరైజర్స్‌లోనూ పారాబెన్స్ ఆనవాళ్లు ఉంటాయి. ఈ దుష్ఫలితాల కారణంగా కొన్ని కాస్మోటిక్స్ కంపెనీలు ఇటీవలి కాలంలో పారాబెన్ ఉపయోగించని మేకప్ క్రీమ్స్‌ను అందుబాటులోకి తెస్తున్నాయి. ఎంతోకొంత ఊరటనిచ్చే విషయమిది.

**మెర్క్యురీ - స్టెరాయిడ్స్- బెంజిన్...** కొందరికి రంగు పిచ్చి. తెల్లగా ఉండటమే అందం అనుకుంటారు. చామనఛాయను చిన్నచూపు చూస్తారు. నిగారింపు కోసం ఎంతైనా ఖర్చు చేస్తారు. ఎన్ని ప్రమాదకర చికిత్సలకైనా సిద్ధపడతారు. దీనికి తగినట్టు కార్పొరేట్ శక్తులు కొత్త కొత్త ఉత్పత్తులతో రంగప్రవేశం చేస్తున్నాయి. స్కిన్ వైట్నింగ్ క్రీమ్స్‌లో మెర్క్యురీ వల్ల చర్మ క్యాన్సర్లు చుట్టుముట్టే అవకాశాలున్నాయి. స్టెరాయిడ్స్ దెబ్బకు చర్మకణాలు శిథిలం అవుతాయి. ఈ సౌందర్య సాధనాలు కొంత చవకైనవే కావడంతో.. మధ్యతరగతి ఎగబడి కొంటున్నది. చాలా ఉత్పత్తుల మీద.. తయారీలో ఏయే రసాయనాలు వాడిందీ కచ్చితంగా తెలియజేయడం లేదు. తెలిసినా అర్థం చేసుకునే శక్తి చాలామందికి ఉండదు. అందులోనూ, ఒకటి రెండు రోజుల్లోనే చర్మాన్ని తెల్లబరిచే క్రీమ్స్‌లో మెర్క్యురీ, స్టెరాయిడ్స్ విచ్చలవిడిగా వాడుతుంటారు. చర్మ చికిత్సలలో వాడే కార్టికోస్టెరాయిడ్స్ అయితే మరింత ప్రమాదకరం.... పలు రకాల మేకప్ ఉత్పత్తులు, క్రీమ్స్‌లో బెంజిన్ వినియోగిస్తారు. దీనివల్ల లంగ్, బ్లాడర్ క్యాన్సర్లు వచ్చే ఆస్కారం ఉందని నిపుణుల హెచ్చరిక. రొమ్ము క్యాన్సర్, ఇతర క్యాన్సర్లకు సంబంధించి కుటుంబ నేపథ్యం ఉన్నవారు పారాబెన్స్, ట్రైక్లోసన్ ఉన్న ఉత్పత్తులకు సాధ్యమైనంత దూరం ఉండాలి. ట్రైక్లోసన్, టాల్కమ్ పౌడర్‌ల వల్ల క్యాన్సర్ వ్యాధుల ముప్పు పొంచి ఉన్నట్టు ఇప్పటికే స్పష్టమైన ఆధారాలున్నాయి. మిగిలినవన్నీ ప్రాథమికమైన అంచనాలే. ఒకటిరెండు రసాయనాలపై జరిగిన పరిమిత ప్రయోగాలే. కొంతమంది ఒకే ఉత్పత్తిని వాడతారు. మరికొందరు రెండుమూడు ఉత్పత్తులనూ ఎంచుకుంటారు. ప్రస్తుత అధ్యయనాలన్నీ.. ఒకే ఉత్పత్తిపై, ఒకే రకమైన రసాయనంపై జరిగినవే. ఒకే వ్యక్తి రెండుమూడు ఉత్పత్తులు వాడినప్పుడు.. దేని కారణంగా క్యాన్సర్ వచ్చిందన్న కోణంలో ప్రయోగాలు జరగాల్సి ఉంది. ఇక, సన్‌స్క్రీన్ లోషన్ విషయంలో మాత్రం ఎలాంటి భయాలు అవసరం లేదని నిపుణులు హామీ ఇస్తున్నారు.

**టాల్కమ్ పౌడర్...** మొహానికి అద్దుకునే పౌడరుకు 'టాల్కమ్ పౌడర్' అని పేరు రావడానికి కారణం.. అందులోని టాల్కమ్. దీని చెడు ప్రభావం గురించి ప్రపంచానికి పెద్దగా తెలియదు. దీంతో యథేచ్ఛగా వాడుతున్నారు. మొహానికే కాదు, ఒళ్లంతా పూసుకుంటున్నారు. టాల్కమ్ ఉత్పత్తుల వల్ల ఒవేరియన్ క్యాన్సర్ రిస్క్ ఎక్కువ. అందులోనూ ఈ పౌడర్‌ను పిల్లల విసర్జక అవయవాల దగ్గర, మహిళల జననాంగాల చుట్టుపక్కల అద్దుకోవడం మరీ ప్రమాదకరం. వీలైనంతవరకూ, టాల్క్ రహిత పౌడర్స్‌నే ఎంచుకోవాలి. టాల్కమ్ పౌడర్ చర్మాన్ని నునుపుగా ఉంచుతుంది, చెమటను పీల్చుకుంటుంది. ఇందులో మెగ్నీషియం, సిలికాన్ మొదలైన రసాయనాలు ఉపయోగిస్తారు. దీనిలోని ఆస్బెస్టాస్ క్యాన్సర్‌కు దారితీస్తుందని నిపుణుల హెచ్చరిక. తరచూ పీల్చుకోవడం వల్ల ఊపిరితిత్తుల సమస్యలూ రావచ్చు. తగిన జాగ్రత్తలు తీసుకోవడం మేలు.

**అవని**

- ఎక్కువ గాఢత కలిగిన క్రీమ్స్ వాడకూడదు.
- సున్నితమైన చర్మం ఉన్నవారు రసాయన లేపనాల జోలికి వెళ్లకపోవడమే మంచిది.
- క్యాన్సర్ రిస్క్ ఉన్న కుటుంబాలకు చెందినవారు 'పారాబెన్ ఫ్రీ' ఉత్పత్తులను ఎంచుకోవాలి.
- సాధ్యమైనంత వరకు మేకప్ నామమాత్రంగా ఉంటేనే మంచిది.
- లోదుస్తులు ధరించే చోట టాల్కమ్ పౌడర్ వేసుకోకూడదు.
- టాల్క్‌ఫ్రీ పౌడర్స్ ఉత్తమం.
- చిన్నపిల్లలకు శరీరం మొత్తం పౌడరు వేయకూడదు.
- ఆర్గానిక్ ఉత్పత్తులు సురక్షితం.
- రోజంతా మేకప్‌లో ఉండాలనుకోవడం సరికాదు.
- నెయిల్ పాలిష్‌లో కూడా రసాయనాలు ఉంటాయి. సాధ్యమైనంత వరకు కుడిచేతికి పెట్టుకోకపోవడమే మంచిది.
- కాటుక, తిలకం విషయంలోనూ ఆర్గానిక్ ఉత్పత్తులే మేలు.

# ఆలూ బ్రెడ్ బజ్జీ



**కావలసిన పదార్థాలు :** బ్రెడ్ ముక్కలు: నాలుగు, శనగ పిండి: ఒక కప్పు, ఆలుగడ్డలు: రెండు (పెద్దవి), ఉల్లిగడ్డ: ఒకటి, వెల్లుల్లి రెబ్బలు: నాలుగు, పచ్చిమిర్చి: రెండు, కరివేపాకు: ఒక రెబ్బ, కొత్తిమీర తురుము: కొద్దిగా, వాము: అర టీస్పూన్, వంటసోడా: చిటికెడు, ఉప్పు: తగినంత, పసుపు: పావు టీస్పూన్, జీలకర్ర, ఆమ్‌చూర్, మిరియాల పొడి, కారం, చాట్ మసాలా, ధనియాల పొడి: అర టీస్పూన్ చొప్పున, నూనె: వేయించడానికి సరిపడా, టమాట సాస్, గ్రీన్ చట్నీ: రెండు టేబుల్ స్పూన్ల చొప్పున.

**తయారీ విధానం :** ఆలుగడ్డను ఉడికించి పొట్టుతీసి మెత్తగా మెదపాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి ఒక టేబుల్ స్పూన్ నూనె వేసి.. వేడయ్యాక జీలకర్ర, సన్నగా తరిగిన వెల్లుల్లి, ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి, కరివేపాకు వేయాలి. బాగా వేగాక ఆలుగడ్డ ముద్ద, కారం, పసుపు, చాట్‌మసాలా, ధనియాల పొడి, మిరియాల పొడి, ఆమ్‌చూర్, ఉప్పు వేసి కలగలిపి.. తక్కువ మంటపై కలుపుతూ అయిదు నిమిషాలు వేయించాలి. చివరగా కొత్తిమీర తురుము వేసి దించేయాలి. ఒక గిన్నెలో శనగపిండి, వాము, ఉప్పు, వంటసోడా వేసి తగినన్ని నీళ్లు పోసి జారుగా కలపాలి. బ్రెడ్ ముక్కల అంచులు తీసేయ్యాలి. ఒక్కో బ్రెడ్ ముక్క తీసుకుని ఒకవైపు గ్రీన్ చట్నీ, టమాట సాస్ రాసి పైనుంచి ఆలుగడ్డ మిశ్రమం పెట్టి ఒకదానిపై ఒకటి జోడించి నాలుగు ముక్కలుగా కత్తిరించాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడి చెయ్యాలి. ఆలుగడ్డ మిశ్రమం కూరిన బ్రెడ్ ముక్కల్ని శనగపిండి మిశ్రమంలో ముంచి.. కాగిన నూనెలో రెండువైపులా కాల్చుకుంటే వేడివేడి ఆలూ బ్రెడ్ బజ్జీ సిద్ధం.

# విటమిన్ బి12 పై నిర్లక్ష్యం వద్దు..



**విటమిన్ బి12 మన శరీరానికి చాలా ముఖ్యం. మన శరీరానికి రోజుకు 2.4 మైక్రోగ్రాముల విటమిన్ బి12 అవసరం. ఇది మనలో ఏమాత్రం తగ్గినా శరీరాన్ని మొత్తం తీవ్రమైన ప్రమాదంలో పడవేస్తుంది. సాధారణ నాడీ వ్యవస్థ పనితీరుకు శరీరానికి అవసరమైన 8 బి విటమిన్లలో బి12 ఒకటి. విటమిన్ బి12 మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తుల నుండి మాత్రమే లభిస్తుంది. ఎందుకంటే మొక్కలు దానిని ఉత్పత్తి చేయవు. కొన్నిసార్లు విటమిన్ బి12 లోపం లక్షణాలు శరీరంలో కనిపిస్తాయి. విటమిన్ బి ఉన్నవారు తమ కాళ్లను వెడల్పుగా ఉంచి నడుస్తారు. ఈ రకమైన నడక ఇతర ఆరోగ్య సమస్యలలో కూడా కనిపిస్తుంది. అయినప్పటికీ విటమిన్ బి లోపం పరిధీయ నరాలకు హాని కలిగిస్తుంది. ఇది వ్యక్తి కదలికను ప్రభావితం చేస్తుంది. పాదాలు, అవయవాలలో తిమ్మిరి కూడా బి లోపం వల్ల వస్తుంది. ఇంకా నాలుక వాపు అనేది విటమిన్ బి లోపం ప్రారంభ సంకేతం. నేరుగా నాలుక పొడవునా పుండ్లు, వాపు కూడా విటమిన్ బి లోపానికి సంకేతం. దీంతో నాలుక ఎరుపు రంగులోకి మారుతుంది. విపరీతమైన నొప్పితో ఇబ్బందిపడతారు. విటమిన్ బి లోపం నరాలవ్యాధికి సంబంధించినది. 2018లో నిర్వహించిన ఓ అధ్యయనంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అధ్యయనం మేరకు.. ఇది చదివిన వ్యక్తి జ్ఞాపకశక్తి కోల్పోయినట్లే.**

**మార్కెట్**

## సెప్టెంబర్‌లో 15 శాతం
# తగ్గిన ఆటో మొబైల్ సేల్స్

సెప్టెంబర్‌లో రిటైల్ ఆటోమొబైల్ సేల్స్ దాదాపు 13శాతం పడిపోయాయి. పండుగ సీజన్‌కు ముందు నెలాఖరు నాటికి డిమాండ్ మొదలైంది. దాంతో ఆటో కంపెనీలకు ఊరట కలుగడంతో పాటు అక్టోబర్‌పై ఆశలను రేకెత్తించింది. వాహన్ పోర్టల్ డేటా ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నాటికి మొత్తం 1.51 మిలియన్ వాహనాలు నమోదయ్యాయి. గత సంవత్సరం ఇదే సమయంలో 1.74 మిలియన్ యూనిట్లతో పోలిస్తే ఇది 13.28 శాతం తగ్గింది. ఈ గణాంకాలు రిజిస్ట్రేషన్స్ మాత్రమే ప్రతిబింబిస్తాయని.. పూర్తి డెలివరీల వివరాలు కొద్దిరోజుల తర్వాత మాత్రమే తెలుస్తుందని ఆటో పరిశ్రమ నిపుణులు తెలిపారు. సెప్టెంబర్ తొలి మూడువారాల్లో కొనుగోళ్లు మందగించాయి. పండుగ ఆఫర్లు, జీఎస్టీ రేట్లలో మార్పుల్లో స్పష్టత కోసం కొనుగోలుదారులు వాహనాలను కొనుగోలు చేయకుండా నిరీక్షించినట్లుగా పరిశ్రమ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో పితృపక్షాలు సైతం షాపింగ్‌ను ప్రభావితం చేసిందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 22న నవరాత్రుల ప్రారంభం నుంచే మార్కెట్‌లో సందడి కనిపించిందని.. జీఎస్టీ సంస్కరణలతో ధరలు సైతం తగ్గడంతో షోరూమ్స్ సందడిగా కనిపించినట్లు మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా ప్యాసింజర్ కార్లు, ద్విచక్ర వాహనాల విభాగాల షోరూమ్‌ల్లో కస్టమర్ల రద్దీ, బుకింగ్‌లు, ఎక్వైరీలు పెరిగాయి. దేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి సెప్టెంబర్ 22 నుంచి 25 మధ్య కేవలం నాలుగు రోజుల్లో 75వేల వాహనాలను విక్రయించింది. మారుతి ఆగస్టు నెల మొత్తంలో సుమారు 1.35లక్షల యూనిట్లను విక్రయించింది. నెలాఖరు నాటికి డిమాండ్ ఎంత వేగంగా పెరిగిందో గణాంకాలు చెబుతున్నాయి. గత సంవత్సరం అక్టోబర్‌లో నవరాత్రి వేడుకలు ప్రారంభం కాగా.. పండుగల ప్రభావం సెప్టెంబర్‌లో కనిపించలేదు. ఈ సంవత్సరం సెప్టెంబర్ చివరి వారంలో డిమాండ్ కనిపించింది. ఇక రాబోయే నెలల్లో అమ్మకాలు జోరుగా సాగుతాయని ఆటోమొబైల్ ఇండస్ట్రీ భావిస్తున్నది. అక్టోబర్‌లో పండుగలు కొనసాగనున్నాయి. ఆ తర్వాత పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవుతుంది. పెట్రోల్ కార్లపై (1200సీసీ వరకు), డీజిల్ కార్లపై (1500 సీసీ వరకు) 18శాతానికి జీఎస్టీ తగ్గింది. అంతకంటే ఎక్కువ సీసీ కలిగిన వాహనాలపై 40శాతం.. ఇక ఎలక్ట్రికల్ వాహనాలపై కేవలం 5శాతం జీఎస్టీ పరిమితం చేయడంతో పరిశ్రమకు ఊతమిస్తుందని ఆటో ఇండస్ట్రీ భావిస్తున్నది.

# పండుగల వేళ పెరిగిన గ్యాస్ ధర



గ్యాస్ ధరలు వినియోగదారులకు షాక్ ఇచ్చాయి. పండుగ వేళ గ్యాస్ భారం స్వల్పంగా పెరిగింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచినట్లు చమురు మార్కెటింగ్ కంపెనీలు తాజాగా ప్రకటించాయి. 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధరను రూ.15.50 మేరకు పెంచినట్టు ప్రకటించాయి. దాంతో వాణిజ్య సిలిండర్ ధర రూ.1595.50కి పెరిగింది. కీలక పండుగలకు ముందు వాణిజ్య సిలిండర్ గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడే హోటల్స్, రెస్టారెంట్లతో పాటు పలు రంగాలను ప్రభావితం చేయనున్నది. సవరించిన రేట్ల ప్రకారం.. 19 కిలోల వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.15.50 పెరగ్గా.. ఢిల్లీలో, 19 కిలోల వాణిజ్య సిలిండర్ రూ.1,595.50 పెరిగింది. దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో రూ.1,547, చెన్నైలో రూ.1,754, కోల్‌కతాలో రూ.1,700కి పెరిగింది. ఇక 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు లేదు. దాంతో గృహ గ్యాస్ వినియోగదారులకు ఊరట లభించినట్లయ్యింది. ప్రస్తుతం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర ముంబయిలో రూ.852.50, ఢిల్లీలో రూ.853, చెన్నైలో రూ.868.50, కోల్‌కతాలో రూ.879, హైదరాబాద్‌లో రూ.925గా ఉన్నది. వాస్తవానికి వాణిజ్య అవసరాల కోసం వినియోగించే సిలిండర్‌ల ధరలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రతి నెలా ఒకటో తేదీన మార్పులు చేస్తుంటాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ఇంధన ధరలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ, ప్రభుత్వ విధానాలు, పన్ను విధానంలో మార్పు లు, డిమాండ్ సరఫరాల్లో సీజనల్ మార్పులు, భౌగోళిక రాజకీయ అంశాలు, ఆయిల్ కంపెనీలు ఖర్చులు ఆదాయం తదితర అంశాల ఆధారంగా సిలిండర్ ధరల్లో మార్పులు చేస్తూ వస్తాయి. అయితే, మార్కెట్ ఒడిదుడుకుల ప్రభావం సామా న్యులపై పడకుండా ప్రభుత్వం గృహవినియోగ సిలిండర్ల ధరలను నియంత్రిస్తుంది. డొమెస్టిక్ గ్యాస్ ధరలను ప్రభుత్వం నియంత్రిస్తుండడంతో జనాలకు ఊరట కలుగుతున్నది. అయితే, వాణిజ్య సిలిండర్ల ధరలను మాత్రం ప్రతినెలా మారుతుంటాయి. ఒక్కో సందర్భంలో ధరలు తగ్గుతుంటాయి. అయితే, గత సెప్టెంబర్‌లో ధరలు పెరిగిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ధరలు పెరగడంతో హోటల్స్, క్యాటరింగ్ సేవలు తదితర వాణిజ్య సంస్థలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని భావిస్తున్నారు. ఇవన్నీ రోజువారీ కార్యకలాపాల కోసం ఎల్‌పీజీపైనే ఆధారపడుతుంటాయి. సిలిండర్ ధర పెరగడంతో ఈ వ్యాపారాల నిర్వహణ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఖర్చులను వినియోగదారుల నుంచి రాబట్టేందుకు ధరలను పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు.



# పండగ వేళ గుడ్‌న్యూస్

పండగ వేళ కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పనున్నట్లు తెలుస్తోంది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) సరవణ చేయనున్నట్లు తెలిసింది. నేడు ప్రధాని అధ్యక్షతన జరిగే సమావేశంలో కేంద్ర మంత్రి వర్గం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా తెలిపాయి. మంత్రివర్గం ఆమోదం తర్వాత సవరించిన డీఏ జులై 1 నుంచే అమల్లోకి రానుంది. ప్రభుత్వ నిర్ణయంతో దాదాపు కోటి మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం లభించనుంది. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జులైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జులై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. ఈ ఏడాది మార్చిలో 2శాతం పెంచింది. దీంతో డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. ఇప్పుడు ఎంత మేర పెంచుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతేడాది అక్టోబర్‌లో మాత్రం దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

# అక్టోబర్‌లో 21 రోజులు బ్యాంకులు మూసివేత




ఈ ఆర్థిక సంవత్సరంలో మరో నెల ముగిసిపోయింది. అక్టోబర్ మాసంలో దాదాపుగా 20 రోజులు బ్యాంకులు మూతపడనున్నాయి. ప్రతినెలా బ్యాంకులకు సెలవులు ఉండే విషయం అందరికీ తెలిసిందే. బ్యాంకుల సెలవులకు సంబంధించిన జాబితాను రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసింది. ఏవైనా ఆర్థిక సంబంధిత పనుల కోసం వెళ్లేవారు ఏయే రోజుల్లో బ్యాంకులు పని చేస్తాయో.. సెలవులుంటాయో తెలుసుకోవడం మంచిది. సాధారణ సెలవులతో పాటు పండుగ సెలవులు కలుపుకొని 20 రోజులు సెలవులు రానున్నాయి. అయితే, బ్యాంకులు మూసి ఉన్నా మొబైల్, ఇంటర్‌నెట్ బ్యాంక్, యూపీఐ సర్వీసులు యథావిధిగా పని చేయనున్నాయి. అయితే, కొన్ని అవసరాల కోసం తప్పనిసరిగా బ్యాంకుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. నగదు ఉపసంహరణ కోసం ఏటీఎంలు అందుబాటులో ఉండనున్నాయి. పలు బ్యాంకులు క్యాష్ డిపాజిట్ కోసం మెషిన్స్ సైతం అందుబాటులో ఉంచాయి. ఇందులో అకౌంట్‌లో డబ్బులు చేసుకునే వీలున్నది. కొన్ని సేవల కోసం బ్యాంకులకు వెళ్లే అవసరం ఉంటుంది. అలాంటి సమాచారం సెలవుల గురించి సమాచారం ఉంటే.. ముందస్తుగానే పనులు చేసుకునే వీలుంటుంది.

# ఆర్బీఐ కీలక ప్రకటన.. వడ్డీరేట్లు మరోసారి యథాతథం




పండగ వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న 5.5 శాతం రెపోరేటు కొనసాగుతుందని ప్రకటించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు రిజర్వుబ్యాంక్ మూడు విడతలుగా వడ్డీరేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. మూడు వరుస సమీక్షల్లో కలిపి ఒక్క శాతం లేదా 100 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఇప్పుడు మరో సారి యథాతథంగా ఉంచింది. కాగా, తర్వాత జరిగే అంటే డిసెంబర్ సమీక్షలో మాత్రం రెపోరేటు పావు శాతం తగ్గి 5.25 శాతానికి దించవచ్చని మార్కెగ్ వర్గాలు అంచనా వేస్తున్నారు.

**చిన్న మొత్తాలపై వడ్డీ యథాతథం...** మరోవైపు చిన్న మొత్తాలపై వడ్డీరేటును మరోసారి యథాతథంగా ఉంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అక్టోబర్ 1 నుంచి మూడు నెలల పాటు ప్రస్తు తం ఉన్న వడ్డీరేట్లు కొనసాగ నున్నాయని తెలిపింది. దీంతో చిన్న మొత్తాలపై వడ్డీరేట్లను ముట్టుకోకపోవడం ఇది ఏడోసారి కావడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు) చిన్న మొత్తాలపై వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు చేయడం లేదని ఆర్థిక మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దీంతో సుకన్య సమృద్ధి పథకం కింద వడ్డీరేటు 8.2 శాతంగాను, అలాగే పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్)పై 7.1 శా తం, పోస్టాఫీస్ పొదుపు డిపాజిట్ స్కీంపై 4 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది.

# స్థానిక సమరంలో బిజేపీ సత్తాచాటాలి





**వికారాబాద్, అక్టోబర్ 1(నినాదం):** త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బిజేపి సత్తా చాటాలని వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి లోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సర్పంచ్, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాల్లో పోటీకి నిలబెడతామని, ఈ ఎన్నికలు కార్యకర్తల ఎన్నికలు కాబట్టి కార్యకర్తలు గెలుపు దిశగా ప్రయత్నం చేస్తూ గ్రామాల్లో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను విడమరచి చెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో జరుగుతున్న అభివృద్ధి విషయాన్ని నాయకులు కార్యకర్తలు ప్రజలకు తెలియపరచాలన్నారు. ప్రజాక్షేత్రంలో పార్టీ ని గెలిపించాలని కోరారు. డాక్టర్ వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ టిఆర్ఎస్, కాంగ్రెస్ లు కేవలం గెలుపు కోసం అమలు కానీ ఆచరణీయం కానీ వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టినట్లు చెప్పారు. గతంలో ఓట్లు దండుకున్నారని ప్రస్తుతం ఆ మోసాన్ని గమనించిన యావత్ తెలంగాణ ప్రజలు సంస్థాగత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడానికి సుముఖంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సదానంద రెడ్డి, డాక్టర్ వెన్న ఈశ్వరప్ప, బాలేశ్వర గుప్తా, రవిగౌడ్, గణపురం వెంకటయ్య, ఉడిత్యాల రాములు, అమరేందర్ రెడ్డి,సాహూ శ్రీలత,పి నవీన్,పెంటయ్య గుప్తా, ఆర్ మాధవి, సాయిరెడ్డి, యాదయ్య, జి. శివరాజ్ పాల్గొన్నారు.మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ నేపథ్యంల వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తరపున జిల్లాలోని అన్ని సర్పంచ్, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాల్లో పోటీకి నిలబెడతామని, ఈ ఎన్నికలు కార్యకర్తల ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలు గెలుపు దిశగా ప్రయత్నం చేస్తూ గ్రామాల్లో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి నిధుల వల్లనే జరుగుతున్నాయని ఈ విషయాన్ని నాయకులు కార్యకర్తలు ప్రజలకు తెలియపరచి ప్రజాక్షేత్రంలో భారతీయ జనతా పార్టీ ని గెలిపించగలరని కోరారు. వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ టిఆర్ఎస్, కాంగ్రెస్ లు కేవలం గెలుపు కోసం అమలు కానీ ఆచరణీయం కానీ వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టి గతంలో ఓట్లు దండుకున్నారని ప్రస్తుతం ఆ మోసాన్ని గమనించిన యావత్ తెలంగాణ ప్రజలు సంస్థాగత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడానికి సుముఖంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సదానంద రెడ్డి వెన్న ఈశ్వరప్ప, ఓబీసీ మోర్చా జిల్లా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలేశ్వర్, గుప్తా జిల్లా ఎన్నికల కో కన్వీనర్ గణపురం వెంకటయ్య, కోకన్వీనర్ ఒడిత్యాల రాములు, జిల్లా ఎన్నికల కో కన్వీనర్ మరియన్ రెడ్డి, కోకన్వీనర్ శ్రీలత, మాజీ కౌన్సిలర్ పెద్దింటి నవీన్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెంటయ్య,గుప్తా, జీఎస్ మాధవి, ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి,ఉపాధ్యక్షులు యాదయ్య, జి శివరాజ్, రవి గౌడ్ కోకన్వీనర్ రఘుపతి కార్యదర్శి పేట శంకర్ సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్ ఉపాధ్యక్షులు జుంటుపల్లి వెంకట్ కార్యదర్శి టి రాఘవేందర్ సోషల్ మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి మీడియా ఇంచార్జ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రోత్సవాల్లో
## పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం, అక్టోబర్ 1 (నినాదం):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల 10వ రోజు ప్రత్యేకంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతారంలో అలంకరించబడి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదం స్వీకరించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరి ఇళ్లలో ఆనందం, ఐశ్వర్యం నిండాలి. సమాజంలో ఐక్యత, శాంతి నెలకొని, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి, మెమెంటో అందించి ఘనంగా సత్కరించారు. తరువాత ఆయన లింగాసానిపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై, గ్రామంలో కొలువుదీరిన దుర్గాదేవిని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానికులు పెద్ద ఎత్తున హాజరై ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, అధ్యక్షులు గాంధె రవికుమార్, ప్రధాన కార్యదర్శి గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పోలగిరి బాబు, సంబు, తరుణ్, వాస శేఖర్, ముత్యాలు, ప్రవీణ్, దుగ్గి వెంకటేష్, శ్రీధర్, వెంకటేష్, శ్రీనివాసులు, కాల్వ రమేష్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే లింగాసానిపల్లి ఉత్సవ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, శేఖర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ చారి, వినోద్ రెడ్డి, సత్యం, బాలయ్య, గణేష్, రాజు గౌడ్, రాఘవేందర్, కుర్మయ్య, లింగారెడ్డి తదితరులు ఉత్సవ విజయవంతానికి కృషి చేశారు. భక్తుల నినాదాలు, ఆలయంలో గంటల ఘోష, సాంప్రదాయ వాయిద్యాల నాదాలతో ఉత్సవ వాతావరణం ఆధ్యాత్మికంగా మారి, పూల అలంకరణలతో మెరిసిన అమ్మవారి అవతారం భక్తులను అలరించింది.

## రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు
### భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్



**మహేశ్వరం, అక్టోబర్ 1 (నినాదం):** విజయదశమి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ సందేశం ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలో మీడియాతో మాట్లాడిన ఆయన దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుంది. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని కోరుకుంటున్నాను. ప్రజల జీవితాల్లో కొత్త విజయాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అభిమానులు భారత్ గోర్ బంజారా సేవా సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్‌లో బతుకమ్మ తల్లి విగ్రహ ఆవిష్కరణ సంబరాలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం):** బతుకమ్మ పండుగ సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్‌లో మాజీ ఉపసర్పంచ్ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మరికంటి భవాని, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి హాజరై విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు.పండుగ వాతావరణంలో మహిళలు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మను ఆడిపాడి ఘనంగా నిర్వహించారు.

## సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులు






### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులుగా ఉండాలన్నారు. నేటితరం ఇంట్లోని వయోవృద్ధులను భారంగా కాకుండా వారితో ప్రేమగా ఉన్నట్లయితే జీవితంలోని ఆటుపోట్లను ఎలా ఎదుర్కోవాలో వారి నుండి తెలుసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి. బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు నరహరి గౌడ్, ఎన్. నాగేష్ కుర్మ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు బిక్షపతి గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు కుంట వేణు, ఆటో బలరాం, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, నాయకులు నార్లకంటి శ్యామ్, నల్ల ప్రసాద్, నల్ల వేణు, భూపాల్ రెడ్డి, రాజు (చిన్న) తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ



**కీసర, అక్టోబర్ 01, (నినాదం):** నాగారం మున్సిపాలిటీలోని పలు కాలనీలలో అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొంది, అమ్మవారి ప్రత్యేక పూజలులో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులు పాల్గొన్నారు. నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పంగ హరిబాబు, సుమిత్ర సురేష్, గోధుమకుంట మాజీ ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి, ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నం రాజ్ సతీష్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు బండారి శ్రీకాంత్ యాదవ్, కొత్త గోపాల్ రెడ్డి, చీర శేఖర్, మద్ది రెడ్డి రాజి రెడ్డి, భాస్కర్ నాయుడు, మామిడాల సతీష్, భవానీ మాల దీక్ష భక్తులు, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## రవీందర్ రెడ్డి సేవలు అభినందనీయం : డీఎం నమ్రత



**వికారాబాద్, అక్టోబర్ 1(నినాదం):** స్వచ్ఛంద సేవాగుణం నిస్వార్థ పరులతోనే సాధ్యమని వికారాబాద్ టీ ఆర్టీసీ డి ఎం నమ్రత అన్నారు. జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం పులుమామిడి గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవకుడు రత్నమోళ్ళ రవీందర్ రెడ్డి చేసిన సేవలకు గాను ఆయనను బస్ డిపోలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఆయా గ్రామాల, ప్రధాన రోడ్ల గుంతలు మయంగా మారాయి. దీంతో ఆర్టీసీ బస్సులు నడపడం కష్టసాధ్యమైన నేపథ్యంలో లో రవీందర్ రెడ్డి స్వంత ఖర్చుతో మరమ్మతులు చేయించారు. ఆయా రోడ్లకు ఇరుప్రక్కన పెరిగిన పిచ్చి మొక్క లను తొలగించారు. అదే విధంగా నవాబుపేట మండల కేంద్రంలోని బస్ స్టేషన్ పరిసరాలను శుభ్రం చేయించడం తదితర సేవలను గుర్తించి ఆయనకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ సేవా గుణం ఉన్న వారే సమాజ సేవకు ఉపక్రమిస్తారని అన్నారు. రవీందర్ రెడ్డి నిస్వార్థ సేవకులు నేటి సమాజంలో అరుదని అన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకుడు గోపాల్, సిబ్బంది సుదర్శన్, శ్రీశైలం, జీవికే రెడ్డి, రాములు, నర్సింలు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి
### మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**మహేశ్వరం, అక్టోబర్ 1 (నినాదం):** యువత స్వయంకృషితో ఎదగాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. బుధవారం మండలంలోని గానుగుమర్ల తండ గ్రామంలో పద్మ పవన్ దంపతులు నూతనంగా ఏర్పాటుచేసిన బోడియా నాయక్ కిరణం షాప్ ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భిక్య నాయక్ నాయకులు మోత్య నాయక్ శీను నాయక్ లక్పతి నాయక్ భీమన్ టిక్ లాల్ రాజు చందర్ లక్ష్మణ్ పవన్ శీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్ మున్సిపాలిటీ కొల్లూరులో శరన్నవరాత్రులు



**పటాన్ చెరు. సెప్టెంబర్. 01(నినాదం):** సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు మంగళవారం సాయంత్రం శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రతిరోజు పూజా కార్యక్రమాలు అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహిస్తామని మాజీ కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక యువత ఈ సేవా కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటామని గ్రామ పెద్దలు, ప్రముఖులు, మహిళలు, యువతతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని. ఈ సందర్భంగా. మాజీ కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఏటా దసరా శరన్నవరాత్రులు పండుగ నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు భారీ ఎత్తున అమ్మవారిని దర్శించుకుంటారని ప్రతిరోజు నవరాత్రుల సందర్భంగా అన్నదానం ప్రసాద్ చేయడం గొప్ప పుణ్యకార్యమని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో గత 20 ఏళ్లుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అనంతపద్మనాభ స్వామి ఊరేగింపు



**వికారాబాద్, అక్టోబర్ 1(నినాదం):** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లి లో ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దంపతులు దసరా బ్రహ్మోత్సవాల సందర్భంగా అనంతపద్మనాభ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, మంగళహారతి, పెరుగు బసంతం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ ప్రజలపై అనంత పద్మనాభుడి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు అన్ని కష్టాల నుండి విముక్తి పొంది ఆరోగ్యం, సంపద, ఆనందం, శాంతితో జీవించాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య..
# దసరా జరుపుకోవాలి
### జేఎంసి మాజీ మేయర్ మేకల కావ్య



**జవహర్ నగర్ అక్టోబర్ 1 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలంతా దసరా పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మాజీ మేయర్ మేకల కావ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దసరా పండుగ సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా నిలుస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వం లో పండగలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పెద్దపీట వేసిందని తెలిపారు. పేద ధనిక తేడా లేకుండా అందరికీ పండుగ రోజు కొత్త బట్టలు ఉండాలని మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు అందజేశారని ప్రజాపాలనలో చీరల పంపిణీ చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. దగాపడ్డ తెలంగాణను అనతి కాలంలోనే మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతమైన ప్రగతిని సాధించి దేశానికే రోల్ మాడల్ గా నిలిపామన్నారు. మహిళల కోసం బి ఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని ఇలాంటి పథకాలు దేశంలో ఎక్కడా లేవని తెలిపారు.

## తెలంగాణలో ఘనమైన పండుగ దసరా
### జెఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్



**జవహర్‌నగర్, అక్టోబర్ 1 (నినాదం):** తెలంగాణలోనే ఘనమైన అత్యంత వైభవమైన పండుగ దసరా పండుగ అని దసరా పండుగను మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దసరా పండుగ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన పండుగ అని కాంగ్రెస్ ప్రభుత్వంలో పండుగలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ బతకమ్మ పండుగ గిన్నిస్ రికార్డు సాధించడం హర్షనీయమన్నారు పేద ధనికా తేడా లేకుండా ప్రజా పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందజేస్తుందని పేర్కొన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడీకి గురైన తెలంగాణలోని సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందని దేశానికే తెలంగాణ ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందని తెలిపారు మహిళల కోసం ఫ్రీ బస్సు పథకంతో మహిళలంతా సంతోషంగా ఉన్నారని ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి పేదింటి కల నెరవేరుతుందని తెలిపారు.

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు
### పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పద్మా ప్రతాప్ గౌడ్





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం):** బతుకమ్మ పండుగ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ మండపం వద్ద,శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు 132 జీడిమెట్ల డివిజన్ మాజీ కార్పొరేటర్ పద్మ ప్రతాప్ గౌడ్ సద్దుల బతుకమ్మను మూసుకుని వచ్చి ముఖ్యఅతిథిగా హాజరైనారు. వందలాది గతంలో వచ్చిన మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి సాంప్రదాయ వస్త్రధారుణులతో బతుకమ్మ పాటలు పాడుతూ లేబద్ధంగా అడుగులు వేస్తూ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మా ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ,కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలను తెలియజేశారు. అన్ని కులాల వారు, పెద్ద, చిన్న అందరూ కలిసి ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీలో ఘనంగా వాహనపూజలు



**కీసర, అక్టోబర్ 01 (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలో వాహన పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని వార్డు కార్యాలయాల్లో కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవలో ఉండే వాహనాల భద్రత, నిరంతర సేవా వినియోగం దృష్ట్యా ప్రతి సంవత్సరం ఈ విధంగా పూజలు నిర్వహించడం పరంపరగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి, రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ ఇన్‌చార్జ్ తిరుపతి రెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ శ్రీదేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిరాజ్, శానిటేషన్ విభాగం నుండి ప్రదీప్, ఏ.బాబు పాల్గొన్నారు. అదేవిధంగా 20 వార్డుల వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, పరిశుభ్రత సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి
### జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ మనుచౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్1,(నినాదం):** దసరా (విజయ దశమి) పండగ విజయానికి ప్రతీకగా నిలుస్తుంది అని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. దసరా అనేది చెడును జయించి మంచిని సాధించడం జ్ఞానం యొక్క విజయాన్ని చాటి చెప్పడం వంటి సంస్కృతులకు ప్రాధాన్యం వహిస్తుంది . మహిషాసురుని పై దుర్గా మాత సాధించిన విజయానికి గుర్తు గా అమ్మవారిని కొలుస్తూ తలుస్తూ దేవీ శరన్నవరాత్రులను వివిధ అలంకరణలతో అలంకరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని, ప్రజలందరికీ అమ్మవారి కరుణ కటాక్షాలు కలగాలని అమ్మవారి చల్లని చూపులు మన అందరిపై ఉండాలని , జిల్లా ప్రజలందరికీ అన్నింటా విజయం సిద్ధించాలని కోరుకుంటూ, ఈ దసరా పండగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ కలెక్టర్ మాను చౌదరి జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



**అల్వాల్, అక్టోబర్ 1(నినాదం):** అల్వాల్ సర్కిల్ పరిధిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.కళ్యాణ మండపం యూత్ అసోసియేషన్ వారు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు మంగళవారం రాత్రి నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు నువ్వుంటే నా జతగా బుల్లితెర నటులు దేవా మరియు మిథున హాజరై సందడి చేశారు అంతకుముందు అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో సి వై రాజు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో
# ఘనంగా దసరా వేడుకలు

**ఆయుధ, వాహన పూజల్లో పాల్గొన్న పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం) :** కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు దసరా పండగ సందర్భంగా నిర్వహించిన ఆయుధ , జమ్మి వాహన పూజా కార్యక్రమాల్లో పోలీ సు కమీషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లా దుతూ కమీషనరేట్ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. కమీషన రేట్ ప్రజలంతా, ఆయురారోగ్యాలతో ఉండాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. అడిషనల్ డీసీపీ ఏఆర్. భీం రావు, ఏసీపీలు విజయ్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు లు రజినీకాంత్, జానీమియా, శ్రీధర్ రెడ్డి , కిరణ్ కుమార్, సిఐలు శ్రీనివాస్, రాంచం దర్ రావు, సృజన్ రెడ్డి, బిల్లా కోటేశ్వర్ , సరిలాల్ లతో పాటు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తా : ప్రణవ్

**మసీదులు, కమ్యూనిటీ హాల్, కబరిస్తాన్, శాదిఖానకు నిధులు మంజూరు**



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీ సోదరులకు అన్ని విధాల అండగా ఉంటుందని హుజూరాబాద్ నియోజకవర్గంలో మసీదుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ మైనారిటీ నాయకులతో అన్నారు.బుధవారం రోజున ప్రణవ్ నివాసంలో ఆయన్ను శాలువతో ఘనంగా సన్మానించి,మిఠాయిలు పంచుకున్నారు.నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న మసీదుల అభివృద్ధి కొరకు 29లక్షల రూపాయలను మంజూరు చేపించిన ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# ఇన్‌చార్జి పీఆర్వోగా లక్ష్మణ్ కుమార్



**వేములవాడ, అక్టోబర్ 01 (నినాదం) :** రాజన్న సిరిసిల్ల ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా లక్ష్మణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్ ఆదేశాల మేరకు కరీంనగర్ ఏడి గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ కుమార్ రాజన్న సిరిసిల్ల ఇంచార్జి డిపిఆర్వో గా విధుల్లో చేరారు. ఈ క్రమంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయంలో కలెక్టర్ ఎం.హరితను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఇంచార్జి డీపీఆర్వో కు జర్నలిస్టులతో పాటు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ అందజేత



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం) :** కరీంనగర్ జిల్లా వీణవంక మం వల్లపూర్ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ మారముల్లమంగమ్మ పక్షవాతంతో బాధపడుతూ ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణ సాగర్ నేత ను సంప్రదించగా ఆలయ ఫౌం డేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో ఆమెకు వీల్ చైర్ ను అందించడం జరుగింది. ఈ సందర్భం గా ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గు ణసాగర్ మాట్లాడుతూ గడిచిన పది సంవ త్సరాల నుండి ఆలయఫౌండేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ వరంగల్ జిల్లాలలో సేవాకార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యా వైద్యం ఉపాధి కార్యక్రమాలు చేస్తున్నాము గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు తలసేమి యా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు ఉచిత కంటి శిబిరాలు హరితహారం వికలాం గులకు జైపూర్ ఫుట్ ను అందించడం జరుగుతుందని అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం కేదర్ లో విదులు నిర్వహిస్తూ జన్మభూమి పై సేవ చేయడం చాలా హర్షణీయం ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, జీడి దేవేందర్ అందె కుమార్ మారముల్ల అంజి ప్రభు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ సాక్షిగా కల్లు కల్తీ చెయ్యం



**వేములవాడ, అక్టోబర్ 01 (నినాదం) :** ప్రకృతి సహజ సిద్దంగా లభించే కల్లు అంటే ఇష్టపడని వారు ఉండరు. అలాంటి కల్లు కల్తీ తాగితే అనారోగ్యాలని గురయ్యే ప్రమాదం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కల్లు కల్తీ చేయమంటూ గౌడ కులస్తులు ఎల్లమ్మ సాక్షిగా ప్రమాణం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఫాజుల్‌నగర్ గ్రామానికి చెందిన గౌడ కులస్తులు కల్లులో ఎలాంటి కల్తీ చేయరాదంటూ ఎల్లమ్మ సాక్షిగా ప్రమాణం చేశారు. ఎవరైనా కల్తీ చేసినట్లయితే వారికి రూ. 20 వేల జరిమానా విధించాలని తీర్మాణం చేసినట్లు తెలిపారు. ఏడాదిపాటు ఈ కట్టడి కొనసాగనున్నట్లు వారు తెలిపారు.

## డా.బంగారి స్వామికి ఇండో యుకె
# గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డ్



**కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం) :** ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆసియా టుడే వారి ఇండోయుకె గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డ్ 2025 ను రెనే వైద్య సంస్థల అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి లండన్ పార్లమెంట్ లో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. ప్రతి సంవత్సరం ఈ అవార్డ్ కోసం ఆసియా టుడే సంస్థ వారు ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగంలో అత్యున్నత సేవలు అందించిన వారిని ఎంపిక చేసి లండన్ పార్లమెంట్ లో ఈ అవార్డును ప్రధానం చేస్తారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ, ఈ అవార్డ్ తో తన బాధ్యత ఇంకా పెరిగింది అని వైద్యం అంటే కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని ఒక సామాజిక బాధ్యత అన్నారు. తాను ఈ అవార్డ్ సాధించడం వెనుక తన శ్రీమతి డా.బంగారి రజనీ ప్రియదర్శిని సహకారం, కుటుంబ ప్రోత్సాహం. హాస్పిటల్ సిబ్బంది కృషి ఎంతో ఉంది అని ఈ సందర్భంగా వారందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు, గత రెండు దశాబ్దాలుగా సుమారు అరవై ఐదు వేలకు పైగా శస్త్రచికిత్సలు చేసిన అనుభవం, ఎంతో మంది ప్రాణాలు కాపాడిన తృప్తి ఉందని అన్నారు. రెనే హాస్పిటల్ సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతి సంవత్సరం తన తల్లి కీర్తి శేషులు బంగారి లక్ష్మీ స్మారకార్థం పది మందికి పూర్తి ఉచితంగా కీలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహిస్తామని అన్నారు. వచ్చే అక్టోబర్ నెలలో ఉత్తర తెలంగాణా లో మొట్ట మొదటిసారిగా రోబోటిక్ ద్వారా కీలు మార్పిడి శస్త్రచికిత్సను పరిచయం చేస్తున్నామని దీని ద్వారా ఈ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. కరీంనగర్ నగరం ఇప్పుడు అత్యంత వేగంగా ప్రపంచ స్థాయి హెల్త్ కేర్ హబ్ గా ఎదుగుతున్న నగరం. హైదరాబాద్ తర్వాత టైప్ 2 నగరాల్లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు కరీంనగర్ ఇప్పుడు కేర్ ఆఫ్ అడ్రస్ గా మారింది. ఆధునిక వైద్య సేవలకోసం హైదరాబాద్ లాంటి మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రాబోయే రోజుల్లో వైద్య రంగంలో వచ్చే ప్రతి అత్యాధునిక విప్లవాత్మక మార్పును రెనే హాస్పిటల్ లో తీసుకురావడంలో తాము ఎప్పుడు ముందుంటామని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీదే పైచేయి

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదు**

**కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ అవినీతి పాల్పడింది.. విచారణ చేయాలి**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు**



**కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం మొదలైంది. ముందు జడ్పీటీసీ అభ్యర్థులను డిక్లేర్ చేయాలి. ఏకగ్రీవంగా ఉన్న చోట బి.ఫాం ఇవ్వాలి. వార్డు మెంబర్ నుండి జడ్పీటీసీ దాకా అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుంది. అత్యధిక స్థానాలను సాధిస్తాం.అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు అన్నారు బుధవారం రోజున కేంద్ర మంత్రి సంజయ్ పార్లమెంట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రాంచందర్ రావు మాట్లాడుతూ,కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన పార్టీ బీఆర్ఎస్. కేంద్ర నిధులను దారి మళ్లించి గ్రామాలను దెబ్బతీశారు. నాడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కల్పించారు. తాజామాజీ సర్పంచులు పడిన యాతన వర్ణణాతీతం. పంచాయతీలకు కరెంట్ బిల్లులు కూడా కట్టలేని దుస్థితి తెచ్చారు. అన్నారు. కాంగ్రెస్ అనేక వాగ్దానాలు చేసింది. రైతు భరోసా ఇయ్యడం లేదు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం క్రమం తప్పకుండా రైతుల అకౌంట్లో నిధులు జమ చేస్తోంది. ఉచితంగా బియ్యం అందిస్తోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే. రోడ్లు, నర్సరీలు, ఇంటింటికి నీళ్లు సహా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో జరుగుతున్నవే.అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తే. కాంగ్రెస్ పార్టీ మోసాలు చేస్తోంది. బీజేపీ మాత్రం అభివృద్ధిపైనే మాట్లాడుతోంది. బీజేపీని ఆదరించాలని కోరుతున్నా. గ్రామాలకు రూ.40 వేల కోట్లు ఎరువుల పేరుతో సబ్సిడీ ఇస్తోంది. ఎరువుల పంపిణీ చేతగాక క్రుత్రిమ కొరతకు పూర్తి బాధ్యులు కాంగ్రెస్ దే. మొన్ననే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. ఖరీఫ్ సీజన్ లో పూర్తిస్థాయిలో ఎరువులను పంపిణీ చేస్తున్నాం. బీజేపీని గెలిపిస్తే కేంద్ర నిధులు తీసుకొస్తాం. గ్రామాలు బాగుపడాలంటే బీజేపీని గెలిపించండి. 42 శాతం రిజర్వేషన్ల సవరణ అప్పుడే చేస్తే ఈ సమస్య వచ్చేది కాదు. స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే చిత్తశుద్ధి లేదు కాబట్టే రెండేళ్ల జాప్యం చేశారు. హైకోర్టు ఆదేశించినందునే తప్పనిసరై ఇష్టం లేకపోయినా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కేంద్ర నిధుల కోసమే నిర్వహిస్తున్నారు. బీజేపీ బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉంది. ఎన్నికలు జరగాలన్నదే బీజేపీ అభిమతం. కోర్టుకు కాంగ్రెస్ నేతలే వెళ్లినట్లున్నారు. రాజ్యాంగ బాధ్యతను కాంగ్రెస్ తీసుకోవాలి. ఎన్నికలు జరిపి తీరాలని కోరుతున్నా.దేశంలో రిజర్వేషన్లకు సంబంధించి వివిధ రాష్ట్రాల్లో అనేక సామాజిక సమస్యలుంటాయి. రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే. అన్నారు.రాష్ట్రంలో బీసీఈ, ముస్లింలకు సంబంధించినదే. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ కు మాత్రమే ఆనాడు పరిమితం చేశారు. కానీ ఈనాడు వాళ్లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. దీనికి బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. స్థానిక ఎన్నికలపై కోర్టు ఏ విధంగా స్పందిస్తోందో వేచి చూడాలి. కోర్టు తీర్పును ముందుగా ప్రిడిక్ట్ చేయలేం.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ అవినీతి పాల్పడింది. ఈ ప్రాజెక్టు మొత్తం విచారణ చేయాలి. కానీ మేడిగడ్డ, సుందిళ్లకే పరిమితం చేయడం సరికాదు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక ప్రకారం వాటిని రిపేర్ చేయాలి. పార్టీ ఫిరాయింపులకు బీజేపీ వ్యతిరేకం. పార్టీని వీడేటప్పుడు రాజీనామా చేయాలన్నదే మా అభిమతం.అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి,, ఏంఎల్ అంజిరెడ్డి, మాజీ ఏంఎల్ఏ బోడిగే శోభ, తాజా మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్**



**జమ్మికుంట, అక్టోబర్1 ( నినాదం):** జమ్మికుంట మండలం లోని విలసాగర్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం కేడీసీసీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు పింగిలి రమేష్ దుర్గామాత ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సింగిల్ రమేష్ మాట్లాడుతూ... యువతలో ప్రతి సంవత్సరం భక్తి భావం పెంపొందడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. శ్రీ దుర్గామాత అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు బాగా పండాలని గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ దుర్గామాతను వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామ పురోహితుడు సముద్రాల కిషోరాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ సభ్యులు గరిగంటి శ్రీధర్ పోతరవేన సంపత్ బండారి రాజయ్య సిరిసేటి రాకేష్ దోమకొండ రాజయ్య తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన
# పాడి ఉదయ్ నందన్ రెడ్డి



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం) :** ఇటీవల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి మృతుల కు ఘన నివాళులు అర్పించిన యాప్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి. బుధవారం వీణవంక మండలం కేంద్రంలో గడ్డం సదానందం కుమారుడు సాయికృష్ణ ఇటీవల రైలు ప్రమాదంలో మరణించగా ఈ విషయాన్ని తెలుసుకున్న శ్పాడి ఉదయ్ నందన్ రెడ్డి గడ్డం సదానందం కుటుంబన్ని పరామర్శించారు అలాగే చల్లూర్ గ్రామానికి చెందిన బీజేపీ మైనారిటీ నాయకులు అబ్దుల్ అఖిల్ ఇటీవల గుండె పోటుతో మరణిచడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అఖిల్ వారి కుమారుడికి పై చదువుల కోసం స్కాలర్షిప్ ని కూడా అందిస్తానని వారి కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభార్,అమృత ప్రభాకర్, సమీడ్ల చిట్టీ, ఎండి నవాజుద్దీన్, అప్పని కొమురయ్య, లోకేష్, తాళ్లపెల్లి కుమారస్వామి, తోట్ల రాకేష్, సిరిగిరి రాజశేఖర్, పస్తాం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌డీలో సీటు సాధించిన పేదింటి ఆణిముత్యం



**వేములవాడ, అక్టోబర్ 01(నినాదం) :** ఉస్మానియా యూని వర్సిటీ నిర్వహించిన పీహెచ్డి -2025 ప్రవేశ పరీక్షలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం హన్మాజీపేటకు చెందిన మల్యాల రజిత సీటు సాధించింది. గ్రామానికి చెందిన మల్యాల రాజయ్య కుమార్తె రజిత సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 51 ర్యాంక్ సాధించి, ఇంటర్వ్యూలో మెరిట్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీ లో పీహెచ్ డి సీటు సాధించింది. చిన్నప్పటి నుండి చదువులో ఎంతో చురుకుగా ఉండే రజిత సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్తులో ఇంకా మరెన్నో విజయాలు సాధించాలి అని ఆకాంక్షించారు.

## భక్త జనసంద్రం.. రాజన్న సన్నిధానం



**వేములవాడ, అక్టోబర్ 1 (నినాదం) :** దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రం బుధవారం స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన భక్త జనంతో రద్దీగా మారింది. పండుగ సెలవుల నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా రాజన్నను దర్శించుకున్నారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కుతో పాటు ఇతర పూజల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఆలయ ఈవో రమాదేవి స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## గాంధీ జయంతి ఏర్పాట్లు పరిశీలించిన
# కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఏట నిర్వహించే గాంధీ జయంతి ఏర్పాట్ల ను బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి రంగులు వేసి, ఏపుగా పెరిగిన మొక్కలను తొలగించి, గాంధీజీ విగ్రహం చుట్టూ పరిసరాలను శుభ్రం చేయడం జరిగినట్లు ఆయన తెలిపారు. గాంధీజీ విగ్రహం చుట్టూ ఫౌంటెన్ నుండి నీరు వచ్చే ప్రదేశాలను పరిశీలించి, మున్సిపల్ సిబ్బందికి పలు ఆదేశాలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, సి అ భాస్కర్, ఈ ఈ శ్రీకాంత్, పిట్టర్ ప్రవీణ్ రెడ్డి, వాటర్ సప్లై,ఎలక్ట్రీషియన్స్ పలువురు పాల్గొన్నారు.

# వేములవాడలో ఎడ్లబండ్ల ర్యాలీ

**వేములవాడ, అక్టోబర్ 01 (నినాదం) :** దసరా పండుగ పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్లతో సెమీ యాత్ర ర్యాలీ చేపట్టారు. గత 25 సంవత్సరాల నుండి సాంప్రదాయ పద్ధతిలో పండుగలు నిర్వహించుకునేందుకు నిర్వచనంగా పుర వీధుల గుండా ఎడ్ల బండ్లతో ర్యాలీ చేపడుతున్నట్లు రామకృష్ణ తెలిపారు. హిందూ పండుగలను సంప్రదాయ పద్ధతుల్లో సనాతన ధర్మాన్ని కాపాడుతూ పండుగలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, కు మ్మరి శంకర్, రేగుల మల్లికార్జున్, సంటి అంజిబాబు, బండ మల్లే శం, వైభవ్ బాలరాజు, సంటి మహేష్, పట్టణ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# స్థానిక పోరులో కాంగ్రెస్‌దే పై 'చేయి' ప్రణవ్

**నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు**

**కులగణన, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ విజయవంతంగా పూర్తి చేశాం**



**జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు,కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పినట్టు బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేశామని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ లోని 5 ఎంపీపీ,5 జడ్పీటీసీ స్థానాలు,గ్రామాల్లో ఎంపీటీసీ,సర్పంచ్,వార్డు మెంబర్ స్థానాలను గెలుచుకుంటామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం చేశారు.బుధవారం నాడు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఆ దుర్గామాత ఆశీర్వాదం వలన ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.పదేళ్ల బిఆర్ఎస్,బీజేపీ పాలనకు 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, 20 నెలల్లో రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లులు,200 యూనిట్ల ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, సన్నబియ్యం, రైతులకు రుణమాఫీ,9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమచేశామని ఇది ప్రజా ప్రభుత్వ పని తీరుకు నిదర్శనం అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీజేపీ,బిఆర్ఎస్ బీసీ డిక్లరేషన్ పట్ల ద్వంద్వ వైఖరి బయటపడుతుందని బయటికి మద్దతు ప్రకటిస్తూనే లోపయికారి ఒప్పందాలు కుదుర్చుకున్నాయని,కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ 8 మంది ఎంపీలు ఉన్నా కూడా,రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో ఉన్న బిల్లు గురించి మాట్లాడి ఎందుకు ఆమోదించడంలేదని ప్రశ్నించారు.పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ కూడా రిజర్వేషన్ పెంచలేదని అన్నారు. ఇప్పుడు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న కాంగ్రెస్ పార్టీకి క్రెడిట్ వస్తుందని ఇలా మాట్లాడుతున్నారని అన్నారు.స్థానిక పోరులో కాంగ్రెస్ పార్టీదే పై చేయి అని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్సీగా, విప్‌గా, ఎమ్మెల్యేగా హుజూరాబాద్‌కి కౌశిక్ రెడ్డి చేసింది శూన్యం**

పార్టీ ఇంచార్జిగా తాను హుజూరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఇప్పటికే పలుమార్లు చెప్పానని,దానికి అనుకూలంగా ఎస్డిఎఫ్ నిధులతో ప్రిసైడింగ్ కాపీలు ఇచ్చామని, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు చెరో 15కోట్లు మంజూరు చేపించామని, ఆ నిధుల ద్వారా పట్టణాల్లోని సీసీ రోడ్,డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధికి శ్రీకారం చూపెడుతామని అన్నారు.ఉప ఎన్నికల తర్వాత నియోజకవర్గానికి కౌశిక్ రెడ్డి చేసింది,తీసుకొచ్చింది సున్నా అని,ఏం నిధులు తీసుకొచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు.పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇయ్యందనుకు,రేషన్ కార్డు ఇయ్యనందుకు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలా అని ప్రశ్నించారు?

**ప్రజా పాలనలో ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ నాయకులపై ఉంటుంది**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా అభివృద్ధి దిశగా,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఇంటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని,వాటి అమలులే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు రక్ష అని ప్రణవ్ అన్నారు.రానున్న మూడు సంవత్సరాల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి,ప్రజా పాలనను మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

## ఘనంగా మైత్రి గ్రూప్ చైర్మన్
# కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు




**కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం) :** మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో గల మైత్రి టవర్‌లో జయపాల్ రెడ్డి మైత్రి చానల్ ఎండి బొల్లినేని సుజన్‌రావు, మిత్రమండలి సభ్యులు దువ్వంతుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కొత్త జయపాల్ రెడ్డి మున్ముందు మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎలాంటి రాజకీయ పదవి లేకపోయినప్పటికి కొత్త జయపాల్ రెడ్డి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కొత్త జయపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయపాలన్న మిత్రమండలి సభ్యులు, జయపాల్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గంగాధర మండలం మంగపేట గ్రామంలో బైరి గంగారెడ్డి ఆధ్వర్యంలో జయపాల్ రెడ్డి మిత్ర మండలి సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు పండ్లను పంపిణీ చేశారు. వికలాంగులైన లింగాల లచ్చవ్వకు 5వేల రూపాయలు, అనారోగ్యంతో బాధపడుతున్న ఆడెపు మల్లేశంలకు మరో 5వేలు రూపాయలను గంగారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోట నరేష్, మాజీ ఉప సర్పంచ్ కార్తీక్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మిత్రమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారంలోని హనుమాన్ దేవాలయంలో మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అగ్రహారం హనుమాన్ దేవాలయంలో నాగారపు సత్యనారాయణ, గోపాల్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయురారోగ్యాలతో కలకాలం జీవించేలా ఆంజనేయ స్వామి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగారపు సత్యనారాయణ, గోపాల్ రావుతోపాటు జయపాల్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ లో కొత్త జయపాల్ రెడ్డి బర్త్ డే సెలెబ్రేషన్స్ వైభవంగా కొనసాగాయి. మధురానగర్ చౌరస్తాలో ఆయన అభిమానులు బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు మండ్లపల్లి రమేష్, నాగారపు సత్యనారాయణ, రాసూరి సంజీవ్, పెంచాల మల్లేషం, మోతే శ్రీహరిరెడ్డి, సంకటి శ్రీనివాస్, గుంట ప్రసాద్, తడకమడ్ల దామోదర్ రెడ్డి, తిరుపతి, మేడి సుబ్బు, సుమన్, తదితరులు పాల్గొన్నారు. మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లిలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. జయపాల్ రెడ్డి మిత్రమండలి సభ్యుడు గుర్రం లావణ్య-రాజిరెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జయపాల్ రెడ్డి మిత్రమండల్ సభ్యులు గుర్రం రాజిరెడ్డి-లావణ్య దంపతులు, మిత్ర మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపునకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం




**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ,జడ్పీటీసీ ఓట్ల లెక్కింపునకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి అనువైన కౌంటింగ్ కేంద్రాల బిల్డింగ్ లను పరిశీలించారు. నర్సింగాయపల్లి శివారులోని డిగ్రీ కళాశాల, జె.ఎన్.టి.యు పి.జి కళాశాల భవనాలను పరిశీలించిన కలెక్టర్ కౌంటింగ్ కొరకు అవసరమైన గదులు, పార్కింగ్, స్ట్రాంగ్ రూమ్ తదితర అవసరాలకు అనుగుణంగా భవనాన్ని పరిశీలించారు. డిగ్రీ కళాశాలలో వనపర్తి, పానగల్, కొత్తకోట, పెబ్బేరు, గోపాల్ పేట, ఘనపూర్, పెద్దమందడి, శ్రీరంగాపూర్, ఏదుల, రేవల్లి మండలాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్, లెక్కింపు కేంద్రం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలని, మిగిలిన ఆత్మకూరు, అమరచింత,మదనపూర్, చిన్నంబావి, వీపనగండ్ల జె.ఎన్.టి.యు. పోస్ట్ గ్రాడ్యూట్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉందని సూచించారు.స్ట్రాంగ్ రూమ్, లెక్కింపు ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు సి.సి. కెమెరాలు, బారికెడింగ్ తదితర ఏర్పాట్లు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య ను ఆదేశించారు.డీఎస్పీ వెంకటేశ్వర రావు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం):** శరన్నవరాత్రుల సందర్భంగా వనపర్తి పట్టణంలోని పలు మండపాల్లో వెలిసిన సరస్వతి అవతారంలో ఉన్న దుర్గామాతలను నిర్వాహకుల ఆహ్వానం మేరకు బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనపర్తి పట్టణంలోని 19వ వార్డులో అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని వార్డు సభ్యులు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. 33వ వార్డు వల్లభ్ నగర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత పదవ రోజున మహిషాసుర మర్దిని అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో, కఠిన దీక్షలతో లోకకళ్యాణం కోసం మహిళలు, భక్తులు దుర్గామాతను పూజించడం సంస్కృతి, సాంప్రదాయాలు, భావితరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు.మాజీ మంత్రి వెంట మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ దంపతులు వంగూరు అలేఖ్య తిరుమల్, గులాం ఖాదర్, సమద్, సూర్యవంశం గిరి, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, గాలిగుల క్రాంతి, గోర్ల ప్రేమ్, ఆరిఫ్, రఘు, బీచుపల్లి సాగర్, పేట తిరుపతయ్య, రవి, కన్నయ్య, ఖాదర్, కార్తీక్, కిషోర్, సురేష్, కురుమూర్తి, దినేష్, మహేష్, కళ్యాణ్, సాయి, భాను ప్రకాష్, మౌలాలి, అశోక్, వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దసరాను సంతోషంగా జరుపుకోవాలి

### ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్1(నినాదం) :** ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా విజయదశమి దసరా పండుగలు సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా ప్రజలను కోరారు. దుష్ట శక్తులపై విజయానికి సంకేతమైన జరుపుకునే దసరా పండుగను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరూ ఐక్యత, సమగ్రతల కోసం కృషి చేయాలని కోరారు.దసరా పర్వదినం సందర్భంగా జిల్లా పోలీసుశాఖ తరఫున జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ రావుల గిరిధర్ విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి ప్రజల జీవితాల్లో వెలుగు, విజయాన్ని తేవాలని ఆకాంక్షిస్తూ పండుగ ఉత్సవాలు నిర్వహించుకునేవారు అందరూ కలిసిమెలిసి సోదరాభావంతో ఉత్సాహంగా నిర్వహించుకోవాలని కోరారు.పోలీసుశాఖలో ప్రతి అధికారి ప్రజా రక్షణలో అగ్రగామిగా ఉండి శాఖ గౌరవాన్ని మరింత పెంచే విధంగా పనిచేయాలని సూచించారు. పండుగలను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా నవరాత్రుల అనంతరం జరిగే దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను కూడా శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

## ఎన్నికలు శాంతియుతంగా జరుపుకోవాలి

### ఎస్సై చలిగంటి నరేష్



**హుజూర్ నగర్, అక్టోబర్1 (నినాదం):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కుతుబ్ షాపురం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులను బుధవారం గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తహసిల్దార్ బండ కవిత సమక్షంలో బైండోవర్ చేశారు.ఎస్సై నరేష్ మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా జరిగేలా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. రాజకీయ వర్గాల మధ్య ఎలాంటి విభేదాలు, గొడవలు తలెత్తకుండా కఠినమైన పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.అలాగే ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ చట్టపరమైన పరిధిలోనే వ్యవహరించాలని, ఎవరైనా హింసాత్మక చర్యలకు పాల్పడితే లేదా ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అమ్మవారికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేకపూజలు



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం):** పెద్దమందడి మండలం మణిగిల్ల, పెద్దమందడి, అల్వాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మొదట మనిగిల్ల గ్రామంలోని హరిజనవాడలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సందర్శించి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం శివాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అల్వాల గ్రామా ఆలయంలో ప్రతిష్టించిన అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మణిగిల్ల గ్రామ నాయకులు తిరుపతిరెడ్డి, మద్దిలేటి, సురేష్, నరసింహ రెడ్డి, వెంకయ్య, చావ్వ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం):** దుర్గామాత అనుగ్రహం వలన ప్రజలంతా బాగుండాలని అందులో మనం కూడా ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.దేవి నవరాత్రుల్లో భాగంగా బుధవారం ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలోని కుర్వగేరిలో ప్రతిష్టించిన అమ్మవారిని ఎమ్మెల్యే మేఘారెడ్డి సందర్శించారు. అనంతరం వెంకటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకుని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం పార్వతపురం గ్రామంలో అమ్మవారిని దర్శించుకున్నారు. మామిడిమాడ గ్రామంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఖిల్లా ఘణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో బహుజన జెండా ఎగురవేస్తాం

### బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్



**సిద్దిపేట (నినాదం):** పూలే ,అంబేద్కర్, కాన్సిరాం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి గారి ఆశయాలు, ప్రజల అండతో జిల్లా లో బహుజన జెండా ఎగర వేస్తామని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్ అన్నారు. బహుజనుల రాజ్యాధికారానికై నిరంతరం పనిచేస్తానని, ప్రజా సమస్యలపై ని పోరాడుతానన్నారు. బీఎస్పీకి జిల్లా అధ్యక్షుడు నియమించిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్, తన నియమాకానికి సహకరించిన జాతీయ సమన్వయకర్త అతార్ సింగ్ రావు ఎక్స్ ఎమ్మెల్సీ మరియు సురేష్ ఆర్య రాష్ట్ర కోఆర్డినేటర్లు దయానందరావు మీసాని రామచంద్రం మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఈశ్వర్, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చేది బహుజన రాజ్యాధికారమేనని ప్రజలు బీఎస్పీ తో కలసి నడవాలని కోరారు. నా నియామకం కోసం సహకరించిన బిఎస్పి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అసెంబ్లీ నాయకులు మండల కమిటీ మరియు కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసాడు.

## విద్యార్థులను అభినందించిన మాజీ మంత్రి




**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం):** వనపర్తి మండలం రాజపేట పెద్దతాండ చెందిన కత్రావత్ రూకాలమ్మ, మోతిలాల్ కూతురు కె.మంజుల ఎంబిబిఎస్, మోహన్ కుమార్ ఎంబిబిఎస్ సీట్లు సాధించారు. అదేవిధంగా ఈశ్వరమ్మ, లక్ష్మయ్య కుమారుడు భానుప్రకాష్ లా సీటు సాధించారు.ఈ ముగ్గురు విద్యార్థులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం తన స్వగృహంలో శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, నాయకులు ఎన్ రెడ్డి, మాధవరెడ్డి, సుదర్శన్ రెడ్డి, ధర్మ నాయక్, నారాయణ నాయక్, చిట్యాల రాము, కృష్ణ నాయక్, శంకర్ నాయక్, జయరాములు నాయక్, గోపాల్ నాయక్, చందు నాయక్, అశోక్,మాన్య నాయక్ పాల్గొన్నారు.

## జర్నలిస్టు మాతృమూర్తిని పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం):** వనపర్తి మండలం నాచనహళ్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు వెంకటేష్ మాతృమూర్తి బద్రమ్మ మంగళవారం ప్రమాదానికి గురైంది.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం విద్యుత్తు షాక్ తో పానగల్ గ్రామానికి చెందిన మధు యాదవ్ మరణించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పార్థీవదేహానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న పలువురు రోగులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, రఘునందన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, ధర్మ నాయక్, చిట్యాల రాము తదితరులు ఉన్నారు.

# దుర్గాదేవి నవరాత్రుల్లో అన్నదానం



**డోర్నకల్/మరిపెడ, అక్టోబర్ 1 (నినాదం):** దుర్గాదేవి అనుగ్రహం ప్రజల అందరిపై ఉండాలని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని,అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపెల్లి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తాళ్ళఊకల్ గ్రామంలో శరన్నవరాత్రి దుర్గాదేవి ఉత్సవంలో భాగంగా మండపం వద్ద భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందుగా ఆయన దుర్గాదేవికి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ!సనాతన ధర్మంలో అన్నదానానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని,ఆధ్యా త్మికతతోనే మానసిక ప్రశాంత కలుగుతుందన్నారు.దుర్గమ్మ అనుగ్రహం అందరిపై ఉండాలని,సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రశాంత వాతావరణంలో దసరా పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్.అఫ్జల్,గ్రామ నాయకులు మచ్చ. మురళి,తప్పట్ల శ్రీనివాస్,గందసిరి వెంకటేష్,రామగాని ఈశ్వర్ గౌడ్,నందరపు సాయిలు,నందరపు ఎల్లయ్య,కారింగుల రవి,తదితరులు పాల్గొన్నారు.

# అమరవరపు సతీష్‌కు సాహితీ కళా సేవాసమితి విజయదశమి అవార్డు



**హుజూర్‌నగర్, అక్టోబర్ 01 (నినాదం):** సాహితీ కళా సేవాసమితి ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ భవన్ అబిడ్స్ హైదరాబాద్ లో బతుకమ్మ దసరా సంబురాల విజయదశమి పురస్కారాల 2025 వ్యవస్థాపక అధ్యక్షురాలు స్వప్నకిషోర్ ఉల్లెందుల అధ్యక్షతన జరిగిన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో డా,, బద్దం రఘువీర్ రెడ్డి,వంశీ కృష్ణ ప్రతాప్,కేశరాజ్ వెంకట ప్రభాకర్ రావు,రాంకీ వెలగాడ, మీడిశెట్టి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ విజయదశమి పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు స్వప్న కిశోర్ ఉల్లెందుల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి వారికీ విజయదశమి పురస్కారాలు అందజేస్తామని అందులో భాగంగా కళారంగంలో తన బృందంతో ముందుకెళ్తున్న డప్పు కళాకారుడు డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ ను ఉత్తమ డప్పు కళాకారుడిగా గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగినది అని అధ్యక్షులు అన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ మాట్లాడుతూ కళారంగంలో ఈ విజయదశమి పురస్కారం అందుకోవడం చాలా సంతోషం ఉన్నదని అన్నారు.ఈ సన్మాన, సత్కారం, అవార్డులు మరింత బాధ్యతలను పెంచాయన్నారు. ఇక ముందు కూడా ఇంకా రెట్టింపు ఉత్సహంతో కళారంగం కొరకు పాటుపడుతానని అన్నారు.ఇట్టి పురస్కారం సందర్భంగా సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం, కుటుంబం సభ్యులు, బంధువులు,అప్పన్నపేట గ్రామ ప్రజలు, కళాకారులూ, మిత్రులు సంతోషం వ్యక్తపరిచారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రోత్సవాలు

### ప్రత్యేకపూజలు పాల్గొన్న మాజీ పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి



**హుజూర్‌నగర్, అక్టోబర్ 01(నినాదం):** మండల వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి ఈ కార్యక్రమంలో భాగంగా తొమ్మిదవ రోజు అమ్మవారు భక్తులకు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారికి మాజీ పిఎసిఎస్ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి లక్ష్మి దంపతులు ప్రత్యేక పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలు చల్లగా ఉండాలని ఆ దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడు మనపై ఉండాలని కోరుకున్నారని తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమానికి మహిళలు యువతులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని బొడ్రాయి ( నాభి శిల ) దగ్గర ఏర్పాటు చేసిన అమ్మవారి దగ్గర మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థినిని సన్మానించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం):** వనపర్తి పట్టణంలోని 22 వ వార్డు శ్వేత నగర్ కాలనికి చెందిన తాజుద్దీన్ కూతురు ముస్కాన్ వి ఆర్ కే డబ్ల్యు కాలేజ్ లో ఎంబిబియస్ సీటు సాధించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం తన నివాసంలో విద్యార్థినిని శాలువాతో సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.మాజీ మంత్రి వెంట వాకిటి శ్రీధర్, జోహెబ్ హుస్సేన్, గులాం ఖాదర్ ఖాన్, ఆరిఫ్, ఖాదర్, రసూల్, ఖాజా మొయినద్దీన్ అలీ, ఖలీల్, సునీల్, జావీద్, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మాతృమూర్తి మరణం పట్ల మాజీ మంత్రి సంతాపం

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం):** బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణం బాధాకరం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# జమ్మి పంచండి.. జనంతో మమేకం అవ్వండి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో విస్తృతంగా పనిచేయాలి

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపు



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం):** జమ్మి పంచండి... జనంతో మమేకం అవ్వండి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టణ నాయకులు విస్తృతంగా పని చేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టణ నాయకులు కీలక పాత్ర పోషించి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దసరా పండుగ సందర్భంగా ప్రతి గడపకు వెళ్ళి జమ్మి ఇచ్చి ప్రజలతో మమేకమై నాటి కెసిఆర్ సంక్షేమ పాలన, నేటి విధ్వంస పాలన గురించి చర్చించాలని అన్నారు.పండగ తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, నాటి నుండి బకాయి పడ్డ రూపాయలను బాకీ కార్డ్ ద్వారా వివరించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఓట్ల కోసం వస్తే బకాయిపడ్డ అప్పును ఇవ్వాలని, అప్పుడే ఓట్లు వేస్తామని నిలదీయాలని పిలుపు నిచ్చారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ సమయంలోనే ప్రజల్లో వ్యతిరేకత మూటగట్టుకున్నదని ఆయన గుర్తు చేశారు. ఎక్కడికి వెళ్లినా బీఆర్ఎస్ ను ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దసరా వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి

### పిఎసిఎస్ చైర్మన్ సోమశాంత కుమార్



**మహాముత్తారం, సెప్టెంబర్ 30(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని రైతులు, ప్రజలు, శ్రేయోభిలాషులు విజయాలను ఇచ్చే దసరా పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ సోమశాంతకుమార్ కోరారు. అక్టోబర్ 02న దసరా వేడుకలను ప్రతి ఒక్కరు కులమతాలు, రాజకీయాలకు అతీతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు, రైతులు, పాలకవర్గానికి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలకు విజయదశమి, గాంధీజయంతి శుభాకాంక్షలు

### మాజీ కౌన్సిలర్ నిరంజన్ రెడ్డి



**మిర్యాలగూడ, అక్టోబర్ 1(నినాదం):** విజయదశమి (దసరా) పర్వదినాన 25వార్డు కాలనీ వాసులకు, పట్టణ ప్రజలకు, విజయదశమి పండుగ, గాంధీ జయంతి శుభాకాంక్షలు 25వార్డు మాజీ కౌన్సిలర్ అభ్యాస్ విద్యాసంస్థల చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి తెలియజేశారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో అందరూ కలిసిమెలిసి అన్నదమ్ముల వలె సంతోషంగా ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు.ఈ విజయదశమి మీ జీవితాల్లో కొత్త విజయాలు,వెలుగులు, ఆనందాలు ప్రేమలు ఉత్సాహం తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్టు వంగాల నిరంజన్ రెడ్డి తెలిపారు.

## గంజాయిని తరలిస్తున్న నిందితుల అరెస్టు



**మిర్యాలగూడ, అక్టోబర్ 1(నినాదం):** గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు, రెండు సెల్ ఫోన్లు. ఒక స్కూటీ స్వాదినపరుచుకున్నట్లు మిర్యాలగూడ టూ టౌన్ సిఐ సోమ నరసయ్య తెలిపారు. బుధవారం స్థానిక స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, ఏలూరు అగ్రహారం కు చెందిన దివాకరుని శ్రీనివాస పవన్ కుమార్, కనకాదండి హరిదత్త భరద్వాజ్‌లు గంజాయి తాగేవారు. అలాగే దివాకరుని శ్రీనివాస పవన్ కుమార్ ఇతను ఉక్రెయిన్‌లో మత్తుమందులకు అలవాటు పడినాడు. అతను ఇండియాకు వచ్చిన తరవాత కూడా గంజాయిని సేవించేవాడు. మిర్యాలగూడ టౌన్‌లోని డాక్టర్స్ కాలనీలో నివాసం ఉంటూ వారం క్రితం అతని సొంత ఊరు ఏలూరుకి వెళ్ళి అక్కడ తిరుగుతుండగా ఏలూరు పరిసర ప్రాంతాలలో ఒక గుర్తు తెలియని వ్యక్తి చిన్నచిన్న ప్యాకెట్లుగా గంజాయి అమ్ముతుండంతో అతని వద్ద సుమారు 250 గ్రాముల గంజాయిని 2000-/లకు కొనుక్కొని అందులో కొంత గంజాయిని త్రాగి, మిగిలిన గంజాయిని అతనితో పాటు మిర్యాలగూడ కు తీసుకొని వచ్చినాడు. ఇతను మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో కూడా కొందరు వ్యక్తుల వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసినాడు. ఆ తర్వాత అతని స్నేహితుడు అయిన హరిదత్త భరద్వాజ్ కు ఫోన్ చేసి రమ్మనగా అతడు మిర్యాలగూడ కు రావడంతో ఇద్దరు కలిసి మిర్యాలగూడ లోని బైపాస్ పక్కన నిర్మానుష్య ప్రదేశానికి వెళ్ళి అక్కడ గంజాయి తాగుదామని స్కూటీ నెం. ఏపీ-39- ఈకే -3201 గల దానిపై మిర్యాలగూడ బైపాస్ కి వెళ్ళుటకు ఆర్టిసి బస్ స్టాండ్ మీదుగా వెళ్తుండగా, అదే సమయంలో పోలీసు వారు ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా రోడ్ పై వాహన తనిఖీలలో పట్టుబడి చేసి వారి వద్ద నుండి 110 గ్రాముల ఎండు గంజాయి, ఒక స్కూటీ మరియు 2 సెల్ ఫోన్ లను స్వాధీన పర్చుకొని, వీరిపై కేసు నమోదు చేసి, వీరికి గంజాయి సప్లై చేసిన వారి గురించి కూడా దర్యాప్తు జరుగుచున్నది. ఆయన వెంట యస్.ఐబి. రాంబాబు, ఏఎస్ఐ కే. చంద్రయ్య, కానిస్టేబుల్స్ ఎండి. అక్బర్ పాషా, రామకృష్ణ, జి. లక్ష్మయ్య, . రాజ శేఖర్, హెచ్.జి . రామ్‌జీలను మిర్యాలగూడ డి.ఎస్.పి అభినందించారు.

# చెడుపై మంచి విజయాన్ని చాటేదే విజయదశమి

**నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల**

**నిర్మల్ ప్రతినిధి,టౌన్ అక్టోబర్1 (నినాదం) :** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి (దసరా) పండుగను జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆకాంక్షించారు. సాయుధ దళ కార్యాలయంలో ఆయుధ పూజ విజయదశమి వేడుకలను పురస్కరించుకుని నిర్మల్ జిల్లా సాయుధ దళ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ శక్తికి ప్రతీకగా భావించే ఆయుధాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి, పోలీసుల వాహనాలకు కూడా శుభపూజలు చేశారు.

**పోలీస్ పంప్ వద్ద పూజ, ఉపాధి కల్పన**

అనంతరం పోలీస్ పెట్రోల్ పంప్ వద్ద కూడా ఎస్పీ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ పంప్ ద్వారా 20 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం, అలాగే విజయదశమి సందర్భంగా సిబ్బందికి బోనస్‌ను స్వయంగా అందజేయడం విశేషం. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... విజయదశమిని విజయాల పర్వదినంగా అభివర్ణించారు. దుర్గామాత సమక్షంలో



ఆయుధాలకు విశిష్టమైన శక్తి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా రక్షణలో ప్రతి పోలీసు అధికారి అగ్రగామిగా ఉండి, పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచే విధంగా పనిచేయాలని సూచించారు. ప్రజలందరూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా నవరాత్రుల అనంతరం జరిగే దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను కూడా శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు భైంసా అడిషనల్ ఎస్పీ



అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, సాయుధ దళ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అందరికి అందుబాటులో 'సెల్ బే'



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 1(నినాదం) :** సెల్ బే ద్వారా అన్ని రకాల మొబైల్స్ అందరికి అందుబాటులో ఉన్నాయని రియల్ మీ సి.ఈ.ఓ ఇవాస్ లీ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో బుధవారం సెల్ బే షోరూం ను లీ ఓపెన్ చేసారు. ఈ సందర్భంగా పలువురు అతిథులు మాట్లాడుతూ, తెలంగాణ కు చెందిన మొట్ట మొదటి షోరూం సెల్ బే అన్నారు. అలాగే అన్ని రకాల స్మార్ట్ ఫోన్స్ ఇక్కడ సరసమైన ధరలకే లభించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతీ కొనుగోలుపై రూ.10 లక్షలు విలువ చేసే బహుమతులు గెలుచుకునే కూపన్స్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఒప్పో సేల్స్ డైరెక్టర్ వంశీకృష్ణ,సెల్ బే ఎం.డి సోమా నాగరాజు, సుహాస్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ నుంచి గ్రూప్1 అధికారిగా ఎంపీడీవోగా ఎంపికైన చిప్ప గణేష్

**గ్రూప్ 2 లో ఏసీటీఓగా ఎంపికైన అర్ల సాగర్**

**కలెక్టర్ ప్రత్యేక అభినందనలు**



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 1(నినాదం) :** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను ఇటీవలె గ్రూప్ 1 లో ఎంపిక అయిన, చిప్ప గణేష్, జూనియర్ అసిస్టెంట్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ లు కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అభినందించారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన చిప్పగణేష్ 410 వ ర్యాంక్ రావడంతో ఎంపిడిఓ గా ఎంపిక అయ్యారు. 2020 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన చిప్ప గణేష్ పని చేస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుకున్నారు, 2024 లో విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాల్లో ఎంపికయ్యారు, నేడు గ్రూప్ 1 అధికారిగా ఎంపిడిఓ గా ఎంపికయ్యారు. అలాగే ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ లను ఇద్దరిని కలెక్టర్ అభినందించారు.

## అధిక ధరలకు యూరియా విక్రయిస్తే చర్యలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01 (నినాదం) :** జిల్లాలో యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకట్ అన్నారు. బుధవారం కౌటాల మండలంలోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాల యజమానులకు పలు సూచనలు చేశారు. ఇకనుంచి జిల్లాలో సొసైటీ కేంద్రాలకు, ప్రైవేటు దుకాణాలకు యూరియా సరఫరా అవుతుందన్నారు. ప్రైవేట్ దుకాణాల యజమానులు యూరియా పంపిణీకి ముందు వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సమక్షంలో పంపిణీ చేయాలన్నారు. ఎరువుల యజమానులు యూరియాతోపాటు ఇతర ఎరువులు (లింకు బస్తాలు) కలిపి ఇవ్వరాదన్నారు. ప్రతిరోజు తప్పకుండా రోజువారి స్టాక్ వివరాలు నోటీసు బోర్డులో రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రేమలత, ఎరువుల వ్యాపారులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం పరిశీలన



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో బుధవారం ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఎంపీడీవో ప్రసాద్ మండల విద్యాధికారి గావుడే హన్మంతు తో కలిసి పరిశీలించారు. కౌటాల జెడ్ పి ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిలిచి ఉన్న వర్షపు నీటిని తొలగించాలని, మరుగుదొడ్లు వాడుకునే విధంగా శుభ్రపరచాలని పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ కు సూచించారు. అదేవిధంగా పంపిణీ కేంద్రంలో విద్యుత్ దీపాలను అమర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ మహేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆలయంలో చండీయాగం..



**గోదావరిఖని అక్టోబర్ 1 (నినాదం):** గోదావరిఖని పవర్ హౌస్ కాలనీ లోని దుర్గామాత ఆలయంలో దుర్గా నవరాత్రుల సందర్భంగా బుధవారం రోజు ఆలయ కమిటీ, దుర్గా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో, ఆలయ అర్చకులు ఆశోకాచార్యులు, పార్థు శర్మ లతో కలిసి చండీ యాగం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యాగంలో అర్చన సంతోష్ రావు అంబటి దంపతులుతో పాటు ఈశ్వర్ రెడ్డి ఉమారాణి, రవీందర్ సుజాత,రాజయ్య స్వరూప, సంపత్ అనిత, లు పాల్గొన్నారు .అలాగే ఆలయ కమిటీ సభ్యులు రమేష్, మహేష్ బాబు, సాయి శివాజీ తదితరులు పాల్గొన్నారు. భక్తులందరూ దుర్గామాత కటాక్షం పొందాలని ప్రార్థనలు చేశారు. చండీయాగంలో పాల్గొన్న అంబటి అర్చన సంతోష్ రావు

# ఘనంగా బిరుదు జయంతి వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 01 (నినాదం) :** అందరి ఆత్మబంధువు, బడుగు బలహీన వర్గాల అధినేత పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దివంగిత బిరుదు రాజమల్లు 75 జయంతి వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అయ్యప్పస్వామి దేవాలయ కూడలిలో ఆత్మీయ సోదరుడు, సీనియర్ న్యాయవాది,ఏ.జి.పి ఉప్పు రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు చిత్రపటానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పు రాజు మాట్లాడుతూ,బడుగు ప్రజల మనిషి బిరుదు రాయమల్లు అని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,నిరంతర ప్రజా సేవకుడు,పేద ప్రజల అవసరాలను తీర్చడమే తన జీవిత ఆశయంగా మార్చుకున్న గొప్ప వ్యక్తి బిరుదు రాయమల్లు అని అన్నారు. ఆనాడు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం,దివంగత నందమూరి తారక రామారావు దివ్య ఆశీస్సులతో రాజకీయ రంగ ప్రవేశం చేసిన బిరుదు ఆయన స్ఫూర్తితో పేద ప్రజలు,బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం ప్రజాసేవ చేశారన్నారు. అంతేకాకుండా పెద్దపెల్లి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో 1994 వ సం,రంలో తెలుగుదేశం పార్టీ నుండి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి పెద్దపల్లి జిల్లాలోనే చరిత్ర తిరగరాసార ని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం పెద్దపల్లి నియోజవర్గ ప్రజలకు ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రజల సౌకర్యార్థం వాటర్ ప్లాంట్లు,ప్రభుత్వ దవాఖానాలలో సౌకర్యాల వసతుల కల్పన వంటి కార్యక్రమాలు ప్రజల కోసం చేపట్టి వారికి అద్భుత సేవలు అందించారన్నారు. విశిష్ట రాజకీయ జీవితంలో ఎన్నో మంచి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాల్లో మంచి పేరు సాధించాం"న్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యేగా నిరుద్యోగులకు,యువతీ యువకులకు



ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తనదైన పాత్ర పోషించారని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఆ మహనీయుడు అన్న ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ పెద్దపెల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల మరియు అన్ని వర్గాల ప్రజలతో మమేకమై అభివృద్ధిపరిచి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్,ఎల్.రాజయ్య,నూగిల్ల మల్లయ్య,ఎంపీ అమర్నాథ్,అమీరి శెట్టి రామస్వామి,జడల సురేందర్, బండారి రామ్మూర్తి,తోట శంకర్,కలవేన మహేందర్,తూముల శ్రీనివాస్, ఉనుకొండ భూమయ్య,ఉనుకొండ తిరుపతి,వైకుంఠం,కల్వల శంకర్, జవ్వాజి రాజేశంమహమ్మద్ అబ్బు, రియాజ్,మెంగని సంపత్,కిషోర్,కొంత సురేష్,మెంగోని శ్రావణ్,పురెల్లి రాజేశం,ఆసిఫ్,జాపతి సత్యం,అశోక్, తాళ్ళ కళ్యాణ్,మహిళా సోదరిమణులు,రైతు సోదరులు, అన్నగారి అభిమానులు మరియు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అధికారులకు
# ప్రత్యేక శిక్షణ, పారదర్శకత పై స్పష్టీకరణ



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం) :** జిల్లాలో జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ల వంటి స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో పాల్గొన్న నిపుణులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి అధికారి పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వ



హణలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ప్రధానమని ఉద్ఘా టిం చారు. ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు తమ విధులను, బాధ్యతలను ఎలా సమర్థవంతంగా నిర్వహించాలో విపులంగా వివ రించారు. అధికారులకు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలు, ఎలక్షన్ మెటీరియల్ వినియోగం వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఎటువంటి లో పాల కు తావు ఇవ్వకుండా తమ విధులను పకడ్బందీగా నిర్వర్తిం చాలని సూచించారు. అంతేకాకుండా, గ్రామపంచాయతీ ఎన్నికల సమ యంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన చట్టపం"మైన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను కూడా తెలియజేశారు. ఈ శిక్ష ణా కార్యక్రమంలో జెడ్పీ సీఈవో గోవింద్, డీపీఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్నతో పాటు ఇతర ముఖ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని మెడికల్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి



**మంథని అక్టోబర్ 1 (నినాదం) :** ప్రభుత్వ నిబంధనలు పాటించని మెడికల్ ఏజెన్సీల పైన చర్యలు తీసుకోవాలని ఎన్ ఎఫ్ హెచ్ ఆర్ సి స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ సల్మాస్ ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మెడికల్ ఏజెన్సీలు వివిధ రకాల కంపెనీల పేరుతో సరఫరా చేస్తున్న నాణ్యతలేని మందుల వల్ల సామాన్య ప్రజానికం ఇబ్బంది పడుతుందని అటువంటి మెడికల్ ఏజెన్సీల పైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎడి డ్రగ్స్ అధికారులు మామూళ్ల మత్తులో పడి ఎలాంటి తనిఖీలు నిర్వహించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు నిబంధనలు పాటించని మెడికల్ ఏజెన్సీల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అమ్మ దయ ఉంటే చాలు.. అన్నీ ఉన్నట్టే

**కాంగ్రెస్ నాయకులు దుగ్యాల సంతోష్ రావు**



**సుల్తానాబాద్, సెప్టెంబర్1 (నినాదం):** ప్రజలపై అమ్మవారి దయ ఉంటే చాలు, వారు సు ఖ సంతోషాలతో ఉంటారని సీనియర్ కాంగ్రెస్ నా యకుడు దుగ్యాల సంతోష్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పూసాల భక్త మార్కం డేయ దేవాలయంలో దుర్గామాత మండపాన్ని సీ ఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ తో కలిసి సం దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ,దుర్గానవరాత్రులలో భా గంగా పదవరోజు మైసాసుర మర్దని అవతారంలో అమ్మవారిని అలంకరించి అన్ని విధాల కాలుష్య శ్రీ చక్ర నవగ్రహ పంచపాలిక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వలస నీలయ్య, వలస భాస్కర్, నల్ల శంకరయ్య పెగడ కిషన్, ఎలిగం శ్రీనివాస్,చొప్పరి సదయ్య,శ్రీరాము ల శంకర్ వడ్లాల రమేష్, పెగడ ఆంజనేయులు, ఆ గండ్ల, శ్రీనివాస్,చొప్పరి నరేష్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలే

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



**మంథని అక్టోబర్ 1 (నినాదం) :** దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా కమాన్పూర్ లోని కిష్టం పల్లిలో ఆంజనేయ స్వామి దేవాలయం లో చత్రపతి శివాజీ యువ సేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలే

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని అక్టోబర్ 1( నినాదం) :** సకల విజయాలను అందించే విజయదశమి మంథని నియోజకవర్గ ప్రజలకు విజయాలను చేకూర్చాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రతి ఏటా ఇలాంటి విజయదశమి వేడుకలను మంథని నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీశ్రేణులు, అభిమానులకు విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలిపారు.


## మ్రా సానియాను అభినందించిన శ్రీవాణి అధినేత శశాంక



**సుల్తానాబాద్, అక్టోబర్ 01(నినాదం):** వరంగల్ ప్రతిమా మెడికల్ కళాశాలలో డాక్టర్ ఎం బీ బీఎస్ సీటు సాధించిన శ్రీ వాణి కళాశాల వి ద్యార్థిని లిమ్రా సానియాను కళాశాల అధినేత రే కులపల్లి శశాంక ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీవా ణి జూనియర్ కళాశాలలో బైపిసి ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని వరంగల్ ప్రతి మా మెడికల్ కళాశాలలో డాక్టర్ సీటు సాధించిన శ్రీవాణి కళాశాల విద్యార్థిని లి మ్రా సానియాకు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో దేస్కా లర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్య అభ్య సించినప్పటికి ఎంబిబిఎస్ సాధించవచ్చు అని నిరూపించిన లిమ్రా సాని యా చాలామంది విద్యా ర్థులకు ఆదర్శమని కొనియాడారు. ఈ సందర్భం గా విద్యార్థిని ప్రోత్స హించిన లిమ్రా సానియా వా రి తండ్రి సాదిక్ పాషా (బాబా)ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్,బాలసాని శ్రీనివాస్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వనపర్తికి కేంద్రీయ విద్యాలయం మంజూరు చేస్తూ కేంద్ర క్యాబినెట్ ఆమోదం

**ఫలించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృషి**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం) :** వనపర్తి జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేస్తూ కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ఆది నుంచి విద్యాపర్తిగా పేరు పొందిన వనపర్తి నేడు జాతీయ స్థాయిలోను గుర్తింపు పొందనుందని ఆయన వివరించారు. నా అభ్యర్థనకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వనపర్తి జిల్లా కేంద్రానికి కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేస్తూ బుధవారం క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయం మంజూరుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన వివరించారు

## స్వర్గీయ బిరుదు రాజమల్లు జయంతి వేడుకలు

**హాజరైన ఎమ్మెల్యే**

**చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్, అక్టోబర్ 01(నినాదం):** స్వర్గీయ బిరుదు రాజమల్లు జయంతి వేడుకలు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని బిరుదు విగ్ర హం వద్ద ఘనంగా నిర్వహించారు. అందరి ఆత్మ బంధువు, బడుగు బలహీన వర్గాల ప్రియతమ నేత పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ బిరు దు రాజమల్లు75 వ జయంతి సందర్భంగా వారిని గుర్తు చేసుకుంటూ సుల్తానాబాద్ పట్టణంలోని వారి కాంస్య విగ్రహానికి కుటుంబ సభ్యులతో స్థా నిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివా ళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు కుటుంబ సభ్యులు, జిల్లా గ్రంథాల యం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్య వసాయ మార్కెట్ చైర్మన్ మినపాల ప్రకాష్ రా వు,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, బిరుదు అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా రు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకి దసరా పండుగ శుభాకాంక్షలు

**యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్1 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకి. యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ పత్రిక ప్రకటన ద్వారా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీ స్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండగ జరుపుకుంటామని, ఆసత్యంపై సత్యం సాధించిన విజయం, అధర్మంపై ధర్మం సాధించిన విజయం, అధైర్యంపై ధైర్యం సాధించిన విజ యం అని పేర్కొన్నారు. ఈ దసరా దుర్గమ్మ ఆశీసులు ప్రజలపై ఎల్లవేళల ఉంటూ సకల శుభాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం) :** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలో వారం రోజులుగా క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో 10 టీములు పాల్గొన్నాయి. ఇందులో గోపాల్ పేట్ జిపిఎల్ సీజన్ 2 విజేతలుగా ఎర్రగట్టు తండా వారియర్స్ నిలిచారు. బెస్ట్ బ్యాట్మెన్ గా రాజేందర్, బెస్ట్ బౌలర్గా లాలూ నాయక్ నిలిచారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్టుకు బుధవారం గోపాల్ పేట మాజీ వార్డు సభ్యులు మొదటి బహుమతిగా రూ.20 వేల నగదు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లెద్దుల బాలరాజు రెండవ బహుమతిగా రూ.10వేల నగదును అందజేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కు ఆర్థికంగా సహకరించిన వారందరికీ పలువురు కృతజ్ఞతలు తెలిపారు

# ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి బృందాలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ ప్రతినిధి అక్టోబర్ 1( నినాదం) : గ్రామపంచాయతీ, జెడ్పిటీసి, ఎంపిటిసి ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్ లో ఎన్నికల వ్యయ నిర్వహణ కమిటీలు, ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి బృందాలతో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు .ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలు ఎన్నికల సందర్భంగా అక్రమంగా డబ్బులు, మద్యం, బహుమతులు వంటివి పంపిణీ కాకుండా గట్టి నిఘా ఉంచాలని, ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా నగదు,మద్యం వంటివి తీసుకు వెళ్తుంటే తక్షణమే వాటిని సీజ్ చేయడం, సీజ్ చేసిన సామాగ్రి మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయించాలని, ప్రతిరోజు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు నివేదికలను పంపించాలన్నారు. పట్టుకున్న నగదు, మద్యం ,తదితర సామాగ్రి అంతటిని దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేయాలని చెప్పారు. నగదు వంటివి సీజ్ చేసే సమయంలో అన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలని ,వైద్య పరమైన కారణాలతో ,వివాహ వేడుకలు,ఇతర వేడుకల సందర్భంగా నగదు తీసుకెళ్లే వారి విషయంలో అన్ని విషయాలు ధ్రువపర చుకొన్న తరువాతే సీజ్ చేయాలని, ఎలాంటి ఆధారాలు లేని నగదు, ఇతర సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లయితే సీజ్ చేయాలని చెప్పారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు అతిక్రమించి పని చేసినట్లయితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలు తప్పనిసరిగా చెక్ లిస్టు కలిగి ఉండాలని ,అన్ని విషయాలను సమగ్రంగా వీడియోగ్రఫీ చేయించాలని చెప్పారు.అంతకుముందు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని ,ర్యాలీలు, వాహనాల అనుమతులు తప్పనిసరిగా చూడాలని, ముఖ్యంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేసే కమిటీలు జాగ్రత్తగా వీటన్నిటిని పరిశీలించాలన్నారు. ఎవరూ ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి కార్యక్రమాలు చేయకూడదని, ప్రత్యేకించి డబ్బులు పంపిణీ చేయడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమన్నారు .డబ్బు ,మద్యం పంపిణీని అరికట్టేందుకు ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టి బృందాలు పూర్తి అప్రమత్తతతో, జాగ్రత్తగా పనిచేయాలని, వీడియోగ్రఫీతో పాటు ,ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించాలని అన్నారు .పోలింగ్ ముగిసే రెండు రోజుల ముందు మరింత అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని చెప్పారు. ఎలాంటి ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వహించాలని అన్నారు.దీంతో పాటు ,పోలింగ్ స్టేషన్ల మార్కెట్, మౌలిక సదుపాయాల కల్పన, పోలింగ్ రోజు ,ముందు రోజు చేయాల్సిన పనులపై ఎంపీడీవోలు అవగాహన కలిగి ఉండాలని ఆదేశించార మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు ,డిపిఓ వెంకయ్య, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, మాస్టర్ ట్రైనర్ బాలు,ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలు, జోనల్ అధికారులు ,ఎంపీడీవోలు, మోడల్ కోడ్ బృందాలు ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.






## జీవనానికి శక్తి, సమతుల్యతను ఇచ్చే మార్గం దుర్గామాత శరణు





### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని మూడు గుళ్ళు, భూమి రెడ్డి కాలనీలలో నిర్వహించిన దేవి నవరాత్రి వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవనానికి శక్తి, సమతుల్యతను ఇచ్చే మార్గం దుర్గా మాత శరణు అని అన్నారు. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో భూమి రెడ్డి కాలనీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, నర్సింహా రెడ్డి, మూడు గుళ్ళు ఆలయ అధ్యక్షులు కావడి చంద్రా రెడ్డి, సభ్యులు గోపాల్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు కుంట వేణు, ఆటో బలరాం, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, నాయకులు నార్లకంటి శ్యామ్, నల్ల ప్రసాద్, నల్ల వేణు, భూపాల్ రెడ్డి, రాజు (చిన్న) తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట (నినాదం):విజయ దశమి (దసరా) పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరాలని..ప్రజల జీవితంలో దసరాను మించిన పండుగ లేదు. దసరా పండుగలో మన సాంప్రదాయం, సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందని ఈపర్వదినాన్ని ప్రజలందురు సుఖసం తోషాలతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు... " చెడు ఎంత శక్తివంతంగా కనిపిస్తున్నప్పటికీ మంచి తనమే చివరికి విజయం సాధిస్తుంది ఇదే దసరా మనకి గుర్తుచేస్తుం దన్నారు. " చెడు మీద మంచి విజయం సాధించే రోజు విజయ దశమి అని పాలపిట్టను చూస్తే శుభం కలిగినట్టే ప్రజలకు శుభం కలగాలని. అమ్మవారి అశీసులు, ప్రజల దీవెన ఎల్లపుడు ఉండాలని ఈదసరా పండుగ ప్రజలందరికి మరిన్నివిజయాలు అందించాలని కోరుకున్నారు.

## ఫుట్బాల్ విజేతలను అభినందించిన ఎమ్మెల్యే



వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం) : ఈనెల 25 నుంచి 29వ వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగిన ఫుట్బాల్ కంప్యూటర్ లో వనపర్తి జట్టు విజయం సాధించింది.ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం తన నివాసం తిరుమల హిల్స్ లో క్రీడాకారులను అభినందించి శాలువాలతో సన్మానించారు. భవిష్యత్తులో కూడా వనపర్తికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు.

## అమ్మవారి పూజలో కార్పొరేటర్లు



అల్వాల్, అక్టోబర్ 1(నినాదం): మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నిజాంబాద్ జిల్లా జనపల్లి లో నిన్న రాత్రి జరిగిన తెప్పోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, లక్ష్మీకాంతరెడ్డి గుండా నిరంజన్, రాజసింహారెడ్డి, నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## అమ్మవారి సేవలో ఎసిపి



అల్వాల్, అక్టోబర్ 1 (నినాదం) అల్వాల్ డివిజన్ పరిధిలోసురేష్ అండ్ ఎలక్ట్రికల్ వారిచే నెలకొల్పిన అమ్మవారిని దర్శించుకున్న పేట్ బషీరాబాద్ ఏసిపి బాలగంగారెడ్డి బాల గంగారెడ్డి అమ్మవారికి పూజలు నిర్వహించి ప్రసాదాల స్వీకరించారు. నిర్వాహకులు ఏసీబికి శాలువతో సత్కరించిన నిర్వాహకులు సురేష్ రమాదేవి పాల్గొన్నారు.

## డీఎస్పీగా ఎంపికైన మహేశ్వరిని సన్మానించిన సీపీ గౌష్ ఆలం



కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో అత్యున్నత విజయాన్ని సాధించి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డీస్పీపి గా ఎంపికైన కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండల కేంద్రానికి చెందిన మొదుంపల్లి మహేశ్వరి 29ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ బుధవారం అభినందించారు.కమీషనర్ కార్యాలయంలో సీపీని కలిసిన మహేశ్వరిని, సీపీ గౌష్ ఆలం శాలువాతో సత్కరించి, ఆమె అంకితభావం, కృషిని ప్రశంసించారు. ఉన్నతమైన పోలీస్ అధికారిగా ప్రజాసేవలో తనదైన ముద్ర వేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మహేశ్వరి వెంట ఆమె తల్లి శంకరమ్మ తో పాటు శేఖర్, శివలింగం, కనకం శ్రీనివాస్, రాజేందర్‌లు కూడా కమీషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## మన శంకరవరప్రసాద్ గారు

### శశిరేఖ పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి



అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.

## ఇంటిదైన బాలికా వధు చిన్నారి అవికాగోర్



'చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిళింద్ చద్వానీని వివాహమాడారు. ఈవిషయాన్ని తెలుపుతూ తాజాగా తన పెళ్లి ఫొటోలు పంచుకున్నారు. 'బాలిక నుంచి వధువు వరకూ..' అనే క్యాప్షన్‌తో అవికా కొన్ని పిక్స్ షేర్ చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. అభిమానులు, సెలబ్రిటీలు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అవికాను పెళ్లాడిన మిళింద్ చద్వానీ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త. క్యాంప్ డైరీస్ పేరిట ఓ ఎన్జీవోను నెలకొల్పారు. అంతకుముందు ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2019లో ఓ టీవీలో ప్రసారమైన 'రోడీస్ రియల్ హీరోస్' షోతో బుల్లితెర ప్రేక్షకులను ఆకర్షించారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొన్నాళ్లక్రితం మిళింద్, అవికా మధ్య పరిచయం ఏర్పడింది. తర్వాత స్నేహితులయ్యారు. పెద్దల అంగీకారంతో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. 'ఉయ్యాలా జంపాలా'తో హీరోయిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన అవికా తొలి ప్రయత్నంలోనే విజయం అందుకున్నారు. తర్వాత, 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' తదితర చిత్రాలతో ఆకట్టుకున్నారు. ఆమె లేటెస్ట్ మూవీ 'షణ్ముఖ' ఈ ఏడాది మార్చిలో విడుదలైంది.

NINADAM CINEMA





## సవాళ్ల స్వీకరణలో భయపడేది లేదు


### నటి దీపికా పడుకొణె

గత కొన్ని రోజులుగా దీపికా పదుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారగా... తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శుభాకాంక్షల పోస్టులు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్పదంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్సే తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి. ఈ నివేదిక నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచిందని తెలిపారు.

## ప్రకాశ్, సింగర్ సైంధవిల వైవాహిక బంధానికి తెర

### పరస్పర అవగాహనతో విడాకులు





ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్, సింగర్ సైంధవి వైవాహిక బంధంగా ముగిసింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతున్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతు న్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. దాంతో దాదాపు 12 సంవత్సరాల వైవాహిక బంధం ముగిసిపోయింది.

ఇద్దరు గతకొంతకాలంగా వేర్వేరుగా ఉంటూ వస్తున్నారు. ఈ ఏడాది మార్చి 24న చెన్నైలోని మొదటి అదనపు ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయమూర్తి సెల్వ సుందరి ఆరు నెలల గడువు గడువు ఇచ్చారు. అయితే, సెప్టెంబర్ 25న మరోసారి పిటిషన్ విచారణకు వచ్చింది. జీవీ ప్రకాశ్, సైంధవి ఇద్దరూ స్వయంగా కోర్టుకు హాజరై విడిపోవాలన్న నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని కోర్టుకు తెలిపారు. ఈ దంపతులకు కుమార్తె ఉంది. ఎవరి వద్ద ఉంటుందని న్యాయమూర్తి ప్రశ్నించారు. తన సంరక్షణలోనే ఉంటుందని సైంధవి చెప్పగా.. జీవీ ఇందుకు అభ్యంతరం చెప్పలేదు. ఈ క్రమంలో కోర్టు విడాకులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీవీ ప్రకాశ్ ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మేనల్లుడు. కోలీవుడ్‌లో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నాడు. అలాగే, హీరోగానూ పలు చిత్రాల్లో నటించాడు. తెలుగులోనూ పలు చిత్రాలకు సంగీతం అందించాడు. సైంధవి 12వ సంవత్సరాల వయసులో ఓ టీవీ షో సింగర్‌గా గుర్తింపు పొంది. విక్రమ్ అన్నియన్ (తెలుగులో అపరిచితుడు) చిత్రంతో సినీరంగంలోకి సింగర్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో పాటలు పాడింది. తెలుగులో తొలిసారిగా ఎంఎం కిరవాణి సంగీత దర్శకత్వం వహించిన 'గంగోత్రి' సినిమాలో 'రైలుబండి' పాటను ఆలపించింది. ఈ తర్వాత నాగార్జున డాన్ సినిమాలో 'ముద్దే పెట్టు ముద్దేపెట్టు' సాంగ్‌ను ఆలపించింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో పాటలు పడింది.వాస్తవానికి సైంధవి జీవీ ప్రకాశ్‌కు చిన్ననాటి స్నేహితురాలు. ఇద్దరు దాదాపు 12 సంవత్సరాల పాటు ప్రేమించుకొని 2013 జూన్ 27న పెళ్లి చేసుకున్నారు. ఈ జంటకు ఓ పాప సైతం ఉన్నది. ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయని సమాచారం. దాంతో ఇద్దరు విడిపోయాలని నిర్ణయించుకున్నారు.

## తేరే ఇష్క్ మే టీజర్ విడుదల



బాలీవుడ్‌లో 'రాన్‌జానా' వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందించిన దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్‌తో హీరో ధనుష్ మరోసారి చేతులు కలిపారు. ఈ జంట కొత్త సినిమా 'తేరే ఇష్క్ మే' పేరుతో నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీతో పాటు తమిళ భాషలో కూడా ఒకేసారి రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. కృతి సనన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో ధనుష్ పాత్రలోని భావోద్వేగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రేమలో మోసపోయిన వ్యక్తి ఆవేదనను ఆయన శైలిలో చూపించగా.. 'నా తండ్రి అంత్యక్రియలకు బనారస్ వెళ్లాను.. నీ కొత్త జీవితం కోసం పవిత్ర గంగాజలం తెచ్చాను. కనీసం నీ పాత పాపాలు కడుక్కో' అని కృతితో చెప్పే డైలాగ్ టీజర్‌కు హైలైట్‌గా నిలిచింది. హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథ రాసిన ఈ సినిమాను ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నారు. భూషణ్ కుమార్, కృష్ణ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787